


శ్రీరస్తు.

శ్రీగణాధిపాయనమః.

అనేక పుణ్య కథాంతర్భూతంబును

శ్రీ స్కాంద పురాణాంతర్భూతంబును

నగు

సేతు రామేశ్వర మాహాత్మ్యము.

ఇందు తీర్థముల మాహాత్మ్యము,
పుణ్యకాల వివరము, మహా సంకల్పము, మాఘస్నాన,
సముద్రస్నాన, క్షేత్రపిండ, దశ దానవిధులుచేర్చి
యాత్రాపరులకు సులభోపాయంబుగా
తెలియునటుల వచనరూపంబుగ
వ్రాయబడి,
పండితులచే బరిష్కరింపఁబడి,

రామేశ్వరం బుక్కుషాపు
మ. నాగలింగంపిళ్లగారిచే,

చెన్నపురి
శివరహస్య ముద్రాలయందు
ముద్రించి ప్రచురింపఁబడియె.
1916-వ సం॥

2



య్యగుణా[illegible] ॥

వ॥ ఆ[illegible] [illegible] ప్రోత్సాహము [illegible] నిఖిలపురాణ[illegible] [illegible] సుముఖుండై నేను [illegible] నూతన గ్రంథమును [illegible].

[illegible] బహుధా [illegible] [illegible] వ్రాయుటకు [illegible] సులభముగా చెప్పదలచుకున్న [illegible].

మునీంద్రులారా [illegible] ప్రకారంబు లోకవిధంబులు [illegible] [illegible] [illegible]. యాత్రికులకు సహాయంబులను [illegible] [illegible]

జలవాగ్రాలింపు, ...

ద్రోహిహింత్యాది మహాపాతకులైన పావనులగుదురు, మునులారా యీసేతు మాహాత్మ్యంబు స్కంద పురాణంబులో విస్తారంబుగా జెప్పబడి యున్నది మీరు సకలయాత్రాచరిత్రలు విన నిశ్చయించినవారు గనుక సకలకథా విస్తారంబులు సూక్ష్మంబులుగా ముఖ్యంబుగ వినిపింతును తథాచ స్కందపురాణే.

శ్లో॥ సేతుస్నానేన ధర్మస్స్య శ్చేతుస్నానాదఘుకియః ।
సేతుస్నానంద్విజశ్రేష్ఠా స్సర్వకామ ఫలప్రదం ।
సేతుస్నానేనసర్వేషాం నశ్యంతేపాపనాశయః ।
వర్ధతేధర్మరాశిశ్చ శుక్లపక్షేయథాశశీతి ॥

సూక్ష్మంబుగా సూచించితిసేతుస్నాన మాహాత్మ్యం బన్యభంబు బుద్ధిమంతులు సేతు స్నానంబుజేసి తరింతురని తెలిపెదననిన సూతా సేతు బంధనం బెందుకయ్యె తత్ప్రకారంబు వినగోరెదమని యడిగిన సూతుండిట్లనియె.

—* సేతుబంధనచరిత్రము. *—

కృతయుగంబున దశరథమహారాజు బహుకాలము రాజ్యంబుజేసి పుత్రసంతానంబు లేమింజేసి పుత్రకామేష్టిచేసి యాగపాయసంబును భార్యాత్రయంబగు కౌసల్యాసుమిత్ర కైకల కొసగిన రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులను నలుగురు పుత్రులుదయించిరి. వారు బాల్యావస్థ యందు లీలావిలాసులుగానుండునప్పుడు విశ్వామిత్ర మహర్షి జేయు సత్రయాగంబును రాక్షసులు బాధించి జెరుచుచుండ యోగ దృష్టివలన నామహర్షి శ్రీమహావిష్ణువుండు దశరథునకు శ్రీరాములను పేర నవతరించి రాక్షసులను నశింపజేయుదునంచు వరమొసగియుండె. ఇప్పుడాయన యవతరించి దశరథునింటనుండె నేనిప్పుడా దశరథునికోరి శ్రీరాములను తీసుకొని రావలయునని వచ్చి దశరథుని జూడ సమ్మతించి శ్రీరాములను విశ్వామిత్రునితో నంపిన వచ్చి విశ్వామిత్రుని యాగమును సాంగోపాంగము ముగువరకు రాక్షసబాధ లేకుండ కాపాడిరి. అప్పుడు విశ్వామిత్రుడు సంతసించి శ్రీరాములకు అనేకములయిన దివ్యాస్త్ర ప్రయోగంబు లుపదేశించె.

అంత జనకమహారాజు తన పుత్రియగు సీతాదేవికి వైవాహికప్రయత్నంబొనరించి స్వయంవరంబు చాటించిన నా స్వయంవరంబునకు శ్రీరాములు పోయి జనకమహారాజునకు శివుండొసగిన విల్లును వచ్చిన రాజులు నెక్కువెట్టలేకయుండ రాఘవుండవలీలగా నావిల్లునెక్కువెట్టి మత్స్య యంత్రంబును వెగవేసి సీతను పెండ్లియాడి అయోధ్యను సుఖస్థితినుండు నప్పుడు దశరథుండు తనకు వృద్ధాప్యంబు వచ్చినదని కుమారునకు బట్టంబు గట్టనటుల మంత్రి సామంతులతో ఆలోచించి ముహూర్త నిశ్చయంబొనర్చి పట్టణాలంకారంబు జేయ నియమించె.

అట్టిప్రయత్నముల పదంపడి కైకదాసియగు మందర విని కైక దగ్గిరకుపోయి యోయమ్మా, దశరథుండు నీపై విశేషప్రీతి గలవాడనియు

రెండువరంబులు నీకునొసంగెదననియు జెప్పుచుంటివి నే యిప్పుడు రాములకు పట్టాభిషేకం బొనరింప బ్రయత్నంబగుచున్నది. ఇక నీ కుమారుండును నీవును నాయన యాజ్ఞాబద్ధులయిన వారుగ నుండవలె యట్టి బ్రతుకు బ్రతుకే.

ఈసమయంబున దశరథుని నిర్బంధించి నీకొసంగిన రెండువరంబులకు నొకటికి రాముని నరణ్యంబునకు బంపుటయు రెండవదానికి నీకుమారుం డగు భరతునకు పట్టాభిషేకము సేయుటయు నేర్పాటు జేసుకొనుమని ప్రోత్సాహపరుప నామె భర్తను నాప్రకారము కోరగా దశరథుండు విఫలమనోరథుండై జీవన్మృతుండువోలె యుండె.

అంత పట్టాభిషేకంబున కాయత్తంబగుచు. దశరథుండు రాముం జూచి ఋష్యాదులు రాఘవుం బోయి నీజనకుం దోడ్కొనిరమ్మని యంప రాముండు తండ్రిసమీపంబునకు వచ్చి నడచిన సంగతి విని పితృవాక్య పరిపాలనకై తానరణ్యగమనోద్యోగుండైన సీతాలక్ష్మణులు వెంటనంటిరి. అంత గొంతకాలంబునకు దశరథుండు పరలోక గతుండైన భరతుండు రాము పాదుకలు నందిగ్రామంబున బూజించుచు రాజ్యం బేలుచుండె.

అట్లు శ్రీరాముండు సోదరభార్యా సమేతుండై పంచవటీతీరంబున పర్ణశాలయందు వసించునపుడు రావణుండా సీతను గొనిపోయెను. అనంతరము భార్యాన్వేషణకు బయలువెడలి బంపాసరంబుజేరవచ్చుటకు సుగ్రీవుని బంటగు నాంజనేయుండువచ్చిన రాముండు సంతోషితస్వాంతుండై నీవెవ్వండ వేమిటికొచ్చితివనియడిగిన నాంజనేయుండు సుగ్రీవుని వృత్తాంతంబంతయుంజెప్పి యేనతనిభృత్యుండ భవత్సఖ్యంబుగోరి నన్నంపిన వచ్చినాడ ననియె.

రాఘవుండు లక్ష్మణసహితుండై యావానరశ్రేష్ఠుని వెంటంబో యుప్రమాణికంబుగావాలివధ ప్రతిజ్ఞుండయ్యె. సుగ్రీవుండు సీతాన్వేషణ

పరుఁడయ్యె. అంత సుగ్రీవుఁడు వాలితోఁ బోరాడు సమయంబున భేదా భేదంబులం దెలియఁజాలక రాముండూరకుండిన సుగ్రీవుండు పలాయమానుండై రాములనిందించిన మరుసటిదినంబున పుష్పమాల ధరించుకొని యుద్ధం జేయ నియమించి రాఘవుఁడు యేకశరంబున వాలిఁ గూల్చి సుగ్రీవునకు బట్టంబుగట్టె, తదుపరి సీతాన్వేషణంబునకై వానరశ్రేష్ఠుల నలుమూలలకు బంప నందు నాంజనేయుం డంగదాది సమేతుండై లంకాపురాశోకవనంబున నున్న దేవిం గాంచి లంకయంతయు దహించి శ్రీరాములానవాలుగా నిచ్చిన యంగుళీయకము భూమిజ కిచ్చి యామె చూడామణి దెచ్చి శ్రీరాముల కొసంగె. నంత లక్ష్మణ సుగ్రీవాంగద హనుమదాది వానర సమేతుండై మహేంద్రపర్వత సమీపస్థిత చక్రతీర్థోపాంతంబున నివసించునపుడు రావణానుజుండగు విభీషణుండు మంత్రిచతుష్టయంబుగా రాముల శరణొందిన సుగ్రీవాదులు శంకించుచుండినను యభయంబొసంగి రాక్షస రాజ్యంబున కభిషిక్తుం జేసి యుల్లనియె.

ఓ వానరశ్రేష్ఠులారా నీసముద్రము మహా భయానకమగుచు నొప్పుచున్నది. మనలకు త్రోవయేయున్నది యని యాలోచించుచుండ విభీషణుం డేతెంచి.

ఓరఘువీరా! ఈరత్నాకరుండు యుష్మద్వంశ సముద్భవ సగరతనయ సమూహ నిర్మితుం డగుటం జేసి సాగరుండను ప్రసిద్ధి నొందె. కాన శరణంబు వేడ నస్మత్కార్యానుకూలుండగు నని నంగీకరించి ఓకపివరులారా నతిభీషణంబగు నీసముద్రంబు ప్లవములు దరింప నశక్యంబు విభీషణోక్త ప్రకారంబున మార్గసిద్ధిం గోరి వరుణాలయంబు నుపాసించెద. నుపాసించినం దుర్మదుండగు నేని దహించెదనని సౌమిత్రిసహితుండై యాచమనంబుచేసి దర్భశయనంబున స్వహస్తంబు దలగడగ నిడికొని దర్భశయనంబున శయనించె.

ఇవ్విధంబున త్రిరాత్రంబులు సకలశాస్త్రవేదియు నియమసమన్వితుండు నగు రామచంద్రుండు యథార్థంబుగా ననేకవిధంబుల వేడిం


దుర్మదుండగు సాగరుండు దర్శనం జొసంగక పోయె. నంత నృపోత్త ముండు లక్ష్మణు గాంచి, సౌమిత్రీ ఈసముద్రుండు కుమార యుక్తుండగు నన్ను సమర్థుంగాదలంచె నాశీవిషోపమంబులగు బాణంబులనొసంగుమా నితని నమోఘాస్త్రంబులచే శోషింపంజేసి నిర్జలుండగునట్లు గావించెద వానరసమూహంబులు పాదంబులచే గృతగమను లగుదురని ధనుర్ధారియై క్రోధపర్యాకులేక్షణుండగుచుఁ ద్రిపురాంతకుం బోలె ధనురాకర్షణము గావించి సమస్తజగంబులు కంపంబునొంద నుగ్రంబులగు బాణంబులం బ్రయోగించె. నంత రామప్రేరితంబులయిన బాణంబులు తోయంబులం బ్రవేశింప సాగరుండు పాతాళోద్ధతుండును నతిభీతుండును కంపమాన దేహుండు ననన్యశరణుండును కృతాంజలియగుచు కైవల్య పదకారణుం డగు రాఘవు శరణంబునొంది యిట్లని స్తుతించె.

ఓరఘునాయకా నీవుతాటకాంతకుండవు కౌశికయాగరక్షకుండవు మహాదేవశరాసనవిదారివి భక్తాభీష్టఫలప్రదాయకుండవు దేవకార్యార్థివి రఘువంశసముద్భవుండవు, మహానుభావుండవు, నిన్ను గొనియాడ నంతరంబగునే నీకనేక వందనంబులొనరించెద శరణార్థియగు నన్ను గావుము, కోపంబునసంహరింపుము, క్షమి పుము భూమ్యాదులు పరమేష్ఠికల్పితంబులగు స్వగుణంబుల నెట్లువిడువ దట్లయేను నగాధంబగు మత్స్వభావం బుమానసేర మన్నింపుము. యుష్మత్సేనావతరణంబునకుం దగిన సాహాయ్యంబు చేసెదనని విన్నవించిన సంతసించి రామచంద్రుండు ఓ రత్నాకరా మత్సైన్య సమూహంబులకుంబోవలయుంగాన శోషణంబు నొందుమనిన సముద్రుం డిట్లనియె. ఓనృపోత్తమా నీవు సైన్య సమేతంబుగా లంకకుంబోవ నుపాయంబువచించెద నాకర్ణింపుము. యుష్మదాజ్ఞాగౌరవంబున శోషణంబునొంది నన్నుంగాంచి జనంబులు ధనుర్బలంబునకు భీతినొందినవాడనైతినని వచింపుదురుగాన మరియొక్క యుపాయంబు జెప్పెద నాకర్ణింపుము.

విశ్వకర్మపుత్రుండగు నలుండు కాష్ఠంబైన తృణంబైన శిలయైన నాయందుంచిన నవియన్నియును ధరించెద. అదిసేతుబంధనంబను నాసేతువుచే రావణ పాలితంబగు లంకాపురంబునకుం బొమ్మనివచించి సముద్రుం డంతర్హితుండయ్యె నదివిని రామచంద్రుండు నలునిచే సేతుబంధనంబు గావించి వానరసమూహంబుతో దాటె నదిమొదర్భశయనం బనంబడు. తదుక్తం సేతుమాహాత్మ్యే శ్లో॥ నలశ్చక్రే మహాసేతుం మధ్యేనదనదీపతేః దశయోజనవిస్తీర్ణం శతయోజనమాయతం ॥ సర్వపాతకినోమర్త్యా। ముచ్యంతే సర్వకిల్బిషైః। వ్రతదాన తపోహోమైర్న తథాతుష్యతేశివః॥ సేతుమజ్జన మాత్రేణయథాప్రీణాతిశంకరః॥ఇతి॥ వింటిరా మునులారా సేతుమాహాత్మ్యం బవర్ణ్యంబు సేతుస్నానంబున మహాపాపంబులు నశించును హరిహర సంతోష కారణంబౌ సేతువు నావరించుకొని యనేకకోట్ల తీర్థంబులుగలవుగాని యందులో మహా ముఖ్యతీర్థంబులు జెప్పెద.

—※ సేతువు నందు ముఖ్యతీర్థంబులు. ※—

వినుండుధర్మపుష్కరిణీయును చక్రతీర్థంబు, భేతాళవరదంబు, పాపవినాశని, సీతాసరస్సు, మంగళతీర్థంబు, అమృతవాపియు, బ్రాహ్మకుండంబు, హనూమత్కుండంబు అగస్త్యతీర్థంబు, రామతీర్థంబు, లక్ష్మణతీర్థంబు, జటాతీర్థంబు, లక్ష్మీతీర్థంబు, అగ్నితీర్థంబు, చక్రతీర్థంబు, శివతీర్థంబు, శంఖతీర్థంబు, యామునతీర్థంబు, గంగాతీర్థంబు, గయాతీర్థంబును, కోటితీర్థంబును, సాధ్యనామామృతంబును, మానసతీర్థంబును, ధనుష్కోటియునననివి యిరువదినాలుగు తీర్థంబుల మాహాత్మ్యంబులు మునిప్రణీతంబులౌ అధ్యాయంబు పఠించినవారికి జన్మరాహిత్యంబని చెప్పియుండగా నీతీర్థంబులలో యథాశాస్త్రంబుగా నవగాహనాది క్రియలుజరిగించు వారికి నుత్తమలోకంబులు దొరకుటకేమి యాశ్చర్యంబని చెప్పినవిని సూతా యిరువదినాలుగుతీర్థంబులలో నుత్తమతీర్థంబు లెవ్వియో వినపించుమని యడిగినమునులారా సమస్తతీర్థంబు లుత్తమంబులే నందులో ప్రధానతీర్థం



బనేకుల పవిత్రంబు జేసెననియు హరి హరులందరును పాత్రంబైనది గొప్ప నికవిగలది నేతఃపున్న మొదటిది ధర్మపుష్కరిణీయను చక్రతీర్థంబు దానిప్రభావం బద్భుతంబు వినిపించెద ముందువినుండు.

—* ధర్మపుష్కరిణీయను చక్రతీర్థ మాహాత్మ్యము. *—

అని సూతుండు చెప్పిన మహానందభరితులై మునీంద్రులు సూతా అట్టిమహాతీర్థంబునకు నామసువ్యక్తంబు గల్గుటకు కారణం బేమియని యడిగిన సూతుండు మునీంద్రులారా శేషవృషభ నగాలంకారంబు దద్భ శయనంబు నాస్థలంబున నమ్మహాతీర్థనాయకంబుల చక్రతీర్థంబుగలదు.

పూర్వకాలంబున విష్ణుపరాయణుండును వేదవేదాంతవిదుండును మహాబ్రహ్మచర్యవ్రతనిష్టాగరిష్టుండును మహాతపస్వియును గాలవుండను మహాముని దక్షిణసముద్రతీరంబున కూర్మాచలంబను మీనాక్షీసోమసుందర క్షేత్రంబగు మధురాపురికి సమీపంబున ఘటిగ్రామంబునకు కొంచెపుదూరంబులో శేషపర్వతంబునకు దాపున ధర్మపుష్కరిణీతీరంబున మహాక్షేత్రంబగు నేమిశారణ్యంబున కొన్నిదినంబులు జలాహారుండై తదుపరి వాయుభక్షణంబు చేయుచు తదనంతరంబు నిరాహారుండై ప్రణవమంత్రంబు జపించుచు పదివేల సంవత్సరంబులు ఘోరంబగు తపం బొనరించి తదుపరి అష్టాక్షరీ మంత్రంబు నారాయణ నుచ్చరించి చేసిన భగవంతుండగు నారాయణుండు ప్రత్యక్షంబై సంతుష్టిపొంది వరం బిచ్చెద గోరుమని పరమేశ్వరుం డానతిచ్చిన గాలవుండు సంతోషించి.

వేదాంతవేద్యా నాథా వైకుంఠవాసా వాసుదేవా త్రివిక్రమా దీనార్తిహారకా నారాయణా నీపాదంబులకు నేక నమస్కారంబు లొనరించుచుండి స్తోత్రంబు లచేసిన జనార్దనుండు సంతోషించి చతుర్భుజంబుల గాలవుని కౌగలించి వరంబుల గోరుమని యాజ్ఞ యొసంగిన గాలవముని మహాప్రీతుండై నారాయణ పీతాంబరధర జగన్నాథ గోవింద మిమ్ముల బ్రహ్మాదులు గానజాలరు వేదంబులు గనుగొనజాల నట్టి పరమాత్ముని

పాదపద్మంబుల దర్శనంబు నాకు లభించె యోగీంద్రుల కందరాని సుంద రానంద కందళితుండనైతి నాకు దురితంబు లెందుకు దేవరవారి చర ణారవిందంబులపై వదలని భక్తి కృపసేయుమని గోరిన పరమేశ్వరుండు సంతసించి॥

శ్రీభగవాన్॥ శ్లో॥ మయిభక్తిర్దృఢాతేస్తు నిష్కామి న్గాలవాధు నా। ఏతత్ప్రారబ్ధదేహాంతే మత్స్వరూప మవాప్స్యసి॥ వ। అనుచునివ్వి ధంబున భగవంతుం డాజ్ఞయిచ్చి గాలవా యీయాశ్రమంబున నే నీవు నివాసంబుజేయుమియిది ధర్మపుష్కరిణి మహాపుణ్యతీర్థంబుపూర్వకాలం బున ధర్ముండిచ్చట మహాదేవు నుద్దేశించి బహుకాలంబు తపస్సుచేసి స్నానార్థంబిచ్చట నొకతీర్థ నిర్మాణంబు చేసినందున ధర్మ మహాముని చే నిర్మించబడుటవలన ధర్మపుష్కరిణి యనునామంబు సార్థకంబయ్యె॥

తదనంతరంబున మహాదేవుండు ప్రత్యక్షుండయ్యె న॥ధర్ముండిట్లు స్తుతించె॥ శ్లో॥ ప్రాదురాసిత్స్వయాందీ ప్త్యాదిశోర్థ్వ విభాసయన్। తదాశ్రమ మనుప్రాప్తం మహాదేవం ఘృణానిధిం। పరమసంతుష్టస్తుష్టావ పరమేశ్వరం ధర్మ ప్రమాణామి జగత్కర్తా,

మితీనాం ప్రణవాత్మకం।సమస్తదేవతారూప మాదిమధ్యాంతవర్జితం ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపంనమామ్యహం। సమస్తజగదాధార మనంతమజమవ్యయం। యమామనంతయోగీంద్రా సంవండపుష్టివర్ధనం॥ నమోలోకాధినాథాయవంచతేవరివంచతే। నమోస్తునీలకంఠాయపశూ నాంపతియేనమః। నమోరుద్రాయదేవాయజగద్రుద్రాయప్రచేతసే॥

వ॥ ఇవ్విధంబున ధర్ముండుస్తోత్రంబుచేసిన మహేశ్వరుండతిప్రీ తుండై వరంబువేడుమనిన ధర్ముండు సంతసించి మహాదేవా దేవరకు నేను వాహనంబుగాగలకోరిక గలిగినది గావున నేను వృషభ స్వరూపుండనై నిను వహించెడిశక్తిగలిగి విలసిల్ల వరంబుకృపసేయుమని కోరిన మహేశ్వ

రుండా స్తోత్రంబుచే ప్రీతుండై ధర్మా యీతీర్థంబు నీచే కృతంబగుట దీనికి ధర్మపుష్కరిణి యనునామంబు జగద్విఖ్యాతియగు నీతీర్థంబులో నెవ్వరైన స్నానంబు దానంబు సంధ్యయు జపంబు మొదలగు సత్కర్మములు జరిపినవారికి పుణ్యం బనంతంబగునను వరంబొసంగి వృషభస్వరూపం బునొంది ధర్మునిపై నెక్కి కైలాసంబున కేగె.

గావున గాలవా మాయజ్ఞచే శరీరాంత పర్యంతం బీధర్మపుష్కరిణీ తీరంబులో తపంబుగావించుచుండుము మునిశార్దూలా తనుపరిమా లో నైక్యంబుగాగలవు నీకిక్కడ నేవిధంబులైన యాయాసంబులు సంభవించినగాని మాచక్రంబువచ్చి దుష్టనిగ్రహంబు గావించి నిన్ను రక్షించగలదని శ్రీవిష్ణు దేవుండాజ్ఞ యొసంగి యంతర్హితుండయ్యె.

విన్మిా మునులారా యివ్విధంబున విష్ణుదేవుండానతిచ్చిన ధర్మపుష్కరిణి దరిని భగవంతుని యాజ్ఞాప్రకారంబచ్చట తపంబొనరించుచు నిశ్చలభక్తుండై యుండ నొకకాలంబున మాఘశుద్ధయేకాదశీ దినంబున నుపవాసంబుచేసి రాత్రికాలంబున జాగరణంబుజేసి మరునాడు ద్వాదశీదినంబు నరుణోదయంబున స్నాన సంధ్యా ద్యనుష్టానంబులుజేసి తులసీపుష్పాదులచే కృష్ణునిం బూజించి నిశ్చలధ్యానంబుతో విష్ణుస్తోత్రంబు చేసెను.

తదుక్తంస్కాందే॥ గాలవః॥ శ్లో॥ సహస్రశిరసంవిష్ణుం మత్స్యరూపధరం హరిం। నమస్యామిహృషీకేశం కూర్మవారాహరూపిణం। నారసింహాహ్వం వామనాఖ్యం జామదగ్న్యంచరాఘవం। బలభద్రంచ శ్రీకృష్ణం కల్కిం విష్ణు నమామ్యహం। వాసుదేవమనాధారం ప్రణవార్తివినాశకం। ఆధారం సర్వభూతానాం ప్రణమామిజనార్దనమితి॥ ఇవ్విధంబున ననేకవిధంబుల శ్రీవిష్ణుస్తోత్రంబుసేయుచు ధర్మపుష్కరిణీ తీరంబునందున్న సమయంబున మహాఘోరాకారుండు క్రూరుండు రాక్షసుండొకండు మున్నార్తిపీడితుండై

యనేక విధంబుల విష్ణునామస్మరణంబుజేయుచు మొఱ్ఱలువెట్టినశ్రీవేల్పు కామొఱ్ఱజెవి సోకినంతమాత్రంబులో విజృంభించి చక్రంబు బంపినది వచ్చుటజూచి రాక్షసుండు భీతుండై పలాయనంబుగొండిన చక్రంబు వెంబడించి తత్క్షణంబ వానిశిరంబు ఖండించిన రాక్షసుండు మృతుండైన గాలవుండు సంతోషించి విస్తారంబుగా సుదర్శనస్తోత్రంబుజేసె.

గాలవః॥ శ్లో॥ విష్ణుచక్ర నమస్తేస్తు భక్తరక్షణదీక్షిత। నారాయణకరాంభోజ భూషణాయనమోస్తుతే। రక్షమాంభయ సంవిగ్నం సర్వస్మాదపికిల్బిషాత్ ॥ వ॥ ఇవ్విధంబున గాలవుండు సుదర్శన స్తోత్రంబు గావించిన సంతోషించి గాలవానకు యీధర్మపుష్కరిణి దేవీపట్టణపర్యంతంబు మనుపుధర్మునిచే నిర్మింపబడియుండె నేనంతపర్యంతం బీతీర్థంబును రక్షించుచుండుదు నంతవరకుతీర్థంబునకు చక్రతీర్థంబనిపేరు.

ప్రఖ్యాతంబగునీతీర్థరాజంబులో స్నానదానతర్పణాదులు జరిగించినవారు వారివంశమందు జన్మించినవారు పుత్రపౌత్రాదిగణంబులో విగతపాపులై శ్రీహరునిపరమపదంబు జేరుదురనిజెప్పి గాలవుండును మరియు మునిగణంబులుముందుమంది జూచుచుండ విష్ణుచక్రంబు ధర్మపుష్కరిణిలో ప్రవేశించియుండె గావున దానికి చక్రతీర్థంబని పేరుగలిగి ప్రకాశించెను. శ్లో॥ చక్రతీర్థసమంతీర్థనభూతంనభవిష్యతి॥ వింటిరిగదా యిన్ని విధంబుల మహాత్మ్యముకలదైనదగనుకనే చక్రతీర్థంబునకు సాటిలేదని కీర్తివిస్తరించినదని సూతుండు జెప్పె.

సూతా గాలవఋషుని మ్రింగవచ్చిన రక్కసుండెవ్వండు సుదర్శనంబుచే వధియించబడుటకు కారణంబేమియని యడిగిన మునీంద్రులారా పూర్వకాలంబున హాలాస్యంబున సోమసుందరస్వామి మందిరంబులో వసిష్ఠాత్రి ప్రముఖులగు మహాఋషులు యిరువదినాలుగువేలమంది శివపూజాతత్పరులు భూతిరుద్రాక్షధారులు పంచాక్షరీమంత్ర జప ప్రవీణులుండి

యొకనాఁడు మధ్యాహ్నకాలంబందు వసిష్ఠాదులు స్నానార్థంబరిగిన విశ్వా వసువనుఁడను దుర్మదుండను గంధర్వుండు లలనాశతంబులతో వివ స్త్రుఁడై జలక్రీడ చేయుచు మహావైభవంబుతో నుండె నాలలనలు మునుఁ గన్గొని మునులఁజూచి స్త్రీలు వస్త్రంబులు ధరించిరి వాఁడు లక్ష్యంబు లేక నగ్నుండై క్రీడించుచున్న వసిష్ఠుఁడు జూచి మహా క్రోధాకుల చిత్తుండై నీవు గర్వాంధుండవై సంచారములచే రాక్షసుండవు గమ్మని శపించెను.

అంతవాఁడు ముకుళితకరుండై స్త్రీలతో మహామునిపాద బులపైఁ బడి శిష్టుండను భూమిలో నా మీరాయని ... స్వర్గంబునకేగ నయ్యు మీరు గర్వగ్రస్తుండను గావున నని శపించితిరని పలికిన మహాత్ములు మహా శాంతస్వభావులు మీవంటి మహాత్ముల రక్షించుచున్న దిక్కెవ్వరని శోకించిన కృపాన్వితుండై భూమండలమునఁ బూర్వశాపంబు ప్రతిహ తంబుగావున వ్యర్థంబుగాదు మీరు స్వర్గంబునకు బోవలయు వీ... యూరు సంవత్సరంబులు రాక్షసుండవై క్రూరుండవై సంచరించుచు చక్రతీర్థ సన్నిధానంబున గాలవమునిని భక్షింపఁబోయి గాలవమునిచేఁ బ్రేరేపితుండగు రమానాథుచేఁ బ్రేరేపించిన చక్రంబుచే భిన్నశిరస్కుండవై నిజస్వరూపంబు ధరించి దివంబునకేతెంచి మిమ్ముఁ బొంది సుఖంబునఁ బొందెదవని ...రా ళులై పతి నాశ్రయించి కౌఁగిలించుకొని రోదనంబు చేయుచు స్వర్గంబునకుఁ బోయిరి.

అంతట నాగంధర్వుండు విశ్వరూపాకారుండు మహారాక్షసుండై కరా ళవదనుండును మహానిర్దయుండై సంచరించుచు చక్రతీర్థసమీపంబునఁ దపం బొనరించు గాలవుని భక్షించఁబోయి చక్రంబునే ఖండితశిరస్కుండై దివ్య దేహధారియై విమానారూఢుండై యంజలిబద్ధుండై చక్రంబును స్తోత్రంబు సేయుచు నాకాశమార్గంబున దుర్గుండు స్వర్గంబునకేగెనని చెప్పిన యాశ్చర్యంబునొంది చక్రతీర్థప్రభావంబు చెప్పశక్యంబుగాదు మహో త్తమంబు సూతా దేవీపట్టణపర్యంతంబు విస్తీర్ణంబైన చక్రతీర్థంబే

విధంబున విభక్తంబయ్యెఁ జెప్పుమని యడిగిన మునీంద్రులారా పూర్వకాలంబున పర్వతంబులు రెక్కలుగలవై యెగిరి ప్రజాక్షోభంబు గావించిన దేవేంద్రుండలిగి పక్షచ్ఛేదనంబులు సేయుటచే నచ్చటి పర్వతంబులు సముద్రప్రవేశంబులగుటచే చక్రతీర్థంబు నిండి విభక్తంబయ్యె.

ఇదిగాక నీచక్రతీర్థంబులో విధూముండనువసువు బ్రహ్మచే శపుండై మనుష్యయోనియందుజనించి భార్యయుతాను స్నానంబుచేసి పవిత్రులైరని చెప్పినను సూతా యావృత్తాంతంబు మాకు వినుపించుమనియడిగిన మునులారా పూర్వకాలంబునందొకనాడు బ్రహ్మదేవుండు సత్యలోకంబులో సావిత్రీసరస్వతీ సహితుండైన సనకసనందన సనత్కుమార నారదాది మునిజనంబులు సేవింప సిద్ధవిద్యాధర గంధర్వాదిగణంబులు నష్టవసువులు కొలువ నూర్వశీప్రముఖస్వర్వేశ్యలునాట్యమాడ నిండు కొలువులో నుండ నలంబుసాయను నప్సరస్త్రీ బహువిలాసంబులో నాట్యంబుసేయుచుండ వాయువశంబున వస్త్రంబు తొలిగిన మానమూలంబుబయలై గాంచవచ్చిన సర్వజనంబులు ముకుళిత నేత్రులైయుండిరి.

అప్పుడా యవసరంబున విధూమునను వసువు కామపులకాంకితదేహుండై కొంతతడవుండై జూచిన బ్రహ్మగనుగొని నీవు స్త్రీలోలుండవు గాన మనుష్యయోనియందు జనియింపుము ఈయలంబుసా మనుష్యస్త్రీయై నీభార్యయగును, మీరిద్దరు బహుకాలంబు సుఖించి ప్రభుత్వంబుజేసి లోకవిఖ్యాతుడగు కొమరునుగని పుత్రునికి రాజ్యాభిషేకంబు చేసి మీరిరువురు చక్రతీర్థంబులో స్నానంబాచరించి ముక్తులగుదురని బ్రహ్మశాపాంతంబును కృపచేసె.

ఆవిధంబున వారు మనుష్యులై కౌశాంబీనగరంబులో ప్రభుత్వంబు జేసి చక్రతీర్థస్నానంబున పవిత్రులైరని చెప్పిన సంతోషించి సూతా చక్రతీర్థంబు దేవీపట్టణ పర్యంతంబుగలదని జెప్పితి నాపట్టణంబునకా


నామంబెట్లు సంప్రాప్తంబయ్యె నాకథావిస్తారంబు వినుపింపుమని యడిగిన మునులారా శ్రీరామచంద్రుండు సేతుప్రారంభ కాలంబున నవగ్రహస్వరూపంబులగు నవపాషాణంబుల నెచ్చట ప్రతిష్ఠజేసెనో నక్కడనే చక్రతీర్థంబునకు చివర.

అక్కడా తీర్థంబులో స్నానంబుజేసి నవపాషాణ దర్శనంబుల జేసినవారికి సకలకార్య దిగ్విజయంబును పుత్త్రలోకంబులు గలుగుటకు సందేహంబు లేదు.


ఆపట్టణంబునకు దేవీపట్టణంబని నామం బెట్లు వచ్చెననిన.

పూర్వకాలంబునందు దితిపుత్రుల దేవతలయొద్దనుంచే విష్ణుదేవుండు జంపిన దితి దుఃఖించి తనబిడ్డలో జ్యేష్ఠుని బిల్చి దేవతల దుర్మార్గంబుచే విష్ణు నివ్వినంబున జరిగించెను. ప్రభుత్వంబు దేవతల పాలాయెను నీవు తపంబు గావించి ప్రబలుండవైన కొమారుని బడసి వానిచే దేవధ్వంసంబు గావింపుమని యనేకవిధంబుల వేడిన దితిపుత్త్రిక మహిషరూపంబుదాల్చి ఘోరంబగు తపంబు గావించిన సుపార్శ్వుండను ముని సంతోషించి నీకోరికప్రకారంబున సకలదేవతా నాశకుండును మహాబలవంతుండగు పుత్త్రుండు జన్మించును.

వానికి ముఖంబు మహిషముఖంబును శరీరంబంతయు మనుష్యాకారంబునై యుండును వానికి మహిషాసురనామంబునామకరణంబు పొమ్మని చెప్పిన తనపరివరప్రసాదంబున మహిషాసురుండుపుట్టెను విప్రసిద్ధ కుమారుండగు విద్యున్మాలి మొదలగు రాక్షసులీకథవిని మహిషాసుర నీవు వరప్రసాద పరాక్రమ ప్రఖ్యాతుండవుగాన దేవతలు సుఖంబుగా స్వర్గరాజ్యంబనుభవించుచున్నారిది మనసమాక్రమించకనుండిన నీబల తేజస్సుత్వంబులకు వినియోగంబేమని కోపం బెక్కించిరి.









అంతట వామురాక్షససమూహంబుతోఁ గలిసి స్వర్గంబుపై దాడెత్తిన దేవదైత్యులకు నూఱువత్సరంబులు ఘోరయుద్ధంబైన దేవతలోడి స్వర్గంబు విడిచి దీనులై బ్రహ్మకడకుజని తమకష్టంబు జెప్పుకొన్న బ్రహ్మను ముందిడుకొని నారాధనంబుతోఁ జకను మాధవపశుపతులున్న యాశివికేఁగి దేవతలబాధలు బోధఁజేసిన హరిహరులిద్దరు మహాక్రోధతామ్రాక్షులై యాకాశముపై జూచిన నత్యంత క్రోధయుక్తమగు విష్ణుముఖంబుచే నొకతేజస్సు వెడలె.

వెంటనే శివముఖంబుచే నొకతేజస్సు వెడలె నంతట బ్రహ్మమొదలగు దేవేంద్రాది దేవతలెందరో యందఱి ముఖంబులనుండి యొక్కొక తేజస్సు బయలుదేరి యాతేజసమూహంబు మేరుపర్వతముభంగి యాకాశంబుముట్టియుండ నందునుంచి వేరు స్త్రీస్వరూపంబు నిర్మమించెను.

అవెల్లనిన శివతేజంబున ముఖంబును విష్ణుతేజంబున భుజంబులు బ్రహ్మతేజంబున చరణంబులు యింద్రతేజమున మధ్యమునైనప్వతమున కేశంబులు చంద్రతేజంబున కుచంబు వరుణతేజంబున జంఘోరువులు పృథ్వీతేజంబున నితంబంబు సక్కతేజంబున పాదాంగుళులు వసుతేజంబుల కరాంగుళులు కుబేరునితేజంబున నాసిక సప్రజాపతుల తేజంబులదంతపంక్తు లగ్నితేజంబున నేత్రద్వంద్వంబును వాయుతేజంబున భ్రూయుగ్మ శ్రవణ యుగలంబులయ్యె. ఇతరదేవతల తేజస్సులచే సమస్తావయవ పరిపూర్తియై మహోజ్వలస్వరూప తేజోవిరాజితయై యొకదేవి వెడలిన మహిషాసుర మరణకారణంబై యీయుద్గాదేవి యుద్భవించినదని దేవతలఖండంబగు సంతోషంబునొందిరి.

తదుపరి ఈదేవికి సర్వశస్త్రభూషణాదులు సమర్పించిన సమస్తభూషణాలంకారభూషితయై మనోహరాకారంబుతో సతిభీషణంబగు నట్టహాసంబుగావించి సకలలోకంబులు కంపంబునొందె పరిచారికలందరు

నంజలిబద్ధులై యెదుటనిలిచినప్పుడు రుద్రాదిదేవతలందరు స్వకీయంబు లగు నాయుధంబులలో శూలాది నాయుధంబు లొక్కొక్కటి యొసంగిరి.

అంతట నాయుధంబులుధరించి సింహవాహనా రూఢయై సుర ముని విద్యాధర గంధర్వాది దేవబృందంబు జయజయ పూర్వక స్తోత్రం బులు జేయుచుండ నప్పుడు మహాప్రళయ ఘూర్ణభీకర సింహనాదంబు జేసిన దైత్యులువిని మూర్ఛల్లి కొంతడడవునకు ధైర్యంబులుదెచ్చికొని యాయాయుధంబులు గైకొని మహిషాసురుని ముందునిడుకొని యుద్ధసన్న ద్ధులై నిలిచి ఘోరవనాదంబు లొనరించుచుండిరి.

అనంతరమాదేవి త్రిలోకవ్యాప్త తేజోసీమయై నాదకంపిత స్వర్గ మర్త్య పాతాళయై మహా భీషణాకారయై నిల్చిన మహా సంకుల సమ రంబయ్యె నప్పుడు లక్షకోటి సహస్ర పరిమితులగు రాక్షస నాయకు లొక్కపెట్టున దేవిపైనడరి జుట్టుముట్టి బాణవర్షంబు గురిపించిన నద్దేవి చలించక నాబాణంబుల తనబాణపంక్తిచే ఖండంబులుజేసి దైత్యుల శరీరంబులు ఖండంబులుగావించె నాప్రచండాదండంబులు చండికా బాణ పాతంబులకోర్వక రాక్షసులు పలాయనంబుజొందిరి.

పిమ్మట నసురులనిర్మూలనంబుగావించి మహిషా సురుడు క్రోధ సంరక్తలోచనుడై చాపంబుగైకొని దేవేంద్రునిమీద దశసహస్రబా ణంబులును యమునిపై పంచసహస్రంబులుబరపి దేవకోటిలో నొక్కొ క్కనిపై పదేశవేల లెక్కచే నందరిపై బాణంబులు బరగించిన దేవత లందరు భీతులై మహిషాసురు నెదురునిలువజాలక పలాయనులై మహా దేవిని శరణంబుజొచ్చిరప్పుడు భద్రకాళి మహా సారవంతమగు శరాస నంబుగైకొని యతిసనమానమగు బాణంబులు బరగించిన మహిషాసు రుని మంత్రులు, మహానాదుండును, సుచక్షువు, మహాహనుండును మహా చంద్రుండును, మహాభక్షుండును, మహోదరుండును, మదోత్కటుం

డును, పంచాస్యుండును, పాదహూముండును, బహూనేత్రుండును, ప్రబాహుండును, యేకాక్షైక పాద బహుపాదులు మొదలగువారు యుద్ధసన్నద్ధులై జగదంబకెదురుగానిలిచిరి.

అంతట దేవివారిని కాలాగ్ని రుద్రనేత్ర సదృశంబులగు నేత్రములతోఁజూచి వజ్రసమానంబులు కాంచన పుంఖములుఁగు శరములు నిగుడించి యామమాత్రములో నందరిని రూపుమాపెనచుడకోప, బాష్కళ మదోన్మత్త, ప్రభృతిసేనానాయకులు వచ్చినవారిని క్షణాబులో యమాలయంబునకనిపిన మహిషాసురుండు క్రోధ యుక్తుండై ప్రళయకాలయముండునుంబోలె సైన్యంబులమూలనోలి దేవీ వాహనంబగు సింహంబును హరింప నిశ్చయించి సన్నద్ధుడై పైకివచ్చె.

అనుడు దేవికోపోద్దీపిత మానసయై ప్రచండమగు ఖడ్గంబు గైకొని బలిమూర్చ సింహంబునడించి. మహిషాసురుండును సింహస్వరూపుండై నెదుర్కొనియెం నప్పుడు దేవి వాని పాశబద్ధునిఁగావించిన ఖడ్గహస్తుడయి యెదుటనిలిచె నప్పుడు దేవి బాణవర్షంబు గురిపించి వాని చేకాను పరిచిన బెదరి గజస్వరూపుండయి పైకురికిన దేవివాహనమగు సింహంబు వానిశరీరంబు ఖండంబులుజేసిననప్పుడు మనుష్యరూపుండైన దేవిఖడ్గంబుచే వానిబాహువు తెగిన వాడు నిజస్వరూపంబుగైకొని శైలశృంగంబులతోఁ సరియగు తనశృంగంబులు విదళించుచు పైకివచ్చెను.

ఓరాక్షసాధమా నేను మధుపానము జేయుదనుక నీగర్వంబును చూపుచుండుమని యదల్చుచు క్షీరపానంబుఁజేసి కృపాణంబుచేబూనినవాడు కార్యవశీకుఁడయి పలాయనుండయిన జగదంబ సింహము నుంకించి నిబిడతరంబగు ముష్టిప్రహరంబు గావించిన వాడు నిర్దళిత హృదయుండయి మహాభయసంభ్రాంతుండయి ధ్వజ బుజాలక దక్షిణ సముద్రతీరంబున మహావధిప్రాంతంబునకు పాఱిపోయెను.


దేవియు మహావేగముతో సింహంబు నురికించిన నిలువజాలక దశయోజనాయామమగు ధర్మపుష్కరిణిలో దేవీపట్టణసమీపంబున నంత ర్హితుండయిన భద్రకాళీదేవియుకూడ నురికిచూచిన మహిషాసురుడు గానరాక యుండిన నాలోచించుచుండ నాకాశవాణి యో జగన్మాతా భవన్మూర్తి ప్రహారంబుచే వాడు వెరచి ప్రాణరక్షణ తత్పరుండయి ధర్మ పుష్కరిణీజలంబులో దాగియున్నవాడని పల్కివినవచ్చెను.

అందుకామె సంతసించి తన వాహనమగు సింహంబున కాజ్ఞాపించిన నది క్షణంబులో పదియామడ వెడల్పుగల జలంబు పానంబు గావించె సలిలంబు నిశ్శేషంబయిన రాక్షసుండు దీనుండయి వచ్చుచున్న మహిషాసురుగని దేవిహలంబుచే బొడిచి భూమిపై దొర్లించి శిరంబు పాదంబుచే త్రొక్కి కృపాణంబుచే శిరంబు దెగవ్రేసిన మృతుండయ్యె నప్పుడు దేవవిద్యాధర కిన్నరకింపురుషాది దేవసంఘంబులు మహానంద భరితులై మహాదేవిని స్తోత్రంబు లనేకవిధంబులజేసిరి.

అప్పుడా దేవేంద్రాదులు దేవియాజ్ఞప్రకారంబున సమ్మతంబుతో ధర్మపుష్కరిణీసమీపంబున తననామంబుతో దేవీపట్టణమని యొక్క గొప్ప పురము నిర్మాణంబుగావించె నందుచే నది దేవీపట్టణమని ప్రసిద్ధమయ్యె.

తరువాత శ్రీరామచంద్రుండు సేతుబంధన తత్పరుండయి మంచి ముహూర్తమున విఘ్నేశ్వరపూజ లొనరించి తిలకస్వామి పూజ లొనరించి నమస్కరించి నవపాషాణంబులు స్వహస్తంబుచే స్థాపించె నక్కడ స్నానంబుచేసినవారికి పాపక్షయమగుటకు సందేహంబులేదు సత్యమ్ సత్యమ్ పునస్సత్యమ్.

ఇతి శ్రీస్కాందపురాణే సేతుమాహాత్మ్యే" దేవీపట్టణనారభ్య సుముహూర్తే దినేశ్వజాః । విఘ్నేశ్వర ప్రణమ్యాసు తిలకస్వామి



నమోతథా । మహాదేవాభ్యనుజ్ఞాతో రామచంద్రోతి ధార్మికః స్థాపయిత్వా స్వహస్తేన పాషాణసనకాయథా। సింహాసనం సమారుహ్య రామో నల కృతం శుభం వానరైః కారయామాస సేతుమబ్ధౌ జలాదిభిః। దశయోజనవిస్తీర్ణమ్ । శతయోజనమాయతమ్ । సేతోశ్చ పశ్చిమా కోటిర్గన్ధశయ్యా త్రికీర్తితా । దుర్గాపురీచ ప్రాకోటిర్ధర్మశయ్యా త్రికీర్తితా ॥ దుర్గాపురీచ కోటిద్వయం సేతుమూలకమ్ । దేవీపురేతి ధారాద్యాతేయోర్వ్యయాం చప్పసామ్యహాః । చక్రతీర్థేశ్వేత స్నానం పుణ్యం పాపవినాశకమ్। స్మరణాదపి యత్రాపి చక్రతీర్థస్య వైద్విజాః। అస్మిన్ భవ పాపాని జన్మకోటి జితాన్యపి। జన్మాపి విలయం యాంతి ముక్తిశ్చాన్తకరే స్థితా । చక్రతీర్థసమం తీర్థం భూతం నభవిష్యతి । క్షేత్రేసంధ తతః కార్యాచ్చక్రతీర్థోపచ ॥

ఇవ్విధంబున దేవీపట్టణమున దర్భశయనమున స్నానదాన పిండప్రదానాది సత్కార్యంబులు జరిగించి


శ్లో॥ రఘువీరపదన్యాసపవిత్రీకృతపాంసవే। దశకంఠశిరచ్ఛేదహేతవే సేతవే నమః । సేతవే రామచంద్రస్య మోక్షమార్గైకహేతవే । సీతాయా మానసాంభోజభానవే కామధేనవే ॥

శ్లో॥ సాష్టాంగప్రణిపాత్యైవ మంత్రేణానేన వై ద్విజాః । భేతాళవరదం తీర్థం తతో గచ్ఛేన్మహాజలమ్ ॥

మునీంద్రులారా యీశ్లోకంబులు పఠించి సాష్టాంగప్రణామంబాచరించి తదుపరి భేతాళవరదతీర్థంబునకు బోవలయు నిక్కడికి చక్రతీర్థ మాహాత్మ్యంబు సంపూర్ణము.

శ్లో॥ యోధ్యాయమేనం పఠతే ద్విజేంద్రాశ్శృణోతి వా భక్తియుతో మనుష్యః। స్వర్గాదయస్తస్య నదుర్లభాస్స్యుః కైవల్యమప్యస్య కరస్థమేవ ॥

ఇవ్విధంబున చక్రతీర్థంబులో స్నానంబు జేసినవారికి కైవల్యంబు లభించును.



—※ ఘతాశ్వవరద తీర్థమహాత్మ్యము. ※—

మరియు చక్రతీర్థకథవిని సంతోషించి సూతా చక్రతీర్థంబునకు దక్షిణంబున ఘతాశ్వవరదంబను తీర్థంబు గలదని చెప్పితివా తీర్థం బెచ్చటనాతీర్థోద్భవ కారణంబెట్లు నావృత్తాంతంబు సవిస్తరంబుగా జెప్పుమని యడిగిన సంతోషించి మునివృలారా పూర్వకాలంబున పార్వతీదేవికి పరమేశ్వరుండు జెప్పె నాకథ మీకువినుపింతు సావధానచిత్తులై వినుండు.

పూర్వకాలంబున గాలవుండను మహర్షి పరబ్రహ్మోపాసన జేసి మహాధర్మ్యుండతని కన్యక కాంతిమతియను చిన్నది బహుయోగ్యురాలు పితృసేవసేయుచు నాశ్రమంబులోనుండి దేవతార్చనకు పుష్పంబులు గోయుకొరకు వనంబులో దిరుగుచు వెదకుచుండ నంతట సుదర్శన సుకేతులను వారలిద్దరు గంధర్వపుత్రులు ఆకాశమార్గంబున విమానారూఢులై సంచరించుచు నాసమయంబున గాలవపుత్రిని మహాసౌందర్యశాలినిలావణ్యవతినిజూచి మోహించి మనస్సు నిలుపజాలక విమానంబునుంచి దిగి యోకన్యకా నీవెవ్వరి కూతురవు నీ పేరెయ్యదీయరణ్యంబులో నొక్కర్తెవు సంచరించుటకేమి హేతువ జెప్పుమని యడిగెను.

అయ్యా నేను గాలవమహాముని కూతురను కాంతిమతియని నా పేరు, దేవతార్చనంబుకొరకై పుష్పంబులు గోయుచున్నానని జెప్పినవిని

నేను గంధర్వపుత్రుండను సుదర్శనుండను నాపేరు నీయందు నాకు మక్కువగలిగినది నన్నువరించవలయునని యడిగిన నావిన్నది మీరు దేవతలు మీ రెరుగని ధర్మంబులు లేవు కన్యక లస్వతంత్రలుగాన తండ్రి యెవ్వరికిచ్చితె వారు నాకు పతియగు మాతండ్రిగారి నడుగవలెను మును పూజాకాలంబు మిగిలినది పోవలెనని చెప్పెను.

తథావోక్తంస్కాందే। శ్లో॥ న నార్యః పితృభిర్దానాత్స్వతంత్రాః కదాచన। యదిమామిచ్ఛసి భవాన్ పితరం మమ యాచయ॥ ఇతి వ॥ ఇవ్విధంబున గంధర్వునకు జెప్పి పుష్పంబులు పట్టుకొని పోవుచున్న కేశంబులు హస్తంబున నొడిసిపట్టిన నాకన్య భయభ్రాంతురాలై యాకాశంబుముట్టి యాక్రోశంబు జేసెను.

ఆధ్వనివిని గాలవుండను పేర్గల ఋషి యతిత్వరితగతి నేతెంచి సుదర్శనుంజూచి యోరిపాపాత్మ నీవు బ్రాహ్మణపుత్రుండవు గాన మానుష యోనియందు జన్మించి కొన్ని దినంబులలోనే భేతాళత్వంబు నొందు మని శాపంబిచ్చి కుమార్తెను తోడ్కొనిపోయెను.

తదుపరి సుదర్శనుండును సంకల్పంబును చేయించి యమునాతటం బున గోవిందస్వామియను నొకబ్రాహ్మణుని తనకు తండ్రిగా నేర్పరచు కొని నాతనిగర్భంబున జన్మించి సుదర్శనుండు విజయదత్తుండనియు సుకర్ముండు శోకదత్తుండనియు నామంబులచే వ్యవహరింపబడుచు నుండిరి.

అంతటయమునాతటంబున ననావృష్టి దోషంబు [illegible] నను కాశీపట్టణంబునకు భార్యాపుత్రసహితుండై పోవుచు ప్రయాగక్షేత్ర ముందర కపాల మాలాభరణాది శోభితుండగు నొక బ్రహ్మరాక్షసునిజూచి నమ స్కారంబుజేసినవాడై తత కాశీప్రయాణంబున జేసి గోవిందస్వామి నీ జ్యేష్ఠపుత్రుండగు విజయదత్తునకు మీకు కించిత్కాలంబున వియో గంబు గలుగునని జెప్పిజనియె.

అంతట సాయాహ్నంబగుటయు నొక శూన్యదేవాలయంబులో విడిదిచేసి శయనించియుండ నియమించుకొనియుండ సంధ్యాది కృత్యంబులు నిర్వర్తించుకొని శయనించియుండ విజయదత్తుండు తండ్రినిబిలిచి యోనాయనా శీతజ్వరబాధచే నులికినోర్వజాలక నగ్నిహోత్రంబు దెచ్చి జ్వాలగావింపుమనుచు దీనుండై దుఃఖించిన తండ్రిగారియుంబాలయుదిరిగి పుత్రా గ్రామంబెల్లద్రిమ్మితి నర్ధరాత్రియొక్కెడ నగ్నిహోత్రంబుదొరక లేదని చెప్పినవినక నాక్రోశించి చూచి యోతండ్రీయదిగో నగ్నిహోత్రంబాకాశంబు ముట్టి మండుచున్న దానింగో నితజ్వాల దెమ్మనినపుత్రా యదిశవదహనజ్వాల చితాగ్ని యపవిత్రంబుగాన నంటరాదని జెప్పెను.

తండ్రీయగ్నిహోత్రంబు కడ నున్నదా చెప్పని తాను లేచినడిచిన తండ్రియైన గోవిందస్వామియు వెంటనంటిపోయె. నిర్జనచితాగ్ని దాపునకుఁబోయి కూర్చుండి సీతబాధ తీరినపిమ్మట శిరోభాగంబునకై కూర్చుండి నాయనా యిది గుండ్రని మాట మహాతేజస్సుగలిగి యత్యుగ్రంబై రక్తంబుపగిది నెర్రనై వెలుగుచున్నదదేమని తండ్రిజూచి తనయునా యది కపాలంబున తాకిన మూలసరిక్తాద మిళితంబై రక్తమలంబుకీలిని మండుచున్నది. దానికి నీవు దూరంబుగానుండుమని తండ్రిజెప్పియు వినక స్ఫుటంబగు కాష్ఠంబుచే బొడిచిన రక్తంబును మెదడును స్రవించుటచే మంటయొక్కటైన నావిజయదత్తుండు కొంతవేపులనెత్తి యాజ్వాలపానముచేసి తండ్రిజూచుచుండగానే నచట కుటిల కశవము హోమజ్వాల భీషణాకారుండై భూస్ఫోటితారాక్షంబులుబగుల భయంకరరావంబుజేసిమహాదంష్ట్రిలు నవులుచు నాకాశంబుపై కెగిరి భేతాళ స్వరూపంబు నొంది భూమిపై కేతెచ్చి తండ్రిని గబళింపబోయిన మహత్తరకొంది యేడ్చుచున్న వలదువలదని యాకాశవాణి వారించనబస్తె తండ్రినాడిలి మహావాయువేగంబున నంతక్రమించిరి ట్లాకాశంబు కగం భేతాళబృందంబులో గలసినారందరితని పూర్వోత్తరంబు పరీక్షించి కపాలస్ఫోట భేతాళనామము నిర్ణయించిరి.

అందుపై యాతడు విజృంభించినరాక్షసభూషణుండను భేతాళరాజుతోఁగలిసి తనప్రాబల్యంబు గనుపరిచిన సంతోషించి సేనానాయకునిగ జేసిన ననేకయుద్ధంబులలో సిద్ధుండై మెప్పునొందుచునుండె. అంతట చిత్రసేనుండను గంధర్వునితో యుద్ధసన్నద్ధుడై ఘోరయుద్ధములో రాక్షసభూషణుడను బేతాళరాజు మృతిబొందిన నికపాలస్ఫోట భేతాళ నా పీఠంబునఁ బ్రతిష్ఠించి తాను రాజై నిలిచెనని జెప్పెను.

సూతా! యతని తల్లిదండ్రులు భ్రాతయు నేమైరని యడిగిన మునులారా! యతడాకాశంబున కెగిరిపోయిన పిమ్మట తండ్రి దుఃఖించుచు తనయస్థలంబునకు వచ్చి భార్యకు రెండవ కుమారుడగు నశోకదత్తునకీకథావృత్తాంతంబంతయు వినిపించిన వారందరు మహాదుఃఖాక్రాంతులై యుండ కాశీపట్టణ నివాసుడగు సముద్రదత్తుండను నొకవైశ్య రత్నంబు వారినిజూచి దుఃఖోపశమన వాక్యంబులు జెప్పి తన యింటికి దోడ్కొని పోయి వారిని సంరక్షణజేయుచు కొన్ని దినంబులకు తనధన భాండాగారంబులకు గోవిందస్వామిని ముఖ్యకార్యకర్తగా నొనర్చి సమస్తకార్యంబులతనిచే నడిపించుచుండెను.

అనంతరము తన రెండవకొమారుండశోకదత్తుండును శస్త్రశాస్త్ర ప్రవీణుండై మల్లయుద్ధంబులదక్షుండై విఖ్యాతుండై యున్నంతలో కాశిదేశాధీశ్వరుండగు ప్రతాపముకుట మహారాజునొద్దకు ప్రచండుండను నొకమల్లుండువచ్చి ద్వంద్వయుద్ధంబుగోరిన నారాజతని పిలిచి ద్వంద్వయుద్ధంబున కొప్పించిన బహుసంతోషంబుతో సవ్యాపసవ్యంబుల కేశాకేశి ముష్టాముష్టి బాహాబాహీ ప్రభృతి మల్లయుద్ధంబులో ప్రవీణుండయి యామల్లుని బరిమార్చిన రాజు మహైశ్వర్యము నొందిన ప్రాణతుల్యుని గాజూచుచు సమస్తకాలంబుల తనసన్నిధానంబులో వదలకుండెను.

మరికొన్ని దినంబులకు గ్రామంబు వెలుపల సాయంకాలంబున విజనుండై పాదచారియై యశోకుండును దానును సంచరించుచుండ నాల్గు

దినములనుంచి నిరాహారస్థుండనై ప్రాణంబులుబోక తపస్థానీశితురాలనై యున్న నాకు శీతలజలంబిచ్చి ప్రాణ్యారక్షలనెవరైని గావరే యని మహాక్రోశించు దీన ధ్వనివినబడెను దానికారాజు కరుణారసపూర్ణ హృదయుండయి చాల నొచ్చుకొని యశోకదత్తా యీ మహాధైర్యశాలివై ప్రాణభయంబు దీన సంరక్షణకర్తవ్యము నీ యాజ్ఞాపకుడవై యమునకు జెప్పిన రాజాజ్ఞ శిరసావహించి త్వరితగతిని జూడగ శ్మశానవాటికలో భూతప్రేత పిశాచసంకులస్థలంబుల జలంబిచ్చు నుపాయము జూచుచుండెను.

ఆసమయమున నీశూలంబు క్రీడ నవ యౌవనశాలిని సుంద రాంగిని రతీదేవిని మించిన కాంతిగలుగు నొక స్త్రీ యేతెంచి యోసుందరీ యీశ్మశానవాటికలో నర్ధరాత్రిగా సంధ్యాకాలంబుననుండెడి దెవ్వరు నీవేరేమని యడిగిన నోకుమారా యీశూలస్థుని నావల్లభుడతని రాజు శూలస్థాపితుని గావించె నితని నొవలజాలక దుఃఖించుచున్నదాన మాటి మాటికి దాహంబునకు నీరడుగుచుండెను నుదకమందివ్వ శక్తిజాలక దుః ఖించుచున్నా నితని ప్రాణంబులు బోవు, నేను జలంబులు బోయజాలను చు స్వకపదముంటిని నెను.

వోతల్లీ నాభుజంబుపై నెక్కి జలంబు లందిచి యీప్రక్రియనుపొనర్చి తలో బహువేగమున స్తంభమునకు తెనిలిచియున్న నితని స్కంధముపై నెక్కి జలములందించి సమయమున రక్తంబు స్రవించి యశోకదత్తుండు నాని ముఖంబుజూచి రాతుసిగా నెరిగి దీనివిడవగూడదని వానిపాదమున నున్న నూపురము తన హస్తమున బగబట్టిన నామంచి నూపురంబులోనుంచి పాదంబు బోవిడుచుకొనిపోయిన నాకొలది చిత్రితమగు నామానూపురంబు గైకొని రాజున్నకడ కేతెంచి యీవృత్తాంతంబు విన్నవించిన మహారాజు బునకుద బెపతకైన నిట్టి సాహసంబులు జేయజాలరని మన్నించి యీ నూపురంబు తనవద్ద నుంచుకొనెను.

తదనంతరము మదనరేఖయును తనగూతునకిచ్చి వివాహంబుజేసి సుఖంబుగానుంచి కొన్నిదినంబులకు నల్లునిబిలిచి యీనూపురమునకు జత గొందిననూపురంబెట్లు లభ [illegible] యుక్తాగోష్ఠిలో నాలోచించిన నతో కదత్తాంతము చింతించి యిది శ్మశాన వాటికలో నాస్త్రీయున్న దొరికినది గనుక నద్భుతంబెక్కడ దెచ్చునని విచారించి శ్మశానవాటికలో మనోహర మగు మానస మున్మత్తిసేసి నగానాశకసు మునుపటి ముద్దును నేసుంచు నప్పుడానూపురంబుహరించు సాధనంబుగావించవచ్చునని మహాధైర్యం బుతో భూతప్రేతపిశాచ భేతాళాదుల తృణీకరించి సాహసంబుతో నా మె విక్రయంబుజేయుచుండ దిక్కులు పిక్కటిల్లునట్లు మంచిమాంసంబు గొనుచుండ నార్భాటంబుజేసెను.

భేతాళంబులన్ని గుమిగూడివచ్చుచుండ నారాక్షసియువచ్చినిలి చిన కొకపాదంబున నూపురముండుటచే యనుమానమున నిలిచి యోచేడి యా మనుష్యాకార నూపురం బొసంగితివి దయచేసి రెండవయందే నిప్పుమనియడిగిన యామాటలువిని భీతిచిత్తయై యోశూరా బొమ్మని యానూపురంబొసగి విశ్వాసప్రియను తనపుత్రును నొక్క హేమకమ లంబునుమొసగిజనిన నావిప్రకుమారుడు కన్యాసహితుండై నూపురంబు గ్గైకొని పట్టణంబునకువచ్చి కథా వృత్తాంతమంతయు నత్త మామల కెఱిగించిన రాజు పసమానసంభ్రమంబుతో యల్లుని పరాక్రమంబున కచ్చె రువందుచు మహాస్తోత్రంబుజేసె.

మఱియు కొన్ని దినములు జరిగినపిమ్మట యాలోక దిక్కంను చెలి యా యీసువర్ణకమలంబు మాయమ్మకు యెక్కడదొరికె నెక్కడవున్న వేస్థలం బునున్నదని నాకెఱిగింపుమనియడిగిన నోనాయకా యీ హేమకమలంబు కపాలస్ఫోటన భేతాళనాయకుని జలక్రీడా సరోవరంబులో మాయమ్మ యక్కడికిబోయినప్పుడు దెచ్చినదనిజెప్పిన నోప్రియురాలా నాసరస్సునే జూడ నిశ్చయించితి నన్ను దోడ్కొనిపొమ్మని బహువిధంబులబేడనంబు

జెపిన సంతోషించి తనభర్తయగు యశోకదత్తుని నాకపాలస్ఫోటనఘాతాంగ నాయక జలక్రీడా సరోవర సమీపంబులకు దోడ్కొనిపోయెను.

నతండా పాదపద్మంబులు గ్రహించి నిర్భయుంచిన నక్కడి కాంగ లియున్న ఘాతాంగాదులు జెరపించి వెకరి చనవచ్చిన సందర నీయశోక దత్తుడు దురంతంబులగు నాడంబరంబులజేసి నిర్విఘ్నులంజేసెనవిని కాపాల స్ఫోటఘాతాంగనాయకునకు గొబ్బునజేరందెంచి యశోకదత్తుని నిగ్రహించ సమర్థులగు నతండు విజృంభించి సిద్ధసైన్యంబులు పంపిన విధంబున నిర్మజా పునజూచునని సన్నద్ధుండయి కపాలస్ఫోటన ఘాతాంగనాథుండబ్బిరి విజృంభించి జాగునిర్వహించెను.

అంతలో నచ్చటికి విజ్ఞప్తి కౌతుకుండను గంధర్వపతి విమానా రూఢుండై వచ్చి యోయశోకదత్తా సాహసంబు జేయకుమని నివారించిన నాకాశస్థుండగు విద్యాధర నాయకునిగాంచి నశింపబోవునంతలో శాప విముక్తుండై మానుషస్వరూపంబువిడచి దివ్యరూపంబు నొంది విమానా రూఢుండై సకలభూషణభూషితశరీరుండై నిలచినవాని విజ్ఞప్తికౌతుకుం డోవిద్యాధరకుమారక మానవ్యపంబున నీకు శాపాంతంబు గలిగె గావున నీవు స్వర్గంబునకుబొమ్ము నీయగ్రజుండగు నితడు మునిపాత్రికను యొకరించె గావున నాలుగుమాసంబు సహస్రంబు కొంతకాలము నితనికి శాపాంతంబుగా గలదని జెప్పిన శాపవిముక్తుండగుటచే పూర్వజ్ఞానంబు నొంది వృత్తాంత మంతయు జ్ఞప్తిచేసుకొని సుకృతుండయ్యెను.

ఓవిద్యాధరోత్తమా మునియొక్క క్షేత్ర గ్రామాంతరాలి సేనార్థులకు స్వర్గంబునకు బోవలెనని యనేకవిధంబుల స్తుతించిన యాతం డాలో

చనగావించి దుర్నివారణ మగు నా శాప మోక్షణంబు సేయ నెవరికి శక్యంబుగాదది మహాత్తరమగు పాపంబు దానికి సాధనంబు దొరకదైన నొక్కయుపాయంబుజెప్పెద దక్షిణోదధితీరంబులో చక్రతీర్థంబను మహా ప్రసిద్ధంబగు తీర్థంబుగలదు ఆతీర్థ దర్శన మాత్రంబున సకల పాపములు నశించునని చతుర్ముఖుండు సనత్కుమారాది మునీశ్వరులకు జెప్పెను, కావున నాతీర్థంబులో స్నానంబుజేసినవారికెంత ఫలంబుసంఘటించునో నాకు దెలియదు గావున నీయగ్రజుండచ్చోటికిబోయి దర్శన స్నానంబులుజేసిన నీయగ్రజునకు భేతాళనివృత్తియై విద్యాధరుండగునని నతడు విజ్ఞప్తి కౌతుకుని వెంబడించుకొని తనయగ్రజుండగు సుదర్శనుని దోడ్కొని దక్షిణసముద్ర ప్రాంతంబునకుబోయి గంధమాదనపర్వత చక్రతీర్థమధ్యంబులోనుండు తీర్థంబునకుజని కూర్చుండి యీయగ్రజు గాలవముని శాపముక్తికొఱకు నీతీర్థంబులో నవగాహనంబు సేయుమని పలుకుచుండెను.


అంతలో దైవానుగ్రహంబున వాయుప్రేరితమై యొకవశీకరంబు కపాలస్ఫోటబేతాళనాయకుని శరీరంబుపై బడిన భేతాళుడు తపంబుమాని విజయదత్తుండనే బ్రాహ్మణరూపంబుకొంది దానంతట పునః యథాశాస్త్రవిధిసంకల్పంబుతో స్నానంబుజేసిన బ్రాహ్మణవిగ్రహంబుబోయి తత్క్షణంబున దివ్యస్వరూపంబుకొంది విమానారూఢుండై సకలాభరణ భూషితుండై తేజోమయస్వరూపముతో దేవస్త్రీసమాజ పరివృతుండై విజ్ఞప్తి కౌతుకుని చక్రతీర్థంబును ననేకవిధంబుల స్తోత్రంబుజేసి తన తమ్ముండగు సుదర్శనుని దోడ్కొని స్వర్గంబున కేగె నాతీర్థోత్తమంబు భేతాళవరదమని ప్రసిద్ధిబొందె.


ఏనరుడైన నాతీర్థరాజంబులో స్నానంబుగావించిన పరిశుద్ధుండై జీవన్ముక్తుండగు నచ్చట పిండప్రదానంబు చేసిన వానిపితృగణంబులు బ్రహ్మలోకప్రాప్తులగుదురు. తదుక్తం సేతుమహాత్మ్యే ॥

శ్లో॥ ఋతాశివరసంతీర్థం సమాశ్రయవిష్యతి।
స్వర్గంప్రయాంతితేనత్వ పితృభిశ్చాపితర్పితాః ॥

శ్లో॥ యఃపఠేః మనుధ్యాయం శ్రుణుయాద్వాసమాహితః ।
ముచ్యతే సర్వపాపేభ్య స్స్వర్గలోకంగఁగచ్ఛతి ॥ ఇతి ॥

వింటిరా మునీంద్రులారా దానిమాహాత్మ్యమగమ్యంబు యాత్రికులక్కడ స్నానాది కృత్యంబు దీర్చుకొని గంధమాదన పర్వతంబునకు బోవలయును.





గంధమాదన పర్వత పాపవినాశమాంహాత్మ్యము.

మహాపుణ్యస్థలంబు గంధమాదన పర్వతంబు సముద్రంబులో సేతువునకు మార్గరూపంబై యున్నది గావున నాపర్వతంబు నెక్కినవారికి బ్రహ్మలోక గమనమార్గంబున కదియె సాధనంబని విశ్వకర్మచే

విఖ్యాతంబయ్యె శతసహస్ర లక్షకోటిగణనలు గలిగిన వర్షములలోగాని నదులలోగాని సముద్రంబులలోగాని వేదారణ్యాది పుణ్యక్షేత్రంబుల లోగాని యీపర్వతంబుపై నెక్కినమాత్రంబున నగమ్యాగమన బ్రహ్మ హత్యాది పాపంబులు నివర్తించినట్లు కొందఱివారిలో నశించవు.

మునులారా నేనేమి జెప్పుదును శ్రీదేవీ భూదేవీ సహితుండయి విష్ణు దేవుండును సావిత్రీ సరస్వతీ సహితుండై బ్రహ్మదేవుండును గణ పతి షణ్ముఖాదులును దేవేంద్రాది దేవతలు సూర్యాది నవగ్రహంబులు వశిష్ఠవాలఖిల్య విశ్వామిత్రాది మహామునులును సేవించి యుందురు. సతతంబును మహాదేవుండు గౌరీసమేతుండై విహారంబు చేయుచుండు.

ఆధరాధరంబనాదియు సర్వమునిగణసేవ్యంబును తుంగ తరంగా భీలసముద్రసేవితంబై యొప్పుచుండు దీనియమారుతస్పర్శ మాత్రంబున కోటిమహాపాతకంబులు అగమ్యాగమనాదిసర్వతత్ప్రధానమహాపాతకకోట్లు లుదేహకలితంబులగు నవియును నశించు అంచువాని నానాయమునుండును నలుండు రామాజ్ఞచే సేతువొనర్చ్చి నానాశైలగంధమాదనంబుల దర్శించు చారాధరాధరంబులకు వందనంబులుగావించి యోధరాధరేంద్రోత్తమా నీవు బ్రహ్మ విష్ణ్వాది సమస్తదేవతా సేవితుండవు నిన్ను మదీయపాదం బుల ద్రొక్కుటచేతం గలుగు పాతకజాలంబు విడిపించి దక్షిణాభిముఖ వచ్చిశిఖరాగ్రవాసియగు శంకరు ద్య పునాని యుత్సాహంబున బ్రార్థించి సేతుమూల తన్నవగాహనంబుగావించి తీర్థంబున సముద్రస్నానంబు లొనరించి పితృమాతృకులంబుల కెమ్మిదిశ సద్గతంబులగు పిండంబులిడి రేని వారిపితరులు కల్పకోటియుపర్యంతంబును దృప్తినొందుదురు మరియు వారలు స్వర్గస్థులయియున్న మోక్షంబును నరకగతులయియున్న స్వర్గం బునొందుదురు.

ఆపర్వత రాజంబునందులో ప్రసిద్ధంబును సర్వతీర్థోత్తమంబును పుణ్యతమంబును పాపవినాశంబును నొకతీర్థంబుగలదు తత్తీర్థ స్మరణంబు

నవారలు గర్భవాసంబు నొందఁబోవరాదు స్నానంబు గావించిన నిర్మలులగుచు వైకుంఠపదంబు నొందుదు రిందుకుననాదియాంబు న పౌరాణికుఁగాంచి ఋషులిట్లనిరి.

ఓ మహాత్మా పాపవినాశనాఖ్య తీర్థప్రభావంబును వచింపు మనవు వ్యాసశిష్యుండవు గాన సకలంబు నెఱుంగుదువనిన నతఁ డిట్లనియె.

ఓ మహాత్ములారా వినుండు హిమవత్పర్వత సమీపంబున బ్రహ్మాశ్రమంబునందు జరిగినవృత్తాంతంబు దెలిపెద సమీపంబున బహులతాకీర్ణంబును బహుమృగ సంకులంబును మదగజ పరివారితంబును సిద్ధచారణసేవితంబును రమణీయంబును పుష్పిత కాననంబును నియమవ్రతపరాయణ బ్రాహ్మణపరిశోభితంబును సూర్యప్రకాశ తపోబలులయ ప్రకాశితంబును యజ్ఞదీక్షిత వేదాధ్యయన సాధకశోభితంబును బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థయత్యాద్యాశ్రమనిష్ఠ విభాసితంబును మరీచివాలఖిల్య పరివేష్టితంబై యొప్పు నొకయాశ్రమంబుగల దప్పురికి సాహసవంతుఁడగు దృఢమతియను శూద్రుండరుదెంచి దేవకల్పులగు నమ్మహాఋషులకు వందనంబులంగావించి వారలచే బూజింపఁబడి వారలు చేయుచుండు యజ్ఞాదులంగాంచి దానుం దపంబుగావింపఁగోరి యమ్మునిమండల శ్రేష్ఠుండగు కులపతియను మహాత్ముంగాంచి యో తపోధనా నీపదవందనంబు లొనర్చెదన్నన్ను గరుణాదృష్టిచేతం గావుము నే నవరవర్ణ జాతుండ నీకును శుశ్రూషణంబు గావింప నేతెంచితి బ్రసన్నుఁడవై నాచేత యజ్ఞాదులం గావింపుమని యివ్విధంబునం బలికిన దృఢమతివాక్యంబు లాలించి యత్తపోధనుం డిట్లనియె.

ఓ దృఢమతీ [illegible] శూద్రుండవు యాగదీక్షితుండవగు టకు శాస్త్రపాఠకంబు నభ్యసించుటకును దగదు గాన బ్రాహ్మణశుశ్రూషం గావింపుము జాతిహీనున కుపదేశింపఁదగ దట్లుపదేశించిన యుపా

ధ్యాయుండు దోషంబులం బొందుంగాన నాయుపదేశించునట్టి
ఙుని విప్రులు చండాలునింబోలె పరిత్యజింపవలయు మఱియు మన
లచే శూద్రకులజులకు ధర్మంబు ద్విజశుశ్రూషణంబని చెప్పబడియు
గాన నట్లుగావింపుమనిన విని యాశూద్రుండు శ్రద్ధాసహితంబుగా త
బుచేయం గోరిన నితఁ డంగీకరించక పోయె నైనను నేపంబు గావిం
దనని నిశ్చయించి కొంతదూరంబుపోయి యచ్చట నొకపర్ణశాలంగా
వించి దేవతాగారం బొనర్చి తత్సమీపంబున నొక తటాకంబు ద్రవ్వియొ
కపుష్పారామంబు గావించి తపస్సిద్ధిం గోరి శ్రద్ధాయుక్తుండై తపంబు గా
వింపుచు దేవపూజలు సేయుచు నియమోపేతుండును జితేంద్రియుండును
కందమూల ఫలాశనుండును నతిథి పూజకుండునై యుండ గొంతకాలంబా
యెనట్టియెడ గర్గవంశ సద్భూతుండును జితేంద్రియుండును నగు సుమతి
యను మునీంద్రుండాతని యాశ్రమంబున కేతెంచిన యతం డా మహాముని
నిం బూజించి ఫలాదులచే సంతుష్టుంగావించి కుశలంబడిగిన నతండా
శూద్రుననాశీర్వదించి నాశ్రమంబునకుంబోయి ప్రత్యహం బతనియందు
విశ్వాసంబుచే వానియాశ్రమం బునకు వచ్చుచుం బోవుచు యతండు గోరిన
యతనిచే యజ్ఞాలసేయించి రహస్యమంత్రోపదేశంబులంగావించియా
శూద్రునిచే పోషితుండై యుండెనిట్లుండ గొంతకాలంబునకా బ్రాహ్మణుం
డుమృతుండై యమకింకరులచే నరకంబులంద్రోయబడి యనేకకల్పసహ
స్రవర్షంబులు బాధల ననుభవించి పిదప భూమియం దొక వృక్షంబై
పుట్టి పిమ్మట గర్దభ విడ్వరాహ సారమేయ రూపంబులం జెంది తరువాత
చండాల శూద్ర వైశ్య క్షత్రియ యోనులందుద్భవించి కడపట విప్రుండై
యవతరించి జన్మాష్టమంబునందు పునీతుండై వేదాధ్యయనంబొనరింపు
చుండి యొకానొక కాలంబున బ్రహ్మరక్షస్సుచే పీడితుండై విలపించు
చు భ్రమించుచు వేదబాహ్యుండై కర్మబాహ్యుండై యుండు నతని జన
కుండు దుఃఖాక్రాంతుండై యబ్బాలుం దోడ్కొని యగస్త్యమహాముని
సమీపంబునకుంజని నమస్కరించి యోమునీంద్రా! నాకుపుత్రుండుదప్ప

పితృఋణంబవమోదింప మఱియొకండు లేఁడు భవాదృశులగువారలుఁ గోపకారులై యుందురుగాన నితనింగాంచి రక్షింపవేయనియనేకవిధంబుల వేడిన నాబ్రాహ్మణుఁగాంచి యగస్త్యుండిట్లనియె.

ఓబ్రాహ్మణోత్తమా, యీబాలుండు పూర్వజన్మంబునను మఱియును బ్రాహ్మణుండైయుండి వయిదికకర్మంబులను మంత్రంబుల శూద్రులకుపదేశించి మఱికొన్ని దినంబులకు మృతుండై తత్కారణంబున ననేక సహస్రవర్షంబులు నిరయ బాధలం బొందిపిమ్మట స్థావరాదిజన్మంబులం బొందియిప్పుడు బ్రాహ్మణుండై భవత్పుత్రుండై నట్టివాఁడు పూర్వజన్మ కృత పాపంబుచే బ్రహ్మరక్షోగృహీతుండై యున్నవాఁడు గాన నొక యుపాయంబు వచించెద వినుము. దక్షిణ సముద్రతీరంబున సకలపాపహరంబును సమస్తదేవతాసేవ్యంబును పాపనాశనంబగు గంధమాదనంబను నొకపర్వతరాజంబు గలదు. తన్మార్గంబున నొకతీర్థంబున్నయది.

అక్కడి దర్శనంబులు జేసుకొని తరువాత పాపవినాశతీర్థంబునకు బోవలయునని చెప్పెను.

పాపవినాశతీర్థ మాహాత్మ్యము.

ఓసూతా యాతీర్థమాహాత్మ్యంబు సక్రమంబుగా వినుపింపుమని యడిగిన సూతుండు సంతోషించి మునులారా పూర్వకాలంబున హిమవత్పర్వత సమీపమునఁ బ్రహ్మాశ్రమమున జరిగిన వృత్తాంతంబు జెప్పెద వినుండు. ఆయాశ్రమంబునందనేకులు పండితులు వేదవేదాంత వేత్తలు నాహితాగ్నులు దివాకరప్రభాభాసురులగు భూసురు లనేకమంది తపోనిష్ఠాగరిష్ఠులు బ్రహ్మధ్యానాసక్తులై యుండ బహుపాపసహుండు దృఢమతియను శూద్రుఁ డొకఁడచ్చటికిఁ బోయెను.

వాఁడు బ్రాహ్మణోత్తములచర్యలుజూచి మహాసంతోషితుండయి వారినేకదినంబుల ననుసరించి పరిచర్యసేయుచు తనకు మహామంత్రంబు

పదేశింపుమని కోరిన వారు నీవు శూద్రుడవు వేదమంత్రంబులకర్హుడవుగావు శూద్రులకు బ్రాహ్మణసేవ కర్తవ్యమని బ్రహ్మ నిర్మించెను గాన బ్రాహ్మణసేవ జేయుచుండుమని జెప్పిన గాని మనస్సు సంతోషించక పునఃపునః ప్రణామంబులు జేసి బ్రహ్మకర్మంబు తనచే జేయించుమని వేడిన నచ్చటి సభాపతి యిట్లనియె.

ఓరీ మూర్ఖుడా నీకు వేదంబు జదువ నధికారంబు లేదుగదా నీకు వేదోక్తక్రియలు జెప్పిన బ్రాహ్మణుండు చండాలుండగునని కోపించి చెప్పిన నిరాశుడయ్యును ఆ శూద్రుడు శ్రద్ధాగరిష్ఠుడయి యచ్చటనే కొంతదూరంబున నొకపర్ణశాల గల్పించుకొని దేవతాగారం బేర్పరచుకొని తత్సమీపంబున తటాకంబు నారామంబును కల్పించి తపస్సిద్ధిగోరి శ్రద్ధాయుక్తుడయి దేవపూజలు సేయుచు కందమూలఫలాహారంబులచే గావించుచు బ్రాహ్మణులెవరువచ్చిన వారికి ఫలాదులు సమర్పించి మహాభక్తిని పూజించుచు బహునిపుణుడయి వ్రతంబు సలుపుచుండె.

కొంతకాలంబునకు గర్గవంశసంభూతుండగు సుమతియనుమునీంద్రుడు వచ్చిన బహువినయంబుతో దండప్రణామంబు లాచరించుచు వారికనేకవిధంబుల పూజలుసలుపుచు కందమూల ఫలాదులు సమర్పించుచు సంతోషింపజేసి యొకనాడు రహస్యంబుగా మంత్రంబులు జెప్పవలయునని ప్రార్థించిన వారికి వేదమంత్రంబులుపదేశించి వేదోక్తకర్మలు జేయించి వానిచే లాభంబు బొందుచుండి కొంతకాలంబునకు మృతుడయి శూద్రునికి వేదోక్తవిధులు జరిగించిన పాపంబుచే ననేక వర్షములు రౌరవాది మహానరకంబులలో యాతన లనుభవించి తదుపరి రాక్షస శునక విడ్వరాహ జన్మంబులొంది పిదపనంతరము చండాల శూద్ర వైశ్య క్షత్రియజన్మములెత్తి కడపట విప్రుడయి జన్మించి యౌవనుడయి జనకుని యొద్ద వేదంబు జదువుచుండె.


అంతటనైనగతిచే బ్రహ్మరక్షస్సుచే పీడితుండయిన నతని తండ్రి మనఃఖిన్నుడయి యగస్త్యమహాముని కడకు దోడ్కొనిపోయి క్రమంబెల్లయు జెప్పుకున్నదయాళుండగు మహాముని దివ్యదృష్టిచే జూచి యో బ్రాహ్మణోత్తమా నీపుత్రుండు పూర్వకాలంబున జేసినకృత్యంబు లిట్టివియని బాధింపుచున్నవి నీకు సాధనంబు గలదైనను యాలోచించి చెప్పెదను క్షీరసముద్రతీరమున సేతురూపంబున సమస్తదేవతా బ్రాహ్మణసేవ్యంబును పాపనాశనమను గంధమాదన పర్వతంబుగలదు దానిపై నొక్కతీర్థంబున్నది అది భూతప్రేతపిశాచాదులవలన గలుగు బాధలు మాన్పునుగాని దానికి పాపనాశనమను పేరు ప్రసిద్ధిగలిగియున్నది గావున భూసురాగ్రణీ నీతనయు నచ్చటికి దోడుకొనిపోయి పదిదినము లచ్చట నివాసంబుచేసి యథాశాస్త్రంబుగా స్నానాదిక్రియలు జరిగించితివేని పావనుడయి బాగుపడు నని జెప్పెను.

ఆయన నగస్త్యమహామునికి సాష్టాంగ ప్రణామము లాచరించి కుమారుని గొనిపోయి యతని పాపనాశతీర్థంబులో సంకల్పపూర్వకంబుగా మూడుదినంబులు స్నానంబులు జేయించిన బ్రహ్మరక్షస్సుచే విడువబడి పవిత్రుడయి తొంటికంటె స్వస్థచిత్తుడయి సర్వభోగంబులనుభవించి దేహాంతంబున ముక్తిబొందె నతనిజనకుండును కైవల్యంబు గాంచె.

మరియు నొకనిచే వేదమంత్రోపదేశంబు నొందిన శూద్రుండును మృతుండయి యనేక యాతనలనుభవించుచు ననేక నీచజన్మంబులెత్తి పరజన్మంబున గృధ్రమై కాలవశంబున గంధమాదన పర్వతంబుపై నాపాపనాశనతీర్థంబులో జలంబు ద్రావి పూర్వజన్మస్మృతి గలిగి తీర్థమాహాత్మ్యంబున కచ్చెరువందుచు నందులో శరీరంబు ముంచిన గృధ్రాకారంబు మాని మహాతేజోమయ శరీరుడయి దేవకాంతలు వింజామరలు వీచుచు బరివేష్టించియుండ దేవలోకంబునకు బోయెను కాన నాతీర్థంబునకు పాపనాశన తీర్థమని లోకవిశ్రుతనామంబు గలిగె. తత్పకం స్నా దే॥

శ్లో. స్వర్గదామోక్షదంపుణ్యం ప్రాయశ్చిత్తకరాతథా।
బ్రహ్మవిష్ణుమహేశాన్తై స్సేవితం సురసేవితం।

పాపానాంనాశనా ద్విప్రా॥ పాపనాశాభిధంహితత్ ॥ ఇతి॥
వింటిరా మునులారా యదిమహోన్నత తీర్థంబు నగును.



సీతాసరోవరతీర్థమాహాత్మ్యము.

పాపనాశన తీర్థంబులో స్నానంబు గావించి సీతా కుండంబున కేగవలయు నాతీర్థమున ముల్లోకంబునగల తీర్థంబులయంశంబు లన్నియు నంతర్భూతంబులై యున్నవి పూర్వకాలంబున దేవేంద్రునకు బ్రహ్మహత్యా దోషనివృత్తియైన స్థలమును జెప్పినసూతా దేవేంద్రునకు బ్రహ్మహత్య యెట్లుసంభవించె స్వర్గములోనుండి భూలోకంబునకు నెట్లువచ్చె నాకథావృత్తాంతమంతయు వినుపించుమని కోరిన నిట్లనియె.

మునీంద్రులారా పూర్వకాలమున కపాలాభరణుఁడను రాక్షసుఁడత నిమాత్ర శివభక్తుఁడని నైజమూర్తి కల్గినయుడు రాక్షసులుగొలువ రథ గజాశ్వాది సహితమగు దశాక్షౌహిణీ సైన్యంబులుగొలువ రాజ్యంబు సేయుచు నొకనాఁడు మహిమపెంచి భూలోక సౌఖ్యం బనుభవించితిని నిక యమరావతిపై దాడివెడలి దేవేంద్రుని బరిమార్చి స్వర్గరాజ్యంబు నేలుచు నందనవనాద్యారామంబుల నప్సరస్సమూహంబుతో క్రీడింత మని యాలోచించి కపాలాభరణుండు దుర్మేధనుఁడను పుత్రుని పట్టాభి షిక్తునిగాఁజేసి సకలసైన్యంబులతో నమరావతిఁజేరి బలభేదియుత సైన్యంబులతో దేవాసురుల నంతుల సమరంబుగావించి ద్వంద్వయుద్ధంబులొ నరించి దేవబలంబులు రాక్షసులనేలంగూల్చిరి దేవేంద్రునకును కపాలాభరణునకును ఘోరాతిఘోరాంతరంబగు నానావిచిత్రంబులగు యుద్ధంబులు పరుగిజరుగ నయ్యాయునీచరుండైదు వెలపారువుల బరువుగలిగి శతహస్తంబుల పొడవుగల యుక్కుగదచే నింద్రుని వక్షస్థలంబుమీఁద వ్రేసిన నింద్రుండు మూర్ఛిల్లి బృహస్పతిచే సంజీవని మంత్రంబువలన తెప్పరిల్లి లేచి సాహసంబు వెచ్చుకొని యుగ్రుండై రావణాయూధుండయి వజ్రాయుధంబున వానినక్కలుజేసినవాఁడు మృతిబొందెను.

ఆ బ్రహ్మహత్య గాఢతరంబై పాకారిని బట్టి బాధపెట్టె ననిన సూతా మహానుభావ్యుఁడు లోకబాధకుఁడగువాని లోకోపకారంబుకొరకు నింద్రుఁడు జంపిన నాతనికి బ్రహ్మహత్య యెట్లు సంభవంబయ్యె ఈవిచిత్ర మెలుపుమన్న సూతుండు ఇట్లనె మునీంద్రులారా యిది బహు రహస్య మతిగోప్యము జెప్పెద వినుఁడు.

పూర్వకాలంబున వింధ్యాద్రి ప్రదేశంబున త్రికృతుఁడను రాక్షసుఁడు గలఁడతనిభార్య సర్వలక్షణ సంపన్న సౌందర్యశాలిని యట్టి కాంతామణి వింధ్యపర్వతప్రాంతంబుల సంచరించుచు వదాన్యుఁడున తత్పరుండును మహావంశీతుండగు శుచియను బ్రాహ్మణు నాశ్రమంబునకుఁజేరిన నాతఁడు

దానిరూపనయో సౌందర్యలావణ్యంబులకచ్చెరువందుచు మోహితుడై యున్న నాచేసియమందగమనంబున నాశ్రమంబులోకి జొచ్చిని నాము నీంద్రుండు మహానందంబుతో మహాగౌరవంబున దానిబంగీకరించి కుల మడిగి యీయరణ్యంబులో దిరిగిరాచ్చుటేవిధి కొంతకడవు మాయాశ్రమం బులోనుండి నేదదీర్చుకొని పొమ్మని చెప్పిన సుశీల యిట్లనియె.

ఓమునీంద్రా నేను ద్రవుడుండను రాక్షసేంద్రుని భార్యను పుష్పా పహారిణార్థమై యీయరణ్యంబునకు వచ్చినదాననే వనవాసినై యున్న దాన నాభర్త సుచియను మునీంద్రు బొందక పుత్రులబడయుమని యాజ్ఞా పించిన వచ్చితినని బహుల సంతోషించి నీయందు నాకు కే మోహం బు చెప్పతరముగాదనిన ప్రసాదించి నాకు పుత్రు గృపసేయు మనిన నుత్సహించి దాని మనోరథంబుదీర్చ యిద్దరు మహావినోదంబుల సకల సౌఖ్యంబు లనుభవించ మహాను దినంబులయ్యె.

అంతట నోమనితాపసుండే నీయుదరంబున కపాలాభరణుడను పుత్రు డుదయించి సహస్రవర్షంబులు రాజ్యసుఖం బనుభవించగలడు దేవేంద్రు నిచేతప్ప నితరులకు సాధ్యుడుగాడని జెప్పి కాశీపట్టణంబునకు బోయె. అంతట కొన్నిదినంబులకు కపాలాభరణునిగనియె నతని నింద్రుండు వధిం చెగాన బ్రహ్మతేజ సముద్భవుండగుటం జేసి బ్రహ్మహత్య నింద్రుని జుట్టుకొనియె.

అంతట నింద్రుని యీదుఃఖ చతుర్ముఖుని సన్నిధికి బోయి విన్నవిం చిన విరించియు విచారించి రామచంద్రభుజనా దక్షిణసముద్రతీరంబున సీ తాకుండంబను తీర్థంబునకు బోయి నచ్చట స్నానంబు గావించి శివప్రీతికర మగు యాగములు గావించిన బ్రహ్మహత్యాపాతక విమోచన మగునని జెప్పి యాతీర్థమహాత్మ్యంబున వైకుంఠంబునుం దొరుకును స్నా నంబుచేసినవారికని జెప్పిన బ్రహ్మయాజ్ఞాప్రకారంబున దేవేంద్రుండు జరిగించి పునీతుడై యమరావతికేగె.

ఓ మునీంద్రులారా సీతాతీర్థంబు మహాపాతకనివారణము ముక్తిప్రదంబు సర్వదారిద్ర్య దుఃఖ ప్రశమనంబు పుణ్యలోక ప్రదంబు సీతాసరోవరంబున స్నానం బొనరించిన వారికి అష్టయిశ్వర్యంబులు లభించును. మునులారా మహాపతివ్రతయగు సీతామహాదేవి శ్రీరామ ప్రీత్యర్థమగ్ని ప్రవేశంబై నిర్గమించినదై యీసరోవరంబులో బయలుదేరె గాన సీతాకుండమని లోకవిఖ్యాతంబయ్యె నచ్చట స్నానంబుగావించిన వారికి సర్వాభీష్టసిద్ధిగలుగు.

మంగళతీర్థ మాహాత్మ్యము. (కృష్ణా జిల్లా.)

సీతాసరోవరంబున స్నానదానంబుచేసి తదుపరి మంగళతీర్థంబునకుబోవలయు నా తీర్థములో లక్ష్మీదేవి సర్వదా నివసించియుండును. భాల్యంబునోరి దేవేంద్రాదులా తీర్థంబునకు ననుసరించియుందురు. పూర్వకాలంబున చంద్రవంశోద్భవుండగు మనోజవుండను రాజేంద్రుండు చతుస్సముద్రముద్రాంకితంబగు ధరాచక్రంబు నేలుచు దేవతాప్రీతికరంబులగు యాగంబులు సేయుచు బ్రాహ్మణోత్తములకు సన్నదానముచేసి సంతుష్టిగావించుచు మహైశ్వర్యంబుల ననుభవించు వేదత్రయాధ్యయనంబును సార్థకంబుగా శాస్త్రీయమార్గంబులుగాంచి పరాక్రమంబులచేసకల శత్రునాశనంబు గావించి శివకేశవ నామస్మరణంబులు విడువక మన్వాది నీతిశాస్త్రోక్తప్రకారంబున ప్రజాపరిపాలనంబు సేయుచుండె.

అంతట కొన్నిదినంబులకహంకరించి దుర్మార్గుండై లోభమోహబద్ధుండై బ్రాహ్మణ జీవనములకు పన్నులేర్పరచి దేవాలయంబులకున్న మాన్యంబులకు శిస్తులు చేర్చి [illegible] కొన్నిదినములకు [illegible] ట్టణము విరోధించిన నారుమాసంబులు ఘోరయుద్ధంబయ్యె మనోజవుండు జరిగించిన దేవబ్రాహ్మణద్రోహంబులు నెరిగి యతని తేజోబలౌ

శ్వర్యంబులు నష్టంబు చేసిన కష్టముల పాలై యాదుష్టుడు శిష్టశోకదగ్ధుండై యుపసచటి పరాజయుడయి సింహవ్యాఘ్రభల్లూకము దుష్టమృగ సందష్టంబగు నరణ్యంబులో తాను భార్యయు కుమారుండును సంచరించుచు నిలువ నీడలేక గోడుగుడుచు బాధలబడుచుండెను.

గోలభుండు రాజ్యంబాక్రమించుకొని సంతోషంబుతో ననుభవించుచుండెను.

అంతట మనోజవుండును భార్యయు పుత్రుండును బాధల బడుచుకుమారుడన్నంబులేక సొక్కి మూర్ఛాపరవశుండై తల్లిని బట్టుకొని పలవింపుచుండ తండ్రి నిజూచి శోకసముద్రంబులో మునిగి దుఃఖింపుచు పూర్వకాలంబున తాను మదించి చేయని సత్కార్యములను చేసిన దేవబ్రాహ్మణద్రోహములను దలచుచు భార్యతో నిట్లనియె.

హేమమతీ నేనొకనాడయినను శివకేశవుల పూజ గావించనయితి వారినామములయిన స్మరించనయితి బ్రాహ్మణుల కతిథులకు నన్నంబుగడితి దేవాలయంబుల వృత్తులు హరించితి తల్లిదండ్రులకు శ్రాద్ధంబులు విడచితి క్షేత్రమానములో చిత్రాన్నసత్రము కట్టిదినంబున నొక్కఫలంబయిన నెవ్వరికివ్వనైతి సింహపాకంబయిన దాహంబు నివ్వనైతి యొక్క పుత్రంబయిన నొక్కకన్యకంబయిన పాదరక్షలయిన నెవ్వరికి నివ్వనయితినింతె కూర్చుండనయితిని వేసవికాలంబున నొకరికి పుష్పంబయిన ఫలంబయిన చందనంబయిన దాహంబైన నివ్వనయితి సకల జంతువులకుపయోగంబౌనట్లొక్కతటాకంబైన బావియైన త్రవ్వించనయితి చవెంద్ర బెట్టించనయితి తులసీవనంబయిన పెంచనైతి నొకనాడయిన హరి కేశవుల కుత్సవంబులు చేయనైతి పెద్దల బ్రాహ్మణోత్తముల నెన్నడైనం జూచి గర్వంబుచేత దండంబైన బెట్టనైతి పాపిష్ఠుండనైన నేను దురాగ్రహుడ కృతఘ్నుడ గర్వగ్రస్తుడ మోహగ్రస్తుడ దురాచారపరుండ దురాత్మవరుండ


నేనిక నుండఁజాల నీ బాలుని సంరక్షణమెట్లు యొనరించెదను దేవ యనిన భార్యయగు సుమిత్ర దుఃఖించి యిట్లనియె.

భర్తా యెన్నికష్టంబు లనుభవించినను ప్రాణంబుల నుంచు టకు ధైర్యంబంత గలిగియుండెనే నేను స్త్రీని యీ పసిబాలుండీ మహారణ్య ములో క్రూరమృగంబుల నోటిలో బడనీయక యిప్పుడు బడవలదు నేను శరీర త్యాగంబు జేసిన బాలుని సంరక్షించుకొమ్మని భార్య చెప్పగ మూర్ఛాక్రాంతుఁడయి కాలుగి వల్చక బడియుండె.

భార్యయుకొమారుఁడును మహాశ్వాసంబుతో రోదనము జేయు చుండె నంతట దైవయోగంబున జంగాలల్కలధారియు లునఖ్యాహార్యుఁ డౌ గ్రహింపదగిన త్రిపుండ్రాంకిత ఫాలభాగుఁడును రుద్రాక్షమాలా లంకృతుఁడును ధవళ యజ్ఞోపవీతుండునగు బ్రాహ్మణుఁ డొకఁ డా యాక్రోశ రంబాలించి యప్పటికరుదెంచిన సుమిత్రలేచి పాదంబులపై బడిన యా పతివ్రతా మణి యెవ్వరు మూర్ఛాగతుఁడు నీకేమగునని యడుగఁగ నతఁడు పలుకఁ బడియు న్నవాఁడనియడిగిన మహాత్మ యితఁడు నాభర్త యతనోడప్పుడు రాజేంద్ర ఁడు హూణదేశాధీశుఁడగు గోభుజుండను వానిచే నాజితుఁడయ్యె మానీ శత్రువుఁడు రాజ్యపాలనంబుసేయుచు సుఖంబున నున్నాఁడు.

ఈకష్టంబుల కోర్చక నాభర్త యింతగితి మూర్ఛాగతుఁడై నాఁడు యీ బాలుఁడు మా తనయుఁడు క్షుత్పిపాసా పీడితుఁడై దుఃఖించుచున్నాఁడో మహాత్మా మీరు దీనరక్షణ విచక్షణులు బ్రాహ్మణోత్తములు పవి త్రులయి భాగ్యవంతులగువారు మమ్ము రక్షింపుఁ రక్షింపు మనుచు నా పుత్రుని చంద్రకాంతిని పాదములపయి పడవేసి దుఃఖపడ నమ్మహాత్ముఁ డు పరిప్రాప్త శరీరుఁడై బుద్ధివేసి యమామాసిపీ దుఃఖంబును జగద్రక్ష మీకు మంచుమార్గంబు జూపించెదనని యమ్మహాత్ముఁడు గంటంబున రాజేంద్రుని శరీరంబంటి సదాశివ మంత్రంబు స్మరించిన వసుధాధీశుం డు దిగ్గున లేచి పరాశరుని పాదంబులపై బడెను.

మునీంద్రా భగవత్పాద సేవకుఁడ మీపాదరజస్సుచే నాపాపంబులు దూరంబులయ్యె నాపుణ్యంబున మీదర్శనంబుగలిగె రక్షింపుము కృపఁజూడుము సాగిలిమ్రొక్కిన దయపరిపూర్ణుఁడై రాజా ప్రవీరా శత్రుజయంబై నీకు రాజ్యంబుగలిగి సుఖించెడి యుపాయంబు చెప్పెదవినుము




మహాపుణ్యప్రదంబగు రామసేతుసమీపంబున గంధమాదనపర్వతంబునను సర్వైశ్వర్యప్రదాయకంబగు మంగళతీర్థంబు గలదు శ్రీరామచంద్రుఁడు సీతాసమేతుఁడై సన్నిధించియున్న తీర్థంబుగావున నీవు కళత్రపుత్రసమేతుఁడవై యచ్చటికిపోయి స్నానంబు చేసిన తేజంబు గలుగును నీకు సంగల్యంబు దొలఁగిపోయి పవిత్రుఁడవై పాపంబులఁబాసి శుభంబులఁప్రాప్తించుచుండువు దుష్టుఁడగు నీశత్రుఁడు నష్టంబు పాలగు వశిష్ఠానుగ్రహంబునని స్వరాజ్యంబు నీకువచ్చి సుకీర్తులఁబొసంగెద్వి రజా నివచ్చి నీస్సుప్రఖ్యాతంబు చేయుమని కళత్రపుత్రసమేతుఁడైన రాజన్యుని దోడ్కొని విక్రమసంక్రమంబున దేశంబులుదాటి దుస్తరంబగు నదులు నరణ్యంబుల దాటి గంధమాదనంబుచేరి యచ్చట మంగళతీర్థంబున యథాశాస్త్రంబుగా నతనిచేత సంకల్పంబుగా స్నానంబుచేయించి ప్రతిదినంబులుగు శ్రాద్ధంబులు చేసిన రాజునిర్మలుఁడైనప్పుడు తారకమంత్రంబె కానుకరంబుపదేశించి నీనాంగా రామమంత్రమునుతిశిరువదినాల్గుదినంబులు నిశ్చలబుద్ధితో జపము సేయు.

తత్ప్రదేశంబున బహువృక్షాదరమగు బాణాసనములు నక్షయ తూణీరంబులును మెరయు ఖడ్గంబును చిత్రగదా ముసలాది సాధనంబులును మహానాదంబుగలుగు శంఖంబును పంచజన్యసారథి తత్తాకాది చిహ్నితంబగు రథంబును దివ్యంబులగు వస్త్రంబులు భూషణంబులును మహాత్ముడగు పరాశర మహాముని ప్రసాదంబున నాగలక్ష్మీగాంబులున్న విలోకించట నిల్చి యం జూచి నృపాలుడు సంప్రీతుడై పరాశరమునికి పాదాక్రాంతుడై నమస్కరించి తత్ శ్రీపాదతీర్థంబు తనశిరస్సభిషేకంబు గావించి దివ్య నానాభరణ భూషణంబులు నానావిధ రత్నఖచితమై మకుటంబు ధరించి సమస్తాభరణ భూషితుడై దివ్యశుకరాంబరంబులు ధరించెను.

అంతట పరాశరమునీంద్రుడు బ్రహ్మాస్త్రాది దివ్య సాధనంబుల ప్రయోగోపసంహారమంత్రంబుగా ప్రసాదించిన నుపదేశంబు నొంది ధన్యుండై మనోజవుండా మహాముని పాదంబులకు పూజలొనరించి తదాశీర్వచనంబులు గైకొని తదనుజ్ఞనొంది భార్యాపుత్రసహితుడై నిజపురంబునకుబోయి శంఖధ్వానంబు జేసిన గోలభుడు తెలిసి శత్రుగణంబు దెచ్చుకొని సేనాసమేతుండై మనోజవు నెదుర్కొని యతి ఘోరంబగు యుద్ధంబు గావించి జయించలేక పలాయనంబునొందె.

మనోజవుండును కళత్రపుత్ర సమేతుండై పురంబు సొచ్చి రాజ్యభారంబుబూని నిరహంకారుడై బ్రాహ్మణద్వేషంబుమాని ధర్మంబునదప్పక సహస్రవర్షంబులు సుఖముగా రాజ్యమనుభవించి విరక్తుడై తనకుమారుండగు చంద్రకాంతునకు పట్టాభిషేకంబుచేసి భార్యాసహితుడై గంగాతీర్థంబుజేరి పంచాక్షరీమంత్రంబు జపంబుచేసి కొన్ని దినంబులకు శివలోకంబుజేరె.

మునీంద్రులారా మంగళక్షేత్రంబౌ నిట్టిది వినిరా యని చెప్పి సంతోషించిరి.



—* అమృతవాపి తీర్థమాహాత్మ్యము. *—


తదనంతరంబు మంగళతీర్థంబునందు స్నానాదికృత్యంబులు దీర్చుకొని యేకాంతరామనాథ క్షేత్రసమీపంబున నమృతవాపికి బోవలయు నచ్చట స్నానంబుగావించి సీతాలక్ష్మణ హనుమానుమదాది వానర సహితుండగుచు లోకరక్షణార్థంబు మహానుగ్రహంబున శ్రీరామచంద్రుని సన్నిధియుండు నాతీర్థంబుల స్నానంబుజేసినవారలు శంకరప్రసాదంబున నమృతంబుబొందగలరని జెప్పినసూతా యాతీర్థంబున కమృతవాపియను నామంబెట్లు సంభవించె చెప్పుమనియడిగిరి.


మునులారా హిమవత్పర్వత ప్రాంతంబులో సకలముని సిద్ధగంధర్వ విద్యాధరాది సేవితంబును మృగసంకులంబు ననేకతరులతానికుంజాది శోభితంబును పద్మకైరవాది విలసిత సరోవరభాసితంబగు నొక ఋష్యాశ్రమంబుగల దక్కడ నగస్త్యమహామునిసోదరుని భ్రాత బహునిష్ఠాగరిష్ఠుడు త్రికాలంబుల వర్షాతప శీతలంబులకోర్చి తపంబుసేయుచు త్రికాలంబు శివపూజ లొనరించుచు నూర్ధ్వబాహుండై నిరాధారుండై నిరాహారుండై మౌనవ్రతంబున నిశ్చలుండయి పాదాంగుష్ఠంబుపై నిల్చి

యత్యుగ్రతపంబుగావించి దయాసముద్రుండగు మహాదేవుండు మహాతేజస్సుచే దశదిశాంతరంబు నింపుచు వృషభవాహనారూఢుండయి పార్వతీసమేతుండయి ప్రత్యక్షంబయిన మునీంద్రుండు లేచి సాష్టాంగ దండప్రణామంబాచరించి స్తుతించె. పార్వతీహృదయేశ భవవినాశ నీలకంఠ మహేశ ఫాలలోచన శర్వ సర్వగీర్వాణార్చ్య నిన్నుతా త్రిపురాధ్వరధ్వంస దైత్యానీకశిక్షా శిష్టావనోద్దిష్ట శిపివిష్ట శూలాయుధాభీల శోభితపుజాలా హాలాహలాహారా యనుచు వివిధంబయిన ననేకస్తుతులుజేసె యో మహాధీశా సంసారార్ణవమునుండి నన్నుద్ధరించి మోక్షాయత్త చిత్తునింజేయుమెయని ప్రార్థించిన సదాశివుండు సంతోషించి యో మునిస్వప్రభాతా నీకు ముక్త్యుపాయంబు జూపెద సేతుమధ్యంబున గంధమాదనపర్వతసమీపంబున రామనాథసన్నిధి నొకతీర్థంబున్నది దాని మహిమ మహాద్భుతంబు నీవచ్చటికిఁబోయి ముక్తిబొందుమని సూచించి పరమేశ్వరుం డంతర్హితుండయ్యె.

అంతట నాముని గంధమాదన పర్వతంబుకుఁబోయి యేకాంత రామనాథ క్షేత్రాలంకృతంబును ముక్తిప్రదంబగు నాతీర్థసన్నిధి నీశ్వరాజ్ఞాప్రకారంబు వప్పక యమనియమాన్వితుండై మూఁడువత్సరంబులు స్నానసంధ్యాద్యనుష్ఠానంబులు సలుపుచు సమాధినిష్ఠచే బ్రహ్మనాడిని ప్రాణంబులఁగలిపి ధారణావశంబున శిరంబునకుఁజేర్చి బ్రహ్మరంధ్రంబు భేదించి ప్రాణంబు వెడలించి శరీరత్యాగంబుజేసె.

నాతీర్థప్రభావంబున నామునిశ్రేష్ఠున కమృతత్వసిద్ధిగలిగె గావున నాతీర్థంబున కమృతవాపీ నామంబు సార్థకంబయ్యెనో మునీంద్రులారా శ్రద్ధాభక్తియుక్తులెవ్వరయిన నిష్ఠాగరిష్ఠులయి పవిత్రులయి యచ్చట స్నానాది సత్క్రియలు జరిగించిరేని వారల కమృతంబు దొరకుటకు కేమి యాశ్చర్యంబని చెప్పిన విని సూతా యేకాంత రామనాథ క్షేత్రంబని వచించితి నాక్షేత్రంబున కా పేరెట్లు సంభవించె కృపజేసి మాకు జెప్పవేయని యడిగిన.






మునీంద్రులారా పూర్వంబున శ్రీరామచంద్రుండు లక్ష్మణ హనుమత్సుగ్రీవ విభీషణ జాంబవత్ప్రముఖులంగూడి సేతునిర్మాణ ప్రయత్నాలోచనగ్రస్తులయి సీతను మనంబునందలచి దుఃఖించుచు నేకాంతంబున నున్న సమయంబున సముద్రుండు తుంగతరంగంబులచే ఘోరాతిభయంకరారావంబుచేసిన పరస్పరపరిహాస్య సంభాషణంబులు వినరామి కసి శ్రీరాముండతీవ్రక్రోధాగ్ని తీక్ష్ణదృష్టిచే నాజలనిధిం జూచుటయు సముద్రుండు భాగంబులోనంగ గ్రుంగి నిశ్శబ్దుండయ్యె నిప్పటికి నక్కడ సముద్రంబు నిశ్చలంబయియుండు. నేకాంతంబున నుండుటచే నేకాంత రామనాథుని ప్రసిద్ధమైనది యీ యమృతవాపి యను తీర్థంబున స్నానంబున చేసిన నెట్టి జ్ఞానవిహీనులయిన యమృతత్వంబు నొందుదురు.

తదుక్తంసేతుమాహాత్మ్యే॥ శ్లో॥ ద్వైతాదిజ్ఞానవిహీనాపి నావిరక్తి శూన్యాశ్చ సమాధిహీనాః యోగాద్యనుష్ఠాన వివర్జితాశ్చ। స్నాత్వా త్రయాస్యం త్వమృతం ద్విజేంద్రాః॥ ఇతి॥

వింటిరా మునిశ్రేష్ఠులారా మహోత్తమంబగుతీర్థంబు మరియొక్క-
డబయలుదేరి గంధమాదనపర్వతంబునుండు బ్రహ్మకుండంబునకు బోవ
లయు. ఓమునులారా మహేంద్రనాగనగరంబగు బ్రహ్మతీర్థంబిది దీని



బ్రహ్మకుండ మాహాత్మ్యము.

దర్శనంబున ననేకబ్రహ్మహత్యాదిసకలపాపపరిహారంబు గలుగు నాబ్రహ్మ
కుండంబులోనున్న భస్మంబుధరించినవారు బ్రహ్మవిష్ణుమహేశ్వరుల ననుస
రింతురు. బ్రహ్మకుండ దర్శనంబుసేయ శక్తజాలని వారగా బ్రహ్మకుండ
భస్మంబెవ్వరైన కించిన్మాత్రంబు దెచ్చియిచ్చిన నాభస్మంబు దామకొని
మరియొక భస్మంబులో గలిపి ధరింపుచున్నను వారు భాగ్యవంతులగు
దురు. పవిత్రులగుదురు యోగ్యులగుదురు బ్రహ్మయజ్ఞంబుజేసిన స్థలం
బిది మహాదేవునివరంబుచే మహోన్నతంబగు తీర్థంబయ్యెనని చెప్పెను.

ఓసూతా యాతీర్థంబునకు బ్రహ్మకుండంబని పేరెట్లుగలిగెనక్కడ
భస్మంబుపుట్టుటకేమి హేతువని యడిగిన మునులారా యిది బహుచిత్రం

బయినకథ యొకానొక సమయంబున బ్రహ్మకు విష్ణువునకు గొప్ప కల
హంబయినదేమనగా లోకకర్తను నేనేగాని నాకుమించిన వారు లేరని
చతుర్ముఖుండు బలికిన జగత్కర్తను నేనుగాని నీవుగాదని విష్ణుదేవుండని
యె నివిధంబున నన్యోన్యకలహంబధికంబయి అహంపూర్వ మహాపూ
ర్వంబని దరిలేక కలహంబుసేయుచు నేయుచుండ నాయిద్దరి మధ్యసంతా
గ్ని సమప్రభంబగు నొకలింగంబు మహిర్వ్యోమమ్ముట్టి నిలిచిన బ్రహ్మవిష్ణ్వాదులా
దులాశ్చర్యంబునొంది యీలింగంబున కాద్యంతంబులు గన్నవారు లోక
కర్తలనిపించుకొందురని దేవబృందంబు నిశ్చయించెను.

అంత చతుర్ముఖుండు పంతంబుగనివత్తు శివాదిగికుట కేగుమని
విష్ణువుంశోసనిన రమావల్లభుండు సమ్మతించి వరాహరూపంబుదాల్చి పా
తాళంబునకుపోయివచ్చి శివునిమొగటనిలిచె బ్రహ్మహంస స్వరూపుడై
యాకాశంబునకుపోయివచ్చి మహాదేవునెదుట నిలిచి నాయుద్దేశనిగాంచి
విశ్వేశ్వరుడు బహువత్సరంబులు పోగిటి నాద్యంతంబులు గనివచ్చితిరా యని
యడిగిన విష్ణుదేవుండు లింగంబునంటి రొమ్మట్టమున్నదో నాకుగానరా
లేదని స్పష్టంబుగాజెప్పె బ్రహ్మకైకై జూచిన నేనంతంబును గంటినంచు
నసత్యంబుబలికిన శివుడునవ్వి నీవు మృషావాదివి గావున నీకు భూలో
కంబున పూజలేక పోవునని శాపంబిచ్చె.

అంత చతురాననుడు విష్ణుఁడై యిట్లు మహాప్రభువులయి
నవారు యపరాధంబు క్షమింతురు ఇది ప్రథమాపరాధంబు గావున మ
న్నించి శాపనివృత్తికల్పించుమని ఈక్షించుచు యనేకవిధంబుల వేడుకొను
న్న నీశ్వరుండు ప్రసన్నుడయి పశ్చాత్తాపంబుండదుచున్న విరించిని జూచి
కరుణించి పద్మగర్భా నావాక్యంబు అసత్యంబుగాదైనను నీవిట్టి వ్యసనబ
డుటచే నొక యుపాయంబు జెప్పెద గంధమాదన పర్వతంబునకు జని
యందు యజ్ఞంబులాచరించితివేని యీమిథ్యావాద దోషశాంతి యగు
ను వానిచే పాపంబును బాసి శ్రౌత స్మార్తాది కర్మలయందు బూజక

గ్రాహ్యంబవగుదువు. ప్రతిమార్చనంబు నీకు గలుగ నేరదని స్పష్టంబుగా జెప్పి తదనంతరంబు విష్ణు దేవుం గాంచి తీవ్ర సత్యవాదివి గావున లోకంబులో పూజగలుగు చుండు మనియును గ్రహించిన విష్ణు దేవుండు సంతోషించెను.

అంతట మహాదేవుండంతరితుండయ్యెనని చెప్పిన సూతుం గాంచి యీకథయే పురాణంబులోనున్నదని యడిగిన మునిబ్రహ్మలారా స్కాందపురాణంబులో యీకథ విస్తరింపబడియున్నదని వివరించెను.

శ్లో. సూతః॥ పురా భూమౌ కలహో బ్రహ్మవిష్ణ్వోః పరస్పరం। అహం కర్తా న మత్తోన్యః కర్తా త్రిజగతీతలే।

ఏవమాహాపి బ్రహ్మా బ్రహ్మణా విహితస్తదా। ఏవం వివాద సంరంభే మహాన్ప్రవర్తక పురాతయోః॥

మధ్యే ప్రాదురభూల్లింగం సర్వతేజోమయం సనాతనం। తౌ దృష్ట్వా చ లింగం బ్రహ్మవిష్ణూ పరస్పరం॥

సమయం చక్రతుర్విప్రాః దేవానాం సన్నిధౌ పురా। అనాద్యంతం మహాలింగం యదేతద్దృశ్యతే పురః॥

అనంకాదిత్యసంకాశ మనంతాగ్ని సమప్రభం। ఆద్యం యోస్య లింగస్య యోంతం తమాశు చ పశ్యతి।

అహమూర్ధ్వం గమిష్యామి లింగస్యాంతం గవేషయన్। గమిష్యామూలస్య త్వమధస్తాద్వ్రజ॥

ఇతి తస్య వచః శ్రుత్వా తథేత్యాహ రమాపతిః ఏవం తౌ సమయం కృత్వా సార్గణాయ విసర్గతౌ॥

విష్ణుర్వరాహరూపేణ గతోధస్తాద్గవేషితుం। హంసతాం సారంతి జాసన్నేవ కన్యత్యో వదన్నర్మయూ॥

అథాలోకాన్వితద్వ్యాథో విష్ణుర్వక్షగణాన్బహూన్ ॥ యథాస్థానం సమాగత్య పరిభావేదేన సన్నిహా ॥

శ్రీవిష్ణుః॥ అహంలింగస్యనాద్యాంతౌ నాధిమన్ప్రతిసత్యవాక్ ।ఊర్ధ్వంగవేషయిత్వాద బ్రహ్మాప్యాగచ్ఛదత్రసః । అగ్రేచ వచః ప్రాహ బ్రహ్మణా చతురాననః॥

బ్రహ్మా॥ అహమద్రాక్షమస్యాంత లింగస్యేతి మృషావదత్ । తతోస్యద్వచనఃశ్రుత్వా బ్రహ్మవిష్ణుమహేశ్వరః । మిథ్యావాది నమాంహేనుం పరిహస్యచతురాననం॥

ఈశ్వరః॥ అసత్యంయదవోచస్త్వం చతురాననదుష్పరః । తస్మాత్పూజాంనాప్స్యసిత్వం ఇత్యాబ్రూ ఉమాపతిం॥

అథోద్విగ్నమనా బ్రహ్మప్రార్థయామాస శంకరం। ఏకోపరాధం క్షంతవ్యో స్వామిన్జగదీశ్వరః॥

స్వామిన్మదపరాధత్వం క్షమస్వకరుణాలయ । తతో మహేశ్వరో వాదీ త్వాంత్సాయంశ్చతురాననం॥

ఈశ్వరఉవాచ॥ నమిత్యావచసామహ్యాద్బ్రహ్మన్ వక్ష్యామితే శృణు గచ్ఛత్వంసహసావత్స గంధమాదనపర్వతం।


తత్రకరిష్యసుకృతత్వం మిథ్యాదోషప్రశాంతయే। తతోవిధూతపాపస్త్వం భవిష్యతినసంశయః॥

తేషుశ్రౌతేషుచబ్రహ్మన్ స్మార్తేష్వపిచకర్మసుః పూజాభవిష్యతిస దాన పూజాప్రతిమానుషే। ఇతి

వింటిరా మునులారా స్కాందపురాణంబులో వ్యాసప్రోక్తంబుల గు శ్లోకంబులు వినిపించితి చతుర్ముఖుండు మిథ్యాభాషణంబున పాపగ్రస్తుండయ్యె సత్యవాదంబున రమాకాంతు డనుగ్రహపాత్రుడయ్యెనని చెప్పిన విని

యాశ్చర్యంబునొకటి సూతా ముందువృత్తాంతంబు చెప్పుమని కోరిన ఓ మునులారా యంతట బ్రహ్మయాజ్ఞ గైకొని శివప్రీతికరంబులగు యజ్ఞంబు లెనబది ఎనిమిది వేల సంవత్సరములు గంధమాదన పర్వతంబుమీద యజ్ఞంబుచేసిన శివుండు ప్రత్యక్షంబై మాచతురాననుని యజ్ఞంబుఁ గోరించుటవలన మిథ్యావాదదోషంబు దూరంబయ్యెగాక ప్రాతస్నానకర్మలయందే నీకు పూజసేయుదురు శ్రీగ్రహంబ్రాజ సేతులోకంబులో వారకను.

నీవు యజ్ఞంబులు చేసినందువలన నీకు బ్రహ్మకుండంబని పేరుగలుగునని శివాండంతర్ధానంబునొందె వింటిరా కథావృత్తాంతం విశేషంబున జరిగిన దప్పటినుంచి బ్రహ్మకుండంబని ప్రసిద్ధినొంది మహాపాతక నాశక తీర్థంబని ప్రసిద్ధంబయ్యె మునీంద్రులారా మహాపవిత్రమైన తీర్థంబక్కడ స్నానంబుచేసి హనుమత్కుండంబునకు పోవలయు.




—※ హనుమత్కుండ మాహాత్మ్యము ※—

ఈతీర్థంబు స్వర్గోత్తమంబు మహాపాప నాశనకరంబు పూర్వ కాలంబున ధర్మసుతుండను రాజు నక్కడ బుత్రగామేష్టిజేసిన నూతుమందిబు

త్రులు బుట్టిరని సూతా యాకథా వృత్తాంతంబంతయు వినుపించుమనిన మునులారా ధర్మసకుండను రాజు బహు ధర్మశీలుండు ప్రజాపాలన తత్పరుండు మహా పండితుడతనికి నూరుమంది భార్యలు నందరుమహాయోగ్యులు పతివ్రతాశిరోమణులు భార్యలతోను సంతోషంబున సుఖింపుచుండ నొకటికిసంతానంబు గలుగక చింతింపుచుండ దైవానుగ్రహంబున పెద్దభార్యకు నొక పుత్రుండుగలిగె నా చిన్నవానిని నూరుమంది భార్యలుతమ మనస్ఫూర్తిగా ప్రేమచే పెంచుచుండిరంతట రాజునుబహు సంతోషించుచుండ నొకనాటిరాత్రి యా చిన్నవాండు నురబోవ నొక్క వృశ్చికంబు కాలిపై గరచిన వాడు తాపంబునొంది నదిజూచి నూరుమంది భార్యలు చాల దాసిజనంబులు నేడ్చిరి.

ఆధ్వని కొలువుకూటంబునకు వినంబడ నారాజు నొకదూతనుబంపి వృత్తాంతంబుచెప్పించుకొని తానుబోయి విషవైద్యుల కనేక ధనంబులిచ్చి మంత్రౌషధంబులచే శాంతి బొందించి సంతోషించి బ్రాహ్మణులకు దీనులకు కొల్లగా ధనాంబరాభరణంబు లిచ్చి బ్రాహ్మణోత్తముల పిలిచి యొక్కకొడుకు కొడుకుగా డొకకన్ను కన్నుగాదని లోకవాడుక వింటిరి గదా. నాకు నూరుమందిభార్యలు భార్యకొక సుతుండు గలుగునట్లు యజ్ఞంబుజేయించుమనిగోరిన వారు గంధమాదన పర్వతంబుమీద హనుమంతుండుండంబడియున్నది లోకోపకారంబుకొరకు హనుమంతుండు నిర్మించెనని జెప్పిన సంతోషించి హనుమత్కుండసమీపంబున పుత్రకామేష్టి చేసె. బ్రాహ్మణోత్తములు నూరుగురు భార్యలకు పాయసంబు పంచియిచ్చిన నందరి కొక్కొక్క తనయుండుద్భవించి సుఖంబుండిరి. ఆరాజు నందరు తనయులలాలనంబుసేయుచు బహుకాలంబుజీవించి తన పెద్దకొమరుండగు సుచంద్రునికి రాజ్యభారంబిచ్చి తపోవనంబునకేగి కొన్ని దినంబులను శివలోకంబుచేరె. మునీంద్రులారా యది మహోన్నతతీర్థంబచ్చట స్నానాది క్రియలుజరిగించి రుద్రదర్శనంబుచేసి యగస్త్యతీర్థంబునకు బోవలయు.



—*అగస్త్యతీర్థ మాహాత్మ్యము.*—

ఈతీర్థంబు మహిమాన్వితంబగు తీర్థంబని సూతా యతీశ్వర ప్రభావంబుమాకు కృపచేసి చెప్పవే యనిన మునులకు సూతుండు పూర్వకాలంబున మేరుమందరపర్వతంబులతో వింధ్యపర్వతంబు కలహించుకొని వానికంటె పొడవుగావలె నని యెదిగిన సూర్యచంద్ర గతులు కష్టంబుగ దేవేంద్రాది దేవతలు కైలాసంబునకుఁబోయి వింధ్యాద్రి గర్వంబులు సర్వంబు నివేదించిన సర్వజ్ఞుండాలించి యగస్త్యునిం బిలిచి నీవేగి లోకోపకారంబుకై వింధ్యాద్రి పనిచక్కఁజేయుమని యాజ్ఞయిచ్చిన మహాదేవా పార్వతీవివాహ సంభాషణార్థంబు వసిష్ఠులేగియున్నారు వివాహంబు సన్నిహితంబయియున్నది.

పార్వతీ కల్యాణోత్సవ విశేషంబు నాకన్నులఁజూడ వేడ్కగలుగు దేవరవారు సెలవొసంగుటఁజూచి పోవుదునని మహావినయంబుతో వేఁడిన

కుంభసంభవా నీయంతరంగంబునాకుదెలుసు నీకోర్కెగలది పెరికొనుకు వెల్లికూతును వేషంబులతో పార్వతీ సహితుండనయి వేదారణ్యంబులో నీకుసన్నిధించెద నమ్ముము నమ్ముము మని యగస్త్యునోదార్చి పంపించెను

తదుక్తం స్కాందే॥ శ్లో॥ అగస్త్యః। ఉద్వాహం వేషనేదేవ న ద్రక్ష్యామి కథంవిభో। ఇతిబ్రువాణే తస్మిన్ భూయః పునః కుంభజః మబ్రవీత్॥

శ్రీశివః॥ కుంభజోద్వాహం వేషంతే పార్వత్యాసహితః స్వయం। వేదారణ్యమహాపుణ్యే దర్శయిష్యామ్యసంశయః। త్వద్విశ్రాంతి వింధ్యాద్రింనిగృహీతుం మునిశ్వేదతి।

ఇవ్విధంబున భగవంతుండైన శివుండు సమాధానంబు జెప్పినగస్త్యుండంపిన వింధ్యాద్రినుంచి దక్షిణదేశంబులెల్ల సంచరించి గంధమాదనపర్వతంబునకుబోయి నచ్చట స్వభావంబులో విలసిల్లు కోటితీర్థంబు నిర్మించె నని ఈశ్వరానుగ్రహంబున బహుపుణ్యాకరంబును మహాపాప నాశకరంబగు తీర్థంబు యొక్క నామధేయంబులో ననేకులు కృతార్థులైరియనుచు జెప్పిన సూతా యాప్రభావంబు సంపూర్ణంబుగా దెలుపు మని మునులడిగిన.

మునులారా నేనంతయు వర్ణింతునొక్క కథజెప్పెద వినుండు పూర్వకాలంబున దీర్ఘనామంబునుడను నొకమునీంద్రునకొక శివంతుడను నొక పుత్రుండు గలిగి బహుబుద్ధివంతుడై శాంతస్వభావుండయిన నబ్బాలుని కుపనయనాది సంస్కారంబులు నిర్వర్తించిన బ్రహ్మచర్యవ్రతంబునందుండి విద్యార్థియై యుపకుంచినమహాసమీహంబున నాల్గు వేదంబులు నానాశాస్త్రంబులు సార్థంబుగా జదివి సకలపురాణోపనిషత్తుంబును జదివి యరువదివర్షంబులు గురునింట నివసించి సకల విద్యావి

చక్షుష్కుడయి గురువగు నుదంకునకు సాష్టాంగ దండ ప్రణామంబుగా వించి స్వగృహంబునకుబోవ నుద్యోగించిన నుదంకుండు సంతోషించి యతనిభావంబు గ్రహించి కక్షీవంతుని యనుగ్రహించి నీవునేతు మూలంబగు గంధమాదనంబునకుబోయి యచ్చటనగస్త్యకుండంబు గలదు మహాపుణ్యాకరంబు భుక్తిముక్తిప్రదంబు మనోభీష్టప్రదంబచ్చట మహానిష్ఠతో మూడుసంవత్సరంబులు పంచాక్షరీమంత్రంబు జపంబు సేయుము నీతపస్సుఫలించి నాలుగోసంవత్సరంబు ప్రవేశించు ప్రథమ దినప్రాతఃకాలంబున మహాకాయంబును చతుర్దంతంబులు సర్వాంగ పాండురంబు నగు మహేభాన్నతెగడంబుద్భవిల్లు.

అగజారోహణంబుగావించి నృపయుడనే రాజర్షిపట్టణంబునకు బోయి మున్న జూచియతడు ప్రత్యుత్థానాభివందనంబులు జరిగించిమన్నించియతనికన్యకను నీకిచ్చి వివాహంబు చేయునంతవలన నీకు బహుశుభంబులొనగూడునని యుపదేశించిన సంతోషించి పాదాభివందనంబులు గావించి గంధమాదన పర్వతంబునకుబోయి తీర్థదిగ్గున వాదనంబులుగా వించి స్నానసంధ్యాద్యనుష్ఠానంబులు నివర్తించి యాదినంబు క్షేత్రోపవాసంబుచేసి మరునాడు సూర్యోదయకాలంబున యథాకృత్యంబులుజరిపిపారణముచేసి యప్పిధంబున చేయ వర్షత్రయము గడుపయు తృతీయసంవత్సరాంతి దినంబున సాయం సంధ్యా వందనం బొనరించి సుఖనిద్రజెందియుండ నారాత్రిప్రహర త్రయ సమయంబున మహా కలకలధ్వని వినంబడెను.

అది కక్షీవంతుడు లేచి చూచిన నాసమయంబున పైనపశ్చింబు న స్వప్నయంబునకునూరాయు [illegible] గంధకసు [illegible] ద్వైనంతట కక్షీవంతుండు దంతిభావనావ కాంబోదిత్ర్యైంబుల దీర్చియు నగాపాసము సంకల్పపూర్వకంబుగాచేసి సంధ్యావందన దేవర్షిపితృతర్పణాదులు యథాశాస్త్రంబుగా జరగించి పంచాక్షరీ జపంబు సేయుచుండు

నంతలోనగస్త్యతీర్థంబులోనుంచి చతుర్దంతంబులు గలదియు కైలాసపర్వతంబు వంటిమహాకాయంబుగలదియు పండువెన్నెలభంగి ధవళశరీరంబు గలమహాగజంబొకటి నిర్గమించిన యుదంకుండిచ్చిన వరంబు ప్రత్యక్షంబయ్యెనని సంతోషించెరు.

పిమ్మట గజసమీపంబునకుబోయి నిలిచి తన గురువును వరప్రదాతయునగు నుదంకునిదలచుకొని నమస్కరించి యగస్త్యతీర్థంబునకు సాష్టాంగ ప్రణామంబాచరించి మాటిమాటికి తీర్థస్తవము చేయుచు కక్షీవంతుడు గజారోహణంబుచేసి స్వనయుడను రాజు పట్టణంబునకుబోవ నుద్యుక్తుండై యున్న వేటమార్గంబునకై వచ్చియున్న స్వనయుండు చతుర్దంతగజారూఢుండగు కక్షీవంతునిజూచి పూర్వకాలంబున నారదమహాముని తనకుజెప్పినమాటలు దలచుకొని తన పుత్రికచేసుకున్న ప్రతిజ్ఞచెల్లెనని మహాసంతోషభరితుండై ధవళగజారూఢుండగు కక్షీవంతుని సమ్ముఖంబునకుబోయి హే బ్రాహ్మణోత్తమా నీవెవరికుమారుండవు నీనామధేయంబెద్ది నీవెవరికి శిష్యుండవు యీగజంబెక్కి యెక్కడికి బోదలచితివని స్వనయుండను రాజడిగెను.

తదనంతరము దీర్ఘతమస్సుయొక్క కుమారుడ కక్షీవంతుడని నా పేరు స్వనయుడనే రాజపట్టణంబునకుబోయి యారాజకుమార్తెను మనోరమయను కన్యకను వివాహంబుగ నిచ్చగలిగి పోవుచున్నానని కక్షీవంతుండు జెప్పిన స్వనయుండు సంతోషించి కృతార్థోహం కృతార్థోహమనుచు వచించుచు హే పండితపుత్రా నీవు పోదలచిన స్వనయుండను నేనే మనోరమయను కన్యక నాదుహితయె బాల్యకాలంబునుంచి నారదవాక్యంబులనమ్మి [illegible] ధ్యానంబొనరుచుట యదృష్టంబేకదా [illegible]పట్టణంబులో నాయెద్ద యున్నది. మీరు విచ్చేసి వివాహంబుగావలయునని కోరెను.

అంతకాయన వోరాజోత్తమా నాగురువాజ్ఞప్రకారంబు నను కూడె సంతోషించితిగాన వేదాంతశ్వాంబులో మా తల్లిదండ్రులున్నారు వారికడకొకవిప్రునంపి వారిని దోడ్తెచ్చి నాగువివాహం బొనరింపుమనిన రాజుసంతోషించి సుదర్శనుడును బ్రాహ్మణోత్తముని సమస్తసైన్యంబులతోడనిచ్చి వేదాంతశ్వాంబునకు బోలంచిన నాతడు తానువచ్చిన వృత్తాంతంబంతయు వినిపించిన ధ్రువసంధియు సంతోషించి సుదర్శనునకొసనార్ఘ్యపాద్యాద్యుపచారంబులు సలిపి యశోభ్యనంతముకు నెల్లప్రశస్తులైనపిమ్మట భోజనంబులొనరించి వాహనారూఢులై సమస్తసైన్యంబులు తోడరాగ సుదర్శన సహితులై యారుదినంబుల కగస్త్యతీర సమీపంబునకే తెంచిరి.

అంతట తండ్రినిజూచి క[illegible]సంతసుంచు పాదాక్రాంతుడగు [illegible] గాఢించిన దీవించి యాలింగనంబుచేసుకొని మూర్ధ్ని ఘ్రాణంబుచేసి సంతోషించుచున్న నెడ సుదర్శనుడు పెద్దలచే [illegible] [illegible]చున్నట్లు విని స్వయంవరమునకై ధ్రువసంధి [illegible] [illegible] కౌగిలించుము. కొని యయోధ్యకు [illegible] బయలుదేరుచున్న సమయంబులో కన్యకాశాల [illegible] [illegible] విప్పించిన సమస్తజనులు ప్రతిస్థానంబులు [illegible] [illegible] గుఱ్ఱపు దాంబులపై బడి గోత్రనామోచ్చారణంబు [illegible] యాశీర్వదించి గృచ్ఛియెత్తి మహాప్రయాణంబు [illegible] సిద్ధమాయనాయన కుశలంబున [illegible] వచ్చియుండెనని సమస్తా[illegible] [illegible] సాగాపించు ప్రర్శమహాత్సవంబుచేసి యయోధ్యాపంశల ప్రజలందరంగ పెద్దలు యందరు గూర్చు[illegible].


ఇప్పుడు సభయందువచ్చి వారెల్లరికి నమస్కారంబులు గావించి కుశలంబడిగి తనకన్యను కదివంతునకిచ్చి నిశ్చయించి మాటయొసగించి

ననుసరించుచు సంతోషించి తనవాక్యము సిద్ధించెనని యానందించి వివాహప్రశంస ప్రసంగంబు జరిగించి రాజోత్తమా కక్షీవంతుని నీ నగరంబునకు దోడ్కొనిపోయి వివాహంబు చేయుటకంటె నీయగస్త్యతీర్థ సన్నిధిని నీ వాయువకునకు వివాహంబు చేసితివేని యుభయపక్షంబులవారలకు సర్వోత్తమంబు గాన నీకన్యను నిచ్చుటకు నొడంబడుమని చెప్పిన పెద్దలవాక్యంబు ముదాంగీకరించి సమస్తసైన్యంబులబంపి తనకుటుంబంబును మధురాపట్టణంబునుండి రప్పించి శుభముహూర్తంబున కన్యాదానంబుచేసి కక్షీవంతునికి మనోరమను పాణిగ్రహణంబుచేయించి చతుర్దంతగజంబుపై కూర్చుండబెట్టి వూరేగించి వివాహశోభనంబు గావించి బ్రాహ్మణోత్తములకు కన్యాదానంబులగు ధనంబులు ననేకంబులగు రత్నకంబళంబులు దుకూల వస్త్రాభరణంబులు యథేచ్ఛగా కొల్లబెట్టి అల్లునకు బిడ్డకు కట్నంబులొసంగి ధవళగజంబుపై గూర్చుండబెట్టి వేనాటిరాజ్యంబునకు శుభంబు గదలించె.

ఈయగస్త్యతీర్థప్రభావంబున సుదర్శనుని వరంబు సఫలంబయ్యె మనోరమ ప్రతిజ్ఞ చెల్లె సకలజనంబులకు సంతోషంబయ్యె వింటిరా యగస్త్యతీర్థంబు మహాత్మ్యంబు.

అంత కక్షీవంతుండు ప్రియుడగు సుదామనామకునంపుము చిరకాలంబు సుఖంబుండి యంత్యకాలంబున యగస్త్యతీర్థంబునం గృతస్నానుండై నిజసైన్యంబులతోడ పురంబునకుంజని సుఖంబుండెను మునిసత్తములారా యిట్టి యగస్త్యతీర్థస్నానప్రభావంబును కీర్తించుటం సర్వదుర్లభంబగు రాజకన్యకా పరిణయంబు గావించె నీయితిహాసంబు వేదార్థంబును పుణ్యప్రదంబును యశస్సౌభాగ్యకారియునై వెలయుచుండు.

అక్కడ స్నానంబు గావించి తదుపరి రామకుండంబునకు బోవలయును.



—* రామకుండ మాహాత్మ్యము. *—

మునులారా రామతీర్థంబువంటి మహాతీర్థంబు లోకతీర్థంబులందు లేదు సూడీ రామతీర్థంబు సన్నిధి నొక ప్రస్థంబు దానంబుచేసిన కోటి గుణితఫలంబు నొసగును. అగస్త్యమహాముని శిష్యుండగుసుతీక్ష్ణుండను మహాముని రామకుండంబు సన్నిధిని శ్రీరామమంత్రంబును ప్రతిదినం బును పంచసహస్రంబులు జపంబుచేయుచు భిక్షాన్నమైన నియత బ్రహ్మచర్యుం డయి బహుకాలంబు తపంబుచేసి సీతాసమేతుండగు శ్రీరామచంద్రుని మనోధారణచే ధ్యానంబు చేసి యనుగ్రహించి ప్రత్యక్షం బయిన యంత స్సంతు శ్రీరామచంద్రుల స్తుతించెను.

తమ స్తోత్రమహాత్మ్యే ॥ శ్లో॥ సుతీక్ష్ణః నమస్తే జానకీనాథ
నమస్తే హనుమత్ప్రియ । నమస్తే కౌశికమఖయాగరక్షణ దీక్షిత
కౌసల్యేయాయ విశ్వామిత్రప్రియాయచ । ఇతి

ఇవ్విధంబున ననేకవిధంబుల గొప్పగా స్తోత్రంబు గావించుచు నీప్రకారంబున ప్రతిదినంబును జపంబుసేయుచు బహుదినంబులు గడచిన రామచంద్రునికటాక్షంబున నేన ద్వైతజ్ఞానంబును ప్రత్యగాత్మైకలక్షణాంబును త్రయీమార్గవిచారంబున ననేకవిద్యాప్రసంగసత్వంబును పరకాయప్రవేశంబును వియద్గమనవిహారంబును సర్వకళానిపుణత్వంబును బ్రహ్మవిష్ణుమహేశ్వరాది లోకంబులకు బోకడ రాకడయు పిపీలికాది సమస్తజంతు భాషాపరిజ్ఞానంబును యింద్రియాగమ్య వస్తుదర్శనంబును మొదలగు విశేషంబు లెన్నియో సమహాత్మ్యంబులం బొందెను.

ఓమునీశ్వరులారా శ్రీరామచంద్రుని మాహాత్మ్యంబులం జాలవిని జెప్పి నటియు నాత్రినంబున శ్రీరామచంద్రుండు స్థాపించిన లింగంబు మహాపాతక నాశకంబు భుక్తిముక్తిప్రదంబు నాలింగంబునకు నభిషేక పూజలొనర్చినవారికిసకలయిష్టార్థసిద్ధియగును. మరియొక్క విశేషంబు జెప్పెద వినుండు కురుపాండవ యుద్ధంబులో భీష్ముండు చెడ్డ పిదప ద్రోణాచార్యులనునాథుసైన్యాధిపత్యాభిషేకంబుగావించిన కారణంబున దుర్యోధనుని భక్తికి సంతోషించి ధనుర్వేదాచార్యుడు యుద్ధంబున సకల దైవికంబుల నెరుగలుగుచు నప్రతిహతశౌర్యంబు ... మహాస్త్రంబుల ... మంత్రాలోచనంబు సేయుచు ద్రోణాచార్యుండు ప్రతిదినంబును పాండవబలంబుల నెందనుల సదస్సు దై యుండె,

అంతట పాండవాగ్రజుడు భీమునకిద్రోణాచార్యులను యుద్ధంబగుచుండ భీముండద్రోణాచార్యునితోడ ధనుర్వేదాచార్యా లోకంబులో బ్రాహ్మణధర్మంబులగు వేదాధ్యయనంబు శ్రౌతస్మార్తనిత్యానుష్ఠానం బది యనియు విడాదు బ్రాహ్మణధర్మంబువిడచి శస్త్రాస్త్రధారణంబుజేసి బహుజనంబుల హింసించుచు కళత్రపుత్రసంరక్షణకొరకే గదా వ్యాధునివలె బహుమృగంబులజంపిదారాపుత్రాదుల పోషించినవిధంబు నడుచుటయు క్రమంబుగా నె ననునీకుమారుడగు యశ్వత్థామ యుద్ధంబులో మృతుడయ్యె నింక యుద్ధంబు జేసి

యెవ్వరిని బ్రతికించుకొరకు గావున శౌర్యంబు మాని బ్రాహ్మణ ధర్మంబుస్వీకరింపుమన్న నుయశ్వత్థామ మృతిబొందెననిన మనోవైకల్యంబు నొంది యాలోచించి నీమాటనాకు సత్యంబని తోచదు. ధర్మసుతుండగు యుధిష్ఠిరుండు సత్యవాక్యపరిపాలకుండుగావున నతండునాయెదట సత్యంబని వచించెనేని నమ్మెదు యుద్ధసాధనంబులు విడుతునని వచించె.

అటుపిమ్మట నారదుకృష్ణునితో జెప్పిన విచారించి కృష్ణునిందో డ్కొని ధర్మరాజుపాలికింబోయి యీకథవృత్తాంతంబంతయు నారాజునకు వినిపించి నీవీమాట ద్రోణాచార్యునెదుట బలికితివేని యతడు నస్త్రసన్యాసంబుజేసునప్పుడు మనకు జయంబునకు తోవదొరుకునని బహువిధంబులు జెప్పినధర్మరాజు వినకున్న శ్రీవిష్ణుండంతట రాజానీవీకార్యంబుజేసిన దోషంబులేదు ప్రాణసంరక్షణకై యసత్యంబున దోషంబురాదని పురాణంబులు ధర్మశాస్త్రంబులు జెప్పుచున్నవనియనేక విధంబుల నొప్పించిమెప్పించి మరియొకయుపాయంబుగల దశ్వత్థామయనుగజంబు భీమునిచే మృతినొందినమాట సత్యంబుగదా యిదేతీరున నీవుబలికినదానియుపాయంబుమే మొరగుర్తమని శ్రీకృష్ణమూర్తి నయంబున భయంబున వినయంబున నుపాయంబున పొందుపరుపనెట్టకేలకు కృష్ణునిమాట మించజాలక నొప్పుకొనియెను.

తర్వాత పదుగురు గుమిగూడుకొని ద్రోణాచార్యునెదటికిబోయి నిలిచి ధర్మరాజు ముఖవచనంబున ఈదినంబున భీమునిచే యశ్వత్థామ యనువరకు స్ఫుటంబుగాబలికెగజంబు॥ యనుశబ్దంబు। మెల్లనగాబలికె॥ నంతలో భేరీప్రణవాదులు వాయించిరి॥ చచ్చెననుశబ్దంబు ॥ దృఢంబుగా బలికె॥ నామాటవిని ద్రోణాచార్యుండు ధర్మరాజసత్యంబు బలకడని నమ్మి ధనుర్బాణంబులువిడిచి యస్త్రసన్యాసంబు గయికొని విరక్తుండై మరణాయత్తచిత్తుండై గాఢసమాధిచేత హఠయోగంబుచే ప్రాణత్యాగంబుజేసె.


అంతట ధృష్టద్యుమ్నుండు రథంబుపైకురికి ద్రోణాచార్యుని కేశంబులచేత నమర్చుకొని ఖడ్గంబున శిరంబు ఖండించె నగ్గజాననుండు దలంచి రంతట యశ్వత్థామ యీసమాచారంబువిని కోపోద్రిక్తుండై కొన్ని ప్రతిజ్ఞలం జేసె. తదనంతరయుద్ధంబంతయు జాతంబై ధర్మరాజునకు ధౌమ్యాదులు శుభముహూర్తంబున పట్టాభిషేకంబు జేయుటకై సంకల్పంబు జేసిన నాకాశంబున యోధర్మరాజా నీనసత్యవాక్యంబువలన ద్రోహాపహారూపంబయిన ద్రోణవధోపాయంబు గావించితి గావున నీకువలన నసత్యదోషంబును గురుద్రోహము నీమాట నమ్మినావని నిరసించినదానిచే విశ్వాసఘాతుకంబును బ్రహ్మహత్యయు నిన్ను బొందగూడి యున్నవి. గావున నీపాపములు బాపుకొనునంతనుక పట్టాభిషేకంబున కర్హుండవుగావని లోకంబునకు నాకాశంబున మ్రోగెను.

ఆమాటలను ధర్మరాజు లజ్జాభయంబుల చిత్తుడై ధౌమ్యాదిఋషులందరు శ్రీకృష్ణమూర్తితో యాలోచించుచు చింతించుచున్న సమయమున వేదవ్యాసు డచ్చటికి విచ్చేయ సభాసదులందరు ప్రత్యుత్థానముజేసిరి. యుధిష్ఠిరు డనుజసహితుడై యెదురేగి పాదాక్రాంతుడై తోడ్కొనివచ్చి మణిమయపీఠంబుపై కూర్చుండబెట్టి వివిధోపచారంబులు జరిపి యంజలిబద్ధుడయినిలిచి యోమహాత్మా గురుశకర వంశవిధంబున బలికిన దీనికేమిసాధనంబు మీకంటె ప్రాపకులు మాకెవ్వరు లేరుగదా యస్మద్రక్షణోపాయంబు విచారించి రక్షింపు రక్షింపుమనుచు బ్రార్థించెను.

అందుకు వేదవ్యాసుడాలోచించి రాజోత్తమా వెరువ కొక యుపాయంబు జెప్పెద సేతుమూలంబున గంధమాదన క్షేత్రంబుమీద రామకుండంబుగలదు. అది మహాపాతకుల పావనులజేసినది నీవు చింతించకచ్చటికేగి యాతీర్థంబులో యథాశాస్త్రంబుగా స్నానంబుజేయుము నీపాపంబులన్నియు భస్మంబగునని చెప్పిన సంతోషించి తమ్ములుదానును ద్రౌపది తల్లియును ధౌమ్యుంతోడ రాగబయలుదేరి గంధమాదన పర్వతంబునకుపోయి రామకుండంబులో యథా సంకల్పవిధిగా స్నా

నంబుజేసి క్షేత్రోపవాసంబుజేసి ప[illegible] విధానంబుగా శ్రాద్ధంబు జరిగించి విత్త శాఠ్యంబు లేకుండ దానంబులు కనాథ కృపణులకు వస్త్రంబులు లన్నంబులుబెట్టించి యొక్కమాసంబు నియతాహారుండై యక్కడనుండి సత్కథాశ్రవణంబు సేయుచుండెను.

అంతట నొకదినంబున నశరీరవాణి ధర్మనందనా నీవు పవిత్రుడ వయితివి రాజపూజ్యుండవైతివి నీవు హస్తినాపురంబునకుబోయి మంత్రి సామంత పురోహితాదులు గొలువ పట్టాభిషిక్తుండవై యథాసుఖంబున రాజ్యపరిపాలనసేయుమని వినబడ్డ ధౌమ్యాది మహామునులు సంతోషించిరి ధర్మరాజు శ్రీరామప్రతిష్ఠితంబగు లింగమునకు అభిషేక పూజాదులు జరిగించి యనేకదానంబులు కొల్లబెట్టి తమ్ములు తానును హస్తినాపురంబునకు వచ్చి యథాశాస్త్రంబుగా పట్టాభిషిక్తుడయ్యె. మునివరులారా రామతీర్థమాహాత్మ్యం బద్భుతంబు వింటిరిగదా యాతీర్థంబునకుపోవ నశక్తులగు వారీయధ్యాయంబు జదివిన వినిన కైలాసవాసులగుదురని చెప్పి యాతీర్థంబులో స్నానంబుజేసి లక్ష్మణతీర్థమునకు పోవలయు.

లక్ష్మణతీర్థమాహాత్మ్యము.

ఈతీర్థంబు మహోత్తమమైనది మహాపాతకనాశకరంబై

నది బలరామునకు బ్రాహ్మహత్యా నివృత్తిగాంచిన తీర్థంబని సూతా బలరామునకు బ్రహ్మహత్య యెట్లు సంభవించె నావృత్తాంతంబు విను పింపుమనిన మునులారా కురుపాండవులకు యుద్ధసన్నద్ధంబైన సమయం బున బలభద్రుం డొకరిపక్షంబున బొందక మధ్యస్థుండయి యాఘోర కార్యంబు కన్నుల జూడజాలక యాత్రాఫలంబున బయలుదేరి ప్రభాస తీర్థంబునకు జేరెను.

అచ్చట దేవర్షి పితృగణంబులకు తృప్తిగావించి యాదనంతరమున సరస్వతి పృథూదక బ్రహ్మతీర్థంబులు మొదలగు తీర్థంబుల యాత్రలు సలిపి నైమిశారణ్యమునకు పోయి దీర్ఘసత్రంబుగావించుచున్న మునీం ద్రులందరు ప్రత్యుద్ధానాభి వందనంబులు స్తోత్రంబులు సేయుచు బహు మానించిన సంతోషించియున్న తాసనంబుపై గూర్చుండి యున్నతగ్రీ వుడై లేవకున్న సూతునింజూచి మహాక్రోధంబుతో కర్మాపిండ్యమును లోమజుడగు నీసూతుడు నేనువచ్చిన లేవక మహాగర్వంబుతో నున్న వాడు వీడు మునులకన్న యెక్కువకాదుగదాయని క్రోధతామ్రాక్షు డై చేతిలోనున్న కుశాగ్రంబుతో మొత్తిన శిరంబుభిన్నంబై సూతుడు మృతుడయ్యె.

అంతట మునీంద్రులాద హాహాకారంబులు సేయుచు బలరామా నీవుసాక్షాచ్ఛేషాంశా సంభూతుడవు మహాత్ముని వ్వీఘః ఘోరాకా రంబుజేసితివిగాన బ్రహ్మహత్యా వరీతుడవై తివిదీనికి ప్రాయశ్చిత్తంబుసే కవశ్యంబని నిర్ణయించిన బలభద్రుండు చింతాక్రాంతుడై భూసురేంద్రు లారా దీనినిష్కృతి మీరేవివరించి చెప్పదగుదురని ప్రార్థించిన బలరా మానీప్రభావంబులజూడ మృత్యుంజయ పరాక్రముడవుగాన నితని పున ర్జీవితునిం గావింపుము నీబ్రహ్మహత్యమానుసనిన సంకల్పంబున నామా యాబలంబున బ్రతికింతుననని పునర్జీవితుని గావించె.

అప్పుడు మునీంద్రులు సంతసించిరి మునులకై జూచిబలరాముడు మరిమీకోరికేమనియడిగిన బలభద్రా మేముసలితంబుయజ్ఞంబులు గావిం

పుచుండ నిల్వలుండను రాక్షసపుత్రుండు వల్కలుఁడనువాఁడు పర్వకాలం
బుల హోమసమయంబులయందు పురీషరక్తమద్యంబులు గురిపించుచు యజ్ఞ
ంబులు పాడుసేయుచున్నాఁ డాతఁడెవ్వరికి జేయుటకుగాని బాధ దీర్చితివని మే
ముసుఖింతుము పానోత్కృష్టచిత్తు గలుగునని ప్రార్థించిరి. సర్వకాలము కుమా
రుఁడంత నక్కడనివసించి యొకనాఁడు పర్వసమయంబున బ్రాహ్మణోత్తములు
హోమము సేయుచున్న సమయంబున నాకాశమున నల్లపర్వతంబుభంగి
మహాకాయుండును కరాళదంష్ట్రుండును పింగశ్మశ్రుకారుఁడును రక్తాక్షుండు
నూర్ధ్వకేశుఁడునై వచ్చి యజ్ఞాగారంబుల నపవిత్రంబులు సేయుచుండెను.
అదిజూచి ముసలహలంబుల దలంచి సన్నిహితంబులగుటయు ముసలంబుచే
నొకపెట్టుపెట్టిన భగ్నశిరస్కుండై నేలంగూలి ప్రాణంబులువిడిచె మునులత్యా
నందంబు నొందిరి. తదనంతరంబు బలరాముండు మునీంద్రులారా నాకెయ్యది
కర్తవ్యంబు జెప్పుఁడని రామా నీవింక నెయ్యదికర్తవ్యంబని యడిగి
తివి గాన నొకసంవత్సరంబు సకలతీర్థయాత్రానుష్ఠానంబుఁ జరిగించితివేని లో
కంబులకుపకారంబగు సంతోషంబు నిశ్శేషంబగునని సంతోషించి కృష్ణా
గ్రజుండు సర్వతీర్థంబులు గ్రుంకులాడి నిజ పురంబునకు బోవుచుండెను.

అంతట నానైమిశవాసులు రోమహర్షణవధయాత్రాపూర్తి
కానేమి బ్రహ్మహత్యానిశ్శేషంబుగాలేదని దైవికధ్వని వినవచ్చిన చిం
తాక్రాంతుఁడై మరలి నైమిశారణ్యంబునకుఁ బోయి మునీంద్రులకా స
మాచారము వినిపించిన బలరామునకు నఘహరసర్వతీర్థంబున మహాం
శావిర్భూతుండగు లక్ష్మణస్వామిచే నిర్మింపబడిన తీర్థంబులో స్నానంబొన
రించితివేని యాత్రాసంపూర్తిగలిగి దోషంబు నిశ్శేషంబగునని జెప్పినబ
లరాముండు తత్క్షణంబున లక్ష్మణతీర్థంబునకుఁబోయి స్నానంబు జేసిన
నాకాశవాణి బలభద్రా కృతార్థుఁడవైతివని సెప్పుచుండుచు నామాట విన వ
చ్చిన సంతోషించి ద్వారకానగరంబునకు బోయెను.

కావున లక్ష్మణతీర్థమాహాత్మ్యవిశిష్టదక్కడ స్నానమాచరిం
చిజటాతీర్థంబునకు బోవలయును.

జటాతీర్థమాహాత్మ్యము.


అది మహామాత్మ్యమతీర్థంబజ్ఞాననాశన సాధనంబవిద్యానాశనకారి బుద్ధిశుద్ధిప్రదంబు భుక్తిముక్తిప్రదంబు మనశ్శుద్ధిని గోరినవారు మహాదుర్ఘటంబులగు వేదాంతశాస్త్రంబులు జదివి తర్కములుజేసి క్రియాపర్యవసానంబు నొందజాలరు జటాతీర్థంబునందు స్నానమాత్రంబుననే పరిశుద్ధులగుదురని జెప్పిన సూతా యాతీర్థంబునకు నంతమాహాత్మ్యంబెట్లుగల్గెనని యడిగిన మునీంద్రులారా శ్రీరామచంద్రుండు చతుర్దశ సంవత్సరంబును జటాధారియై వనవాసంబుజేసి తిరిగి రావణవధానంతరము జటామండలంబు తీర్థంబునందు ప్రక్షాళనంబు జేయుటచే తత్ప్రభావము పాపూర్ణ సలిలంబులలో మగ్నంబగుటచే దానికింత మహాత్మ్యంబు సిద్ధించినది.


ఇంకను మునులారా పుణ్యంబులగు తీర్థములయందు స్నానంబులు చేసిన షష్టిసహస్ర వర్షంబులు జాహ్నవీనదిలో స్నానంబుజేసిన ఫలంబు దేవగురుండగు బృహస్పతి సింహరాశిప్రవిష్టుండైన సమయంబున నొకదినంబున గోదావరిలో స్నానంబు జేసిన లభించును. అట్టి గోదావరీ పుష్కరస్నానంబులు పదివేలు గావించిన ఫలంబు గోమతీనదిలో కుంభమాసంబున స్నానంబుజేసిన ఫలించు నట్టి మహాపుణ్యంబులు. గంధమాదనపర్వతంబున జటాతీర్థ దర్శనమాత్రంబున లభించును. ఇక స్నానంబుజేసినవారికెంత పుణ్యముగలదో నే చెప్పజాల త్రిమూర్తులకే తెలియును.

పూర్వకాలంబున వరుణపుత్రుండగు భృగువను మునివరుడొకట తండ్రి నడిగిన వరుణుండు వానికిం జెప్పిన జ్ఞానంబు వినిపించెద వినుండు.


తమ స్కాందే. శ్లో॥ భృగుర్వై వారుణిః పూర్వం వరుణం పితరం తదా। బుద్ధిశుద్ధిప్రకాశనాయ పప్రచ్ఛ ప్రణతశ్శుభం॥


వరుణ॥ రామసేతౌ భృగో పుణ్యే గంధమాదన పర్వతే। స్నానమాత్రాజ్జటాతీర్థే బుద్ధిశుద్ధిర్భవేద్ధ్రువం॥






ఇవ్విధంబున తాఁ శ్రీ యాజ్ఞప్రకారంబున భృగుడు జటాతీర్థంబులో స్నానంబుజేసి బుద్ధిమంతుడయ్యె నొకనాడు శుకయోగీంద్రుండు జనకుడగు వేదవ్యాసమహాముని యాజ్ఞవలన స్నానం బాచరించి స్వస్వరూపజ్ఞానానంద భరితుండై నిర్మలుండయ్యె గావున జటాతీర్థమాహాత్మ్యంబుఁ జెప్పుట స్నానంబు గావించి లక్ష్మీతీర్థంబునకు బోవలయు.






—✻ లక్ష్మీతీర్థ మాహాత్మ్యము. ✻—

ఆతీర్థంబు మహాలక్ష్మీప్రదంబై సర్వపాపహరమైన నెట్టి కష్టబాధితుల యిన నాతీర్థంబులో స్నానంబుచేసి శ్రీమంతులగుదురు. ధర్మరాజు యాతీర్థంబులో స్నానంబుచేసి మహదైశ్వర్యాభివృద్ధిగల్గి రాజసూయం

బొనరించె రాజ్యాభిషిక్తుండయ్యె శత్రునాశనంబు గావించెనని జెప్పిన సూతా ధర్మరాజునకార్తీక మాహాత్మ్యం బెవ్వరు జెప్పిరెట్లు జేసెను స్నానంబుచేసె కథాక్రమంబు వినుపింపుమనిరి.

ఓమునీంద్రులారా ధర్మరాజాదులు ధృతరాష్ట్రునిచే బిలువబడి యింద్రప్రస్థంబునం దున్నయెడ శ్రీకృష్ణమూర్తి వారి దర్శనార్థం బేగి కొన్నిదినంబు లక్కడ యుండుసమయంబున నొకనాడు ధర్మరాజు కృష్ణమూర్తితో పుండరీకాక్షా నీయనుగ్రహంబున మహాభాగ్యం బనుభవించుచుంటిమి మేమీరీతి శ్రమలనుభవించుచుంటిమి స్వామి కిటువంటి యుపాయం బుంచి మాకు సుఖోపాయంబు జెప్పవా నీకంటె మాకాప్తుడు లేడు తెలియగోరెదనని ప్రార్థించిన వాసుదేవుండు విచారించి ముక్తిక్షేత్రంబగు గంధమాదన పర్వతంబునందలక్ష్మీక్షేత్రమని యున్నదానికి కార్తీకంబున స్నానంబుచేసి శ్రీమంతులైరి గావున నీవు సహోదరసమేతుండవై యప్పటికి వెడలి కృతస్నానుండ వైన నీకష్టంబులు తొలగి శ్రేయస్సు సంభవించునని జెప్పెను.

తత్క్షణంబున ధర్మరాజు సమేతుండై పోయి యాతీర్థంబులో స్నానంబుచేసివచ్చి దుష్టసమయంబున రాజసూయయాగంబొనరించి మహోన్నతమైన భాగ్యంబును సంతోషంబుని బొందె నిట్టిదగు మునీంద్రులారా ధర్మరాజున కైశ్వర్యకారణం బాతీర్థస్నానంబున యెవరు స్నానంబొనరించిన లక్ష్మీవంతులగుటకు సందేహంబు లేదక్కడ స్నానంబుచేసి తదనంతరం బగ్నితీర్థంబునకు బోవలయును




—❊అగ్నితీర్థ మాహాత్మ్యము.—❊

ఇది మహాతీర్థంబు సర్వపాపహరణంబు పశాచాది గ్రహపీడా నివార
కంబు మునీంద్రులారా దానిమాహాత్మ్యంబు నేను వర్ణించ జాలననిన
సూతానీకు దెలిసినంత నగ్నితీర్థ మాహాత్మ్యంబు వినుపించుమని వేడినము
నీంద్రులారా శ్రీరామచంద్రుడు రావణాసురుని వధించి విభీషణునకా చం
ద్రతారార్కంబుగా ప్రభుత్వంబు సేయుకొరకు పట్టాభిషేకంబు చేసి సీ
తాలక్ష్మణ సహితుడై సముద్రతీరంబున సంచరించుచు సీతా మనోదా
ర్ఢ్యం బెటువలెనుండునో యిన్నిదినంబులు రాక్షసునింట నుండెనని మ
స్సులో జిజ్ఞాస చేయుచు వచ్చుచున్న నగ్నిదేవుండు లక్ష్మీతీర్థంబునకు
సమీపస్థలంబగు సముద్రంబులోనుంచి యా తామ్రలోచనుండునుపీత
వస్త్రంబును దుష్టరుండును సప్తజిహ్వుండును మహా తేజస్సుచే దశ
దిశాంతరాళంబులు వెలిగించుచు హనుమదంగదసుగ్రీవ విభీషణాదిసమ
స్తసైన్యంబును విన లీలామానుష విగ్రహుండగు శ్రీరామమూర్తితో
నిట్లనియె.

ఓ రాఘవా ఈసీతా పతివ్రతా ప్రధానంబుచే నీవు రావణాసురు
నిజయించితివి విధిసత్యంబు సత్యంబు పునస్సత్యంబీ సీతాదేవి సాక్షాల్ల
క్ష్మియంశచే యుద్భవించినది పరశురామావతార కాలంబున ధరణిదేవి
యు నీయవతారంబున జానకీదేవియు కృష్ణావతార కాలంబున రుక్మిణీదే
వియు కాగలదు శ్రీమహావిష్ణుండవగునీవు లోకరక్షణార్థంబు దుష్టశిక్ష
ణార్థం బవతారముసైన యెడల ననపాయినియగు లక్ష్మీదేవి సీతాదిస్వ
రూపంబులతో నుదయించగలదని యగ్నిహోత్రుండు లోకంబులు విన
ప్రత్యక్షంబుగాన బలికిన సమస్తజను లాశ్చర్యంబు నొందిరి శ్రీరామచం
ద్రునినికి మనోనిర్మలంబయ్యె.

అప్పటినుంచి యగ్నితీర్థంబని విఖ్యాతంబయ్యె నని జెప్పిన మాతా
యాతీర్థంబులో యెవరు కృతార్థరయిరని యడిగిన మునులారా పూర్వ
కాలంబున పాటలీపురంబని యొక పట్టణంబుగల యాపట్టణంబులో వసు
మతుడను వైశ్యశిఖామణి గలడతనికి ముగ్గురుభార్యలు మహాపతివ్రత

లు అతఁడు మహాధర్మాత్ముఁడు దానశీలుఁడు భాగ్యవంతుఁడు వానికి పదుగు
రుకొమరులు సుబ్రహ్మణ్యుఁడు పుణ్యవంతుఁడు చారువణ్యుఁడు మొదలుగుఁగో
మ్నంద్రుఁడు సుతులు బహుపుణ్యబుద్ధులు వ్యవహారదక్షులు సంసారరక్షణ
దక్షులు సన్మార్గప్రవర్తులుగా నున్నారు.

పదియగువాఁడు దుష్టావృఁడ నుపేరువహించె బాల్యప్రభృతి
బహుక్రూరకార్యంబులు సేయుచు పట్టణంబులోనున్న శిశువులరహస్యం
బుగాబట్టిబలవశ్మరణంబు సేయుచు నీరిలోపడద్రొబ్బుపంకంబులో ద్రొ
క్కునడచిగొంతుబిసుకు ననేకవిధంబుల శిసుమారణం బగుటచే గ్రా
మంబుపాడయ్యెసీవార్త రాజువినిబాలవధచేయువాని పట్టితెమ్మనితలవరి
ప్రభుతల కత్యంతతీక్షణంబైన యాజ్ఞ జేసె నొంతవెదకిన దొరకఁడంతటనొ
కదినంబున మైసగురువైశ్యపుత్రుల నాటలపేరుబెట్టితీసుకొనిగ్రామం
బునకు నతిదూరంబులోనున్న నొకకొలనులో జలక్రీడవినోదంబు జూపిం
చివానికంఠదఘ్నమగుకొంపిలోదించి తానుగ్రామంబులోనికి జనుదెంచె.

అంతట నావైశ్యులుపిల్లలవెదకు చుపిలుచుచు పరాషించుచుతిరి
గితిరిగి యామడుగు సమీపంబునకుబోయి యాపిల్లలపేరుతో పిలిచినప్ర
తిధ్వనులిచ్చిన జాడతో మడుగులోనికిదిగి తృణశైవాలాది సంకులంబగు
పంకములో ఘుంకుచు గుంకుచున్న బాలులంగాంచి వెడలించి దేహ
ప్రక్షాళనంబులుజేసి నేదదీర్చియడిగినజరిగిన వృత్తాంతంబంతయు దుష్టా
వుని చరిత్రం బాతయు వినుపించునవిని రాజుకొలువునకుబోయి జరిగిన
వాస్తవంబెల్లవినుపించిరి రాజు చింతాశ్చర్యంబులచే విభ్రాంతుండై దు
ష్టావుని వానితండ్రి పశుమంతుని పట్టితెప్పించి విమర్శించన విమర్శంపగ్రా
మంబులో మృతిపొందినట్టి బాలులాదరు వీనిచే మృతులగుట నిశ్చయం
బై వానితండ్రిని బిలిచినికొమారున కేమి శిక్షకావలయునని యడిగినరా
జోత్తమావీఁడు బహు బాలఘాదకుండుగావున శిరచ్ఛేదనంబున కర్హుం
డిందుకు సందేహంబులేదని చెప్పెను.

అతని నిష్కపటవాక్యంబులకు దరాశ్చర్యపడి రాజయిత్తరువా
త స్తవప్రసంగము జేసెను గనుక నితనితనయుని గ్రామంబు వెడలఁగొట్టవల
యుగాని శిరచ్ఛేదనంబు మానవలయునని పట్టణాధ్యక్షునకిచ్చిన రాజు
వారిపలుకు మన్నించి తన దేశంబు దాట ద్రోయించె. నాపుత్రుండును
దుఃఖించుచుఁబోయిపోయి గొప్పయరణ్యంబులో మునిమాలిని మండితా
బగునగ్రహారంబులో భిక్షాటనంబు సేయుచు కొన్ని దివసంబుల కుగ్రశ్రవ
సుండను బ్రాహ్మణుని పిల్లనెత్తుకొనిపోయి జలంబులముంచి చంపిన నా
విప్రుండు దుఃఖించి వోపాపాత్మా నీవిట్టి పాతకకృత్యంబు సేసితివి గావున
నీవును జలంబులో మృత్యువశంబునొంది నానావిధనరకవాసంబులను
భవించి తదుపరి పిశాచరూపంబునొంది నభక్ష్యభక్ష్యంబుల కోర్కె కా
బులు జరిపించుచు ఘోరకష్టంబు లనుభవించుమని క్రూరంబగు
శాపంబిచ్చెను.

ఆవిధంబున మృతుండయి పిశాచరూపంబులో బాధలనొందుచు
దేశదేశంబు లరణ్యంబులు పర్వతంబులు దిరుగుచున్న సమయంబున నగ
స్త్యాశ్రమ సమీపంబున నోబ్రాహ్మణోత్తముల రాకఁగని పాటలీపురంబ
నుపట్టణంబులో నివసించుచుండు వైశ్యునకి దనరుపుత్రుండ నేను బాల్య
ప్రభృతియు నొనరించిన పాపంబులవలనను ఉగ్రశ్రవసుండను బ్రాహ్మ
ణుని శాపంబుచే జలంబులో మృత్యువశంబునొంది నరకంబులను భ
వించి పిశాచంబనై యతిదుఃఖంబు లనుభవించుచున్నాఁడ మీరు తప
స్సంపన్నులు వేదవేదాంతవేత్తలు మీ చెంతకు జేరితిని రక్షించి నాప
తివిమోచనంబు గావించితిరేని సుకృతము మీకు చేకూరును రేవతిసువా
రణకృత్యంబు నాకుసహాయంబేకదా యని యివ్విధంబున నామ బేదోపా
యవాక్యంబులు బలుకుచు దిరుగుచుండుటనందులో కొందరు బ్రాహ్మణో
త్తములగస్త్యమహామునిపాలికిబోయి విన్నవృత్తాంతంబంతయు విన్నవించె.

అగస్త్యుండు కటాక్షించి తన ప్రియశిష్యుండగు సుతీక్ష్ణమునిని బి
లిచి మునిప్రాణనాపిశాచ నివృత్తి కొరకేవిని నామంబుతో సంకల్పంబుసే

ప్పిగంధమాదనపర్వతంబుమీఁద నగ్నితీర్థంబులో స్నానంబు జేసితి నేనివా నిపిశాచత్వంబు మాన్పుమని ప్రార్థించిన విని [illegible] సుతీక్ష్ణుం డగ్నితీర్థంబునకుం బోయి వానినా మేనల్లుని పూర్వికంబుగా సంకల్పంబు జెప్పి గంధమాదన పర్వతంబుమీఁద నగ్నితీర్థంబులో త్రిదినంబు స్నానంబు జేసిన వానిపిశాచత్వంబుమాని మనోసుందర రూపంబుతో విమానంబునెక్కి నగస్త్యుని గొనియాడుచు స్వర్గంబునకు నేగెనని చెప్పెను.

మునిసిద్ధులు విస్మయమునొంది పెద్దపుణ్యపురుషుండగు వ్యాసపు రాణాదుల తెలియుచున్నావని [illegible] మీరు [illegible] స్తోత్రములు చేసి స్తుతియించి ముఖ్య కథనము [illegible] మునిజనులు [illegible] యగ్నితీర్థంబు స్నానంబుజేసి చక్రతీర్థంబునకు పోవలయును.





—※ సుదర్శనము చక్రతీర్థ మహాత్మ్యము.※—

అని మహాత్మ్యంబున [illegible] పురాణంబుల సూర్యునికి హస్తంబులు ఛిన్నంబులు [illegible] చక్రతీర్థంబు చే [illegible] పవిత్రం బున సుప్రసిద్ధ [illegible] మహా మహైశ్వర్యకరంబుగా [illegible] వినుఁడిం చుమని కొనియాడుచుండగా పూర్వకాలమున సహృదయుండగు [illegible] ముని నిగంధమాదన పర్వతంబుపై యొకప్రదేశమున [illegible] యొక [illegible] ంబు నిర్మించి నిశ్చలచిత్తుండై [illegible] ముని శ్రేష్ఠుండు [illegible] తపంబుగ్గ ప్రబలించి యుండెను.

అట్లుండగా నహిర్బుధ్న్యుండను ఋషిశ్రేష్ఠుని మీదికి రాక్షససంఘంబు గూడివచ్చి మహాఘోరంబగు బాధలొనరించిన నవ్విప్రుండు సుదర్శనచక్రంబు నుద్దేశించి మహాస్తోత్రంబు చేసిన నాస్తోత్రంబునకు సంతసించి శ్రీవిష్ణుప్రేరితంబై చక్రంబు జనుదెంచి మహాక్రూరులగు రాక్షసుల చిన్నాభిన్నంబులుగావించి నామునిసంరక్షణచేసి యతని ప్రార్థనచే నాతీర్థంబులో నిల్చియుండుటచే దానికి చక్రతీర్థంబని పేరు విఖ్యాతంబయ్యె.

ఒకసమయంబున రాక్షసులు చెలరేగి దేవతలపై దండెత్తి స్వర్గంబు చిందరవందర జేసిన దేవతలు దీనులై బ్రహ్మపాలికేగి తమ బాధలు జెప్పుకున్న చతుర్ముఖుండు చింతించి యోమునులారా గంధమాదన పర్వతంబు మీద మహేశ్వరయజ్ఞంబు ప్రారంభించి నిర్విఘ్నపరిసమాప్తి నెరవేర్చితిరేని రాక్షసహతంబగునని జెప్పిన బ్రహ్మయజ్ఞప్రకారంబు దేవతలు బృహస్పతిని బురస్కరించుకొని గంధమాదన పర్వతంబునకేగి మహేశ్వరదేవతాకరంబగు యజ్ఞంబునకు సంకల్పంబుచేసి బ్రహ్మకడకుబోయి రాక్షసులవిఘ్నంబు దెలిపి సలుపబోర్చరింపుమని యడిగిన గంధమాదన పర్వతంబుమీద చక్రతీర్థసమీపంబున ప్రారంభంబు చేయుడు నిర్విఘ్నంబుగా జరిగెడును రాక్షసులు మిమ్ము బాధించిన చక్రతీర్థంబులోనున్న సుదర్శనంబు నుప్రార్థించుడు రాక్షస నాశంబు జేయుననెను.

అక్కడపోయి యమహాత్మునకు నమస్కరించి వారాయన యాజ్ఞగైకొని తద్యాగమునకు యజ్ఞవాటంబు నిల్పించి దేవతలు మునులం దరుగూర్చుండిరి. బృహస్పతి హోతయయ్యె జయంతుండు మైత్రావరుణుండయ్యె మరియు నష్టకుండు అచ్ఛావాకుండయ్యె పరాశరుండు గ్రావస్తోతయయ్యె నిషాదగ్రుండు ? పోతయయ్యె విశ్వామిత్రుండు ప్రతిప్రస్థాతయయ్యె వరుణుండు నేష్టయయ్యె మహేశ్వరుండు ద్వారపాలుండు బ్రహ్మయు వశిష్ఠుండు బ్రాహ్మణాచ్ఛంసియు శునశ్శేపుండాగ్నీధ్రుండును పావకుండు బుత్రయు నాయురుద్గాతయు ముకుందుబద్ధాతయు నగస్త్యుండు ప్రహర్తయు మధుచ్ఛందుండు సుబ్రహ్మణ్యుండును ఈ విధంబున నేర్ప

షీరింద్రుండు యజమానుండయ్యె వ్యాసపుత్త్రుండగు శుక[illegible]యయ్యె. వివిధమహామహర్షిగణంబులు నిర్వర్తింప నుద్యుక్తులై భయంబు [illegible] నులురా [illegible]. యజ్ఞంబున శ్రీవిష్ణుండు సమాప్తియయ్యె హుతాశనుండు హవిర్భాగంబు గ్రహించుచుండె నధ్వర్యుండు కర్మకాండంబు గావించె. మంత్ర పూతంబగు పురోడాశంబు హోమంబు గావించి హుతశేషంబు విభజించి హోత్రుముఖ్యులగు ఋత్విక్కుల కొసంగ

అంత నపిత్రుయ[illegible]గ్రహేతంబుగు [illegible]నామకంబగు పురోడాశంబు హస్తంబుల గ్రహించి [illegible] ను. సూర్యుండు విష్ణుండై ఋత్విక్కులఁ జూచి ఓ ఋత్విక్కులారా యీపురోడాశంబు మరియొక్క పాత్ర[illegible] ఋత్విక్కులు చింతపడి ద్రోహకయుండ [illegible] మునులారా [illegible] డమీకు విచారింపఁబేల నేనొక యుపాయము [illegible] ప్పివింటిరా నాయొసఁట [illegible]. నేను జూచుచుంటి గావున నేననేకంబులు [illegible] కేశ్వరుండును బ్రహ్మనేళి [illegible] డచ్చటనుండి యొకదినంబున మహారణ్యంబులో [illegible] ఘుండు గురివేయుచుండ [illegible]పాదంబులకు [illegible] బులయ్యె.

అప్పుడు మునులందరు విచారించుచు [illegible] దమునితీర్థంబున [illegible] స్నానంబు [illegible] మతని యాతీర్థంబునకు తీసికొనిపోయి నాలుగోదినంబుల [illegible] స్నానంబు చేయించిన పాదంబులెప్పటట్ల సాధారణంబులయ్యె గావున [illegible] కాతీర్థంబులో [illegible] యుదకంబు తెచ్చి చేతులపై పోసిన [illegible] బులౌనని చెప్పిన తత్ప్రకారంబు జేసిరి సకలహస్తంబులు వచ్చెగావున నీ చక్రతీర్థప్రభావం బిట్టిది యక్కడ స్నానంబాచరించి తదుపరి శివతీర్థంబునకు బోవలయును.



—శివరాత్రి మాహాత్మ్యము—

ఒకానొక కల్పాంత ప్రళయంబగు [illegible] కాలభైరవు
నకు బ్రహ్మాదులకు విష్ణు [illegible] వృత్తాంత
నాగ్రమందుగా జ్యోతిర్మయ మని యాసించిన మునుల [illegible] బ్రహ్మ
విష్ణులిద్దరును అహంకారగర్వంబున ఆడునేనధికుండ [illegible] యనుచు వాస్పర
కలహంబు జరిగి యిద్దరు మహాయుద్ధంబగు సమరం బొనరించుచున్న
సమయంబులో సమస్తదేవ సమూహంబు [illegible] చతుర్వేదంబు
బులు మహత్తరంతంబులైన నిల్చి బ్రహ్మవిష్ణువుల వివాదంబు వీరిద్దరుయీ
లోకంబులకు కర్తలుగారు పరాత్పరుండగు సాంబుడే యీ లోకంబులకు క
ర్తయు హరిహరబ్రహ్మాత్మకంబగు నీలోకంబంతయు తన్మాయామోహితంబై
ప్రవర్తించు.

మరియు నాతండు సర్వోత్తముండు [illegible] సహాత్ముండు
సత్యజ్ఞానాది శుభలక్షణలక్షితులగు సృష్టియు పాలనంబును మహార్తియు
త్రిలోకాధీశ్వరుండయి వెలయుచుండు ననుచు వేదంబులు వక్కాణించి

పలికిన విధియు విష్ణుండునుమాశివుండు పార్వతీ లోలుండయి శరీరధారియై ప్రమథులం గూడి సంచరించుచున్నవాడు సర్వసంగ వివర్జితుండగు పరబ్రహ్మం బెట్లగునని యాక్షేపించి రందుమీఁద నస్వరూపంబగు ప్రణవంబు చిద్రూపంబై మేఘగంభీర వచనంబుల వో బ్రహ్మ విష్ణువులారా శివుండు పార్వతీ సహితుండని వచించితిరి.

అతండాత్మశక్తి స్వరూపిణియగు పార్వతిం గూడుట యుక్తంబు గాదా శంకరుండు స్వప్రకాశుండు నిరంజనుండు విశ్వాధీశుండు మహాదేవుండు ప్రపంచం బంతట బహిరంతర్వ్యాప్తుండును సర్వాంతర్యామియు సకలతంత్ర స్వతంత్రుండు సర్వశక్తి చిదాభాసుండయి వెలుగొందుచు న్నో చతుర్ముఖా నిన్ను జగత్సృష్టికొఱకు రజోగుణంబుచే సృజించెనో మాధవా నిన్ను సత్త్వగుణంబుచే లోకరక్షణార్థమై సృజియించె. తమోగుణంబుచే రుద్రునిఁ గల్పించి జగత్సంహారంబు జేయుచుండె. నాతండే పర స్వతంత్రుండు గాని మీరిద్దరు స్వయంకర్తలుగారు నా విశ్వేశ్వరుండగు విశ్వపతివలన పృథగ్భూతిగాక చిదానందరూపశక్తియు పార్వతీ యాగంతుక యని వచింపఁబడును.

కావున సదాశివుండు విశ్వపతియనియు స్వతంత్రుండనియు సకలదేవ వందనీయుండనియు దెలిసికొనవలెను మీరు కర్తలుగారు శివునికంటె నధికులుగారు సములుగారు నా పరబ్రహ్మంబునకే వినాయకులని వచించిన ప్రణవవాక్యంబు విని బ్రహ్మవిష్ణువులు మాయామోహితులై శంభుండే కర్తయని యెఱుగఁజాలక నహంకరింపుచు నతులతామసానుండ సర్వజ్ఞనుండై తపోబల విస్పష్టంబై యనంతాదిత్య సంకాశంబయి ప్రకాశించుచు పంచమ శిరంబు జూపించి సమస్తదిగంతరాళంబులు తనకోపాగ్ని చేదహించుచుబడబాగ్నిబోలి ప్రజలెల్లను నోసిలలోహంతానిను వెరుంగుడు.

పూర్వకాలంబున మదీయలమిటుంబున సముద్భవించినాడవునా పుత్రుండవు రుద్ర నాముండవనుచు గర్వించిబలికినవిని మహేశ్వరుండు కాలభైరవుండను నొకభటునిబంపనతను శూలటంకాయుధ ధారియై బ్రహ్మ

పైకరికి తపోయుక్తంబతిసుభగంబగు ననిన నాశిరంబతికోపంబున ఖండించుటచే చతురాననుండు మృతిబొందిన మహాదేవ ప్రసాదంబునఁగే పునస్స్థితుండగుచు వాసుకిప్రభృతి సర్వభూషణ భూషితుండును పార్వతీ సహితుండునగు మహేశునింజూచి యోశశాంక భూషణా శరణాంగద రక్షకా నాతప్పుసహించి మన్నించ వలయునని యనేక విధంబుల స్తోత్రంబులు గావించినమస్కరించిన సోమార్ధశేఖరుండా బ్రహ్మనోదార్చి శిరోహర్తయగు కాలభైరవుంజూచియోయి భైరవా బ్రహ్మశిరః ఖండనంబు చేయుటచే లోకానుగ్రహార్థంబు బ్రహ్మకపాలధారివై భిక్షాశివై దిరిగియొకసంవత్సరంబునను బ్రహ్మహత్యా నివృత్తినొందుమని యానతిచ్చెను.


అంత కాలకంఠుండు భైరవుంజూచినిట్లనియె ఓభైరవా నీకపాలంబుగొని భిక్షాటనంబు గావింపుచు నొక సంవత్సరంబుల తీర్థంబుల స్నానంబుగావించి వారణాసింజేరితివేని యాబ్రహ్మ హత్య చతుర్థాంశ శేషంబగు పిమ్మట దక్షిణ సముద్రతీరంబునందు గంధమాదనంబున సర్వలోకోపకారార్థంబయి నాచేచేయబడిన తీర్థంబొండు గలదది శివ నామంబుచే వెలయు నీవందు నియమయుక్తుండవై స్నానంబొనర్పుము దానివలన బ్రహ్మ హత్య నిశ్శేషంబుగా నశించునని యాజ్ఞాపించి శివుండు కైలసంబునకు బోయెను.

నంత భయిరవుండా వాక్యంబు లియ్యకొని కపాలధారియై భిక్షాటనంబుసేయుచు బ్రహ్మాద్యంగూడి దేవదానవ యక్షాదిలోకంబులంజరించుచు సర్వతీర్థంబుల సేవింపుచు గాశికింబోయిన బ్రహ్మహత్యపాదావశిష్టయయ్యె నంత భైరవుండు చతుర్థాంశ శేషితయగు నాబ్రహ్మ హత్యంగూడి శంకరాజ్ఞచే గంధమాదనంబుజేరి యందు శివతీర్థంబున స్నానంబొనర్చి తన్మహిమాతిశయంబు భయంకరంబగు బ్రహ్మహత్య నిశ్శేషంబుగానశించె నంతవిశ్వేశ్వరుండు సన్నిహితుండై వోభైరవా నీబ్రహ్మహత్య నశించె నింకనీవిందుండి కాశికింజని యందొకచోట కపాలంబున స్థాపించి

రవున్మని యాజ్ఞాపించి యంతర్ధానుడయ్యె నంత భైరవుండు దుంఢి గదలి వారణాసి కేగి యీశ్వరోక్త ప్రకారంబున కపాలస్థాపనంబొనర్చె.

ఆ బ్రహ్మహత్యను నిజాంశసంభవుండగు కాలభైరవుని వెంట నంటించె.

ఓభైరవా నీవు వారణాసికిఁ బోయిన నిది వదలునని చెప్పి వారణాశిలో బ్రహ్మహత్యాదోషంబు వదలి పిమ్మట గంధమాదన పర్వతంబుమీద శివతీర్థంబని మాచే నిర్మింపఁబడియున్న తీర్థంబులో స్నానంబు జేసితివేని నిశ్శేషంబగునని చెప్పిన కాలభైరవుండా విధంబున గ్రమ్మరి శివతీర్థంబులో స్నానంబు చేసిన మహాఘోరంబగు బ్రహ్మహత్య నిశ్శేషంబునొందె. నా కపాలం బచ్చట స్థాపించెగాన దానికి కపాల తీర్థంబనియుఁ నామంబు విశ్రుతంబయ్యె మునీంద్రులారా యక్కడ స్నానంబు లాచరించితదుపరి శంఖతీర్థంబునకు పోవలయు.



—※శంఖతీర్థ మాహాత్మ్యము.※—

ఆశంఖతీర్థంబులో స్నానంబుజేసినవారికి కృతఘ్నదోషపరిహారాదులనేకంబులుగలుగునని సూతుండా దానివృత్తాంతంబు సమగ్రంబుగా జెప్పుమని యడిగిన మునులారా విను పూర్వకాలంబున శంఖుండను మహాముని తన నామంబుచే నాతీర్థంబు గల్పించుటవలన నాతీర్థంబునకు శంఖతీర్థంబని వాడికగల్గె.

మఱియు నాతీర్థప్రభావంబు గనుకొని వత్సనాభుండను మహర్షి వొకఁడు అచ్చట నిశ్చలుండై అనేక సంవత్సరములు తపంబు జేసిన నతనిపై పుట్టలు బెట్టియుండె నదిజూచి యింద్రుండు తపోభంగంబు గావింప వలయునని

వమేఘంబుల నొక్కమారువదలి వర్షింపుమనిన సప్తదివసంబుల స్వారా రాత్రంబులు వర్షించె.

అంతట ధర్ముడను నొకముని వత్సనాభునికి తపోభంగంబుగా కూడదని తాను మహిషస్వరూపంబై యతని కడ్డంబునిలిచి రానట్టు లాకకుండనా నెలంతయు నా మునిసంకుల వర్షసాదృష్టంబుజే మేలొక్కని కనువిచ్చి చూచి నలోకంబంతయు జలక్లిన్నంబై యుండె.

తనసమీపంబున మహిషస్వరూపంబుతో నిలిచియున్న ధర్ముడను మునినిజూచి మహిషస్వరూపంబయిన యీతిర్యగ్యోని జంతువయ్యును నింత ధర్మంబాచరించి నన్నురక్షించెనని చిత్తంబులో దలపోసికొని 'యీ మహిషంబు చిరకాలంబు జీవించునని మనసులో దీవించి తపంబొనరింప మఱియొకస్థలంబునకుబోయి మలంబులో బహుచి త్రాంది మహావర్షంలోనున్న నన్ను బాధనొందకుండ రక్షించినమహిషము యొక్క ప్రత్యుపకృతి నగావింపనిమూఢుడ మూరుడ కృతఘ్నుండ నాకెట్టి లోకంబులెట్లు గలుననుచు బహువింతనొంది యెవ్వారికైన ప్రాయశ్చిత్తంబు దొరుకునుగాని కృతఘ్నునికి నిష్కృతి దొరకదుగాన మృతిబొందుదునే యని మేరుపర్వత శిఖరంబెక్కి భూమిపై బడ నుద్యోగించెను.

అంత మహిషస్వరూపుడగు ధర్ముడు వోపుణ్యాత్మా ప్రాణఘాత చేదోషంబుగలుగునుగాన మానుమనిన వత్సనాభుండిట్లనియె ఓ మహాత్మా నే మూఢుంట మూర్ఖుండ దురాత్ముండ ననకారణంబు సినవారికి ప్రత్యుపకారంబు చేయని పాపాత్ముని దేహంబు గాల్చుచుండెను కృతఘ్ననికంటె దురాగతుడు లోకంబులో నుండడుగాని శాస్త్రంబునను.




శ్లో॥ కృతఘ్నతామహాదోషః కృతఘ్నే నాస్తినిష్కృతిః। కృతఘ్నవ్యసనైర్లోకాః కృతఘ్నస్యనిబాంధవాః కృతఘ్నానరకంయాంతి యేవ విశ్వాసఘాతినః ॥

అని యున్నది గనుక నెవరికైనా ప్రాయశ్చిత్తంబు లుండునుగాని విశ్వాసఘాతకునికి కృతఘ్నునికి ప్రాయశ్చిత్తంబు దొరకదుగావున తల్లి

దండ్రుల బోఁధించినవాఁడు గురుదక్షిణసమర్పించనివాఁడు కృతఘ్నుఁడు చ చ్చుటెమంచిదని యమ్మునీంద్రుఁడాత్మ ప్రాణంబుల తృణ సమంబులుఁగా దలంచి మేరుపర్వతంబెక్కి యందుండి భూమింబడుట గుద్యుక్తుండైన ధర్ముఁడు మహిషరూపంబు విడిచి నిజాకారంబు నొంది యావత్సనాభు నితో నిట్లనియె.

ఓ మునీంద్రా [illegible] కాలంబు [illegible] తీర్థకింబడి తుష్టి హృదయుండవై [illegible] ధర్మంబు [illegible] లేమి నిష్కృవంబు నీకృ తఘ్నులకు నిష్కృతి [illegible] ంబుగా [illegible] యంబు వచించె దవినుము గంధమాదనంబున [illegible] నొక తీర్థంబు గలదందు స్నానంబొనరించిన కృత [illegible] చిత్తశుద్ధియు విజ్ఞా నంబుఁ గల్గు [illegible] సేవనంబు ని ష్కృవంబనిన యాయుపదేశంబున శంఖతీర్థ స్నానాభిలాషుండై గంధమాదన కుంబోయి శంఖతీర్థంబున [illegible] బొనర్చి విగతపాపుండై మోక్షై శ్వర్యంబునొంది కొంతకాలంబునకు బ్రహ్మత్వంబునొందె ఓ మునీంద్రు లారా శంఖతీర్థ ప్రభావంబు [illegible] స్నానంబొనర్చిన కృతఘ్నుం డైన పాపవిముక్తుండగు [illegible] మాతృపితృ గురు ద్రోహులు మొద లగు పాపాత్ములైన [illegible] తీర్థ [illegible] లగుదురు. లోకంబున మాతృపితృ భరణం [illegible] గురుదక్షిణ యొసఁగక కృతఘ్నుతం బొందు నరునకు మరణంబుదక్క నిష్కృతి గల్గనేరదు.

ఓ వత్సనాభా గంధమాదన పర్వతంబుమీఁద శంఖతీర్థంబు గలదది మహామాత్రము తీర్థంబును [illegible] స్నానంబు జేసి కృతార్థుండవు [illegible] ననా ప్రకారంబు జరిగించి పవిత్రుండవయ్యెదవు గనుక నక్కడ స్నానంబాచ రించి తరువాత యమునా గంగా గయాతీర్థంబులకు బోవలయును.

—*యమునా గంగా గయాతీర్థత్రయ మాహాత్మ్యము.*—

ఆ మహాత్మ్యంబు జ్ఞానశ్రుతి రైక్వ మహామునిచిల్ల జ్ఞానసిద్ధుండ దశ్యాపసిన సూతా దాని కథావిస్తారంబు మాకుజెప్పుమనివేడి యడిగిన మునీంద్రులారా పూర్వకాలంబున రైక్వుండను మహాముని గంధమాదన పర్వతంబుమీద బహుకాలంబు తపంబొనరించి తపో మాహాత్మ్యంబు నదీర్ఘాయుష్మంతుడయ్యె.

అతనికి జన్మంబు మొదలుకొని పంగుత్వంబుచే నడవజాలక శకటంబుపై కూర్చుండి తిరుగుటచే మనుజులందరు పంగుర్వుండను నామంబుచే పిలుతురు నామునీంద్రుండు సంపూర్ణజ్ఞానియై గ్రీష్మకాలంబులో పంచాగ్ని మధ్యంబున వర్షాకాలంబులో జలాశయంబున తపస్సు గావించుచుండ నతనిశరీరంబు కృశించి యంతకంతకు కండూసహితుండై పామర్షోగ బాధచే నడగా దురదగుడచే బాధనందుచుండి బలహీనుండై కాలుమి చేకదలలేక తపస్సునొదలక దీక్షతోనుండి యొకదినంబున యమునా గంగ గయా తీర్థంబుల స్నానంబులు జేసిన నిహపరంబులకు సుఖంబును పుణ్యంబును గలిగి రోగ పీడలు మానునని మనసులో దలచుచు పంగు శకటంబుమీద దూరగమనంబు నేనెను చేతునని దు॥ క్రాంతుడై యుండె.

ంమంచిది నాతపఃప్రభావంబున నాతీర్థత్రయంబ నాహ్వానంబు జేసెదనని శంకల్పంబుచేయు నాచమనంబుజేసి మనోధార్ఢ్యంబున నిశ్చల ధ్యానంబుచేయుచున్న నాగద్రితీర్థయంబున భు మిపాటనంబు జేసుకొని

యోముని సన్నిధికి బిల్చి యోమునీంద్రా నీమనోవాంఛాసిద్ధికొరకు కేతెంచితి ముందుమార్గంబు దెల్పు మన్నకనువిచ్చిచూచి పూజించి యోపుణ్యాత్ములారా నాకోరిక దీర్చుటకేని మీరు ముగ్గిరీ గంధమాదన పర్వతంబు బోయి నివసించియుండవలెను, మీరు భూమిభేదించి వెడలినస్థలంబు మీ యారటతీర్థరూపంబులై సర్వకాలంబు జెన్నువలెను. మీయందు స్నానంబులు చేసినవారికి సుజావ సంపత్తి గలుగవలయును నరుగు కోటితీర్థంబు సమీపంబున తపంబు గావించుచుండె.

నాకాలంబులో పుత్రుండను రాజునకు పుత్రుడగు జానశ్రుతియను రాజేంద్రుడు బహుదానశీలుండై యన్న ప్రభావంబున సత్కీర్తినొందించుచు పట్టణంబు పల్లెల గ్రామంబుల నగరంబుల క్షేత్రంబుల శిబ్బంబుల శాంసూపచోష్యలేహ్య సహిత బహు అన్నంబు ప్రతి మార్గంబున సంపూర్ణంబుగా నిలిపి మార్గస్థులు సుఖములగుసర్వజనంబులు సిద్ధి భోజనంబులు సెట్టుచుండె నాతని కీర్తి హిమనగశిఖరంబుల వీక్షించియుండె నిట్టిరాజు మహాధర్మాత్ముండై సకల దానంబులు జేయుచు నొకనాటిరాత్రి సౌధంబుమీద చల్లగాలికి కూర్చున్నయెడ హంసలు గుంపులై పోవుచు నా మేడమీద దిగి మరలి పొయ్యెడి సమయంబున నొక హంస హంసరాజుతో నిట్లనియె.


హంసశ్రేష్టమా యీపట్టణంబులో పుత్రునికుమారుండగు జ్ఞానశ్రుతియనెడి రాజోత్తముండు బహుధర్మాత్ముండు పుణ్యుండన్నదానపరుండతని ధర్మప్రభావపోవుకుచితంబే నా యనిన నోహంస యీరాజును మాకు స్తోత్రంబుజేసెదవు చిత్రంబు గుర్రిగర్వయౌ వాహాయగు నా యతని దానంబెంత యతనిగుణంబెంత నతనలెక్క యేమి రైక్కుండను బ్రాహ్మణుండుజ్ఞాపంగుడు లేవలేడు మహాతపోబలాధికుండు బహునిష్ఠాగరిష్ఠుండతని పుణ్యంబెవ్వరెంచిగలరతని యతిశయంబు నాలుక్యంబుల రాదని యనుకొనుచు నాకాశమార్గంబున సత్యలోకంబునకు పోయెను.

అంత నారాజువిని బహుచింతాక్రాంతుండై నేనింత చేసిన పేరు లేదయ్యె. ఒక పక్షిచే నిరాకరించబడితినని యారాత్రినిద్రలేక గుందుచు ప్రాతఃకాలంబున లేచి యొక సారథింబిలిచి యోసారథీ నీ వతి జవసత్వ సంపన్నంబులగు నశ్వంబులుగట్టిన రథంబుపైనెక్కి యడవులు దుర్గంబులు పర్వతంబులు మహారణ్యంబులు నదులు పట్టనంబులు గ్రామంబులు గోష్ఠంబులు మొదలగు స్థలంబులు వెదకి గాపించి యోసామి గృధ్మ్రరించి కైక్షవుండను మునీంద్రుని నెలవునకు రమ్మని బంపిన నాసూతుండు వెసకి వెదకి నెందునుంగానక చిట్టచివరకు దక్షిణసముద్రతీరంబునందు గంధమాదనపర్వతంబుమీద యమునాగంగా గయాతీర్థంబుల సమీపంబున బండి క్రిందగూర్చున్న పంగుడగు కైక్షవునిం జూచెను.

అదివరకు తానువిన్న లక్షణంబు లతనియందుండుటచే నితడె కైక్షవుడని నిశ్చయించుకొని సన్నిధినున్న శకటంబు క్రిందగూర్చున్నమునీంద్రునితో యోతపోధనా నీపేరువినగోరెదనని యడిగిన నాపేరు కైక్షవుండు శకటంబుపై నెక్కి దిగుటచే కొందరు మునులు సయుగ్వుండని వాడుదురని చెప్పిన యతని బ్రహ్మజ్ఞాననిష్ఠునిగా సంతోషించి మ్రొక్కి సమీపంబులో గూర్చుండి యనేకవిధంబుల ప్రియవాక్యప్రసంగంబులు జేసిన నామునీంద్రుని మనస్సు ద్రవ్యాపేక్షయందు నిరాశనొందిన విధంబు గాంచి యాశ్చర్యంబు నొందుచు గ్రామక్షేత్ర సమీపంబునకు పోయెను.

రాజేంద్రా గంధమాదనంబుమీద యమునా గంగా గయాతీర్థ సమీపంబున మీరు జెప్పిన మునీంద్రుని గాంచి వచ్చితినని జెప్పిన సంతోషించి గోగణంబును ధనకనకాహారంబులు వస్త్రంబులు మొదలగు కట్నంబులు గొనియతని సన్నిధికిపోయి పాదంబులకుం బడి యిట్లనె మునీంద్రా వీటినిస్వీకరించి నాకునద్వైతజ్ఞానానుభవమార్గంబుజెప్పుమని వేడినరాజా ఈద్రవ్యంబునందపేక్షగలిగినవాడు నిజోపదేశంబు సేయుటకు తగడు ధనాశాపరునకు జ్ఞానసిద్ధి కలుగనేరదు తానేజ్ఞానసిద్ధి లేనివాడొరులకు జ్ఞానోపదేశం బెట్లుజేయు.

"స్వయంతీర్థాః నరాన్ తారయంతి" యను స్మృతికి విరుద్ధంబగు జ్ఞానోపదేశం బొరులకుఁ జేయ నిమిత్తంబు లేదు. ప్రారబ్ధ క్షయంబైన కోరికలు నుడుగు. కోరికలుడిగి నిరాశుండయిన మనో నిశ్చయంబు గలుగును. మనోనిశ్చయంబున సువర్ణంబు లోష్టసమానంబై దోచునప్పుడు సన్మార్గ ప్రవర్తంబు గలుగు నప్పుడే పరిశుద్ధుండయి జ్ఞానప్రవర్తకుండయి శ్రవణమనననిధిధ్యాసలవలన భక్తిజ్ఞానవైరాగ్య సిద్ధుండగు నతండే జ్ఞాని యద్వైతనిష్ఠుండను నీవె జ్ఞానంబు కోరితివేని యాతీర్థత్రయంబులో స్నానం బొనరింపుము పరిశుద్ధుండ వగుదువని సాంకల్పపూర్వకంబుగా స్నానం జేయించి నిష్కల్మషుండగుటం జూచి జ్ఞానమార్గంబు జూపె నారాజుపదేశంబు నొంది కృతార్థుండయ్యె మునీంద్రులారా యాతీర్థత్రయ మాహాత్మ్యం బద్భుతంబు వింటిరి గదా యక్కడ స్నానాది క్రియలు జరగించి కోటితీర్థంబునకు బోవలయు.




—*కోటితీర్థ మాహాత్మ్యము.*—

అది మహాపుణ్యతరంబగు తీర్థంబు శ్రీరామచంద్రుండు రావణవినాశం బొనరించి బ్రహ్మహత్యానివృత్తి కొరకై రామేశ్వర లింగస్థాపనంబు గావించి తల్లింగాభిషేకంబు కొరకు జలంబుకై వెదకి దొరకక రాముభ

ద్రుండు తనధనుః కోటిచేభూమిద్రవ్వి సలిలోద్గమంబు గావించె గాన దానికి ధను ష్కోటియను నామంబు సార్థకంబయ్యె.

నాతీర్థంబులో రఘునాయకుండు ప్రథమస్నానంబాచరించి యా యుదకంబుచే రామనాథస్వామికి యభిషేకంబుజేసె మరియు ద్వాపరాం తంబున శ్రీకృష్ణమూర్తి తన మేనమామయగు కంసునివధించి మాతుల హత్యా నివృత్తికొరకు బ్రాహ్మణులవేషిన హేశ్రీకృష్ణా దేవదేవోత్తమా దేవకీవసుదేవులకిచ్చిన వరముసాఫల్యంబుకొరకు భూభారహరణార్థంబై బ్రహ్మచే ప్రార్థితుండవై దుష్ట నిగ్రహ శిష్ట ప్రతిపాలనంబుకై యీలో కంబులో నవతరించిన పరమాత్ముడవు నీకు దోషంబులెక్కడివి సకలదో షంబులు భవద్దర్శనంబున దూరమునొందినను లోకానుగ్రహసంగ్రహా ర్థంబయి దుష్టపాపమునడచయిన నీవుచరించిన లోకంబునందుము.

కావున దక్షిణ సముద్ర తీరంబులో గంధమాదన పర్వతంబునై శ్రీరామచంద్రుండు తనధనుష్కోటిచే స్వహస్తంబులనిర్మించి పవనవగాహ నంబుజేసి రామేశ్వరలింగంబున కభిషేకం బొనరించి బ్రహ్మహత్యా నివృ త్తినొందిన తీర్థంబు గావున మీరును నచ్చోటికరిగి ధనుష్కోటిలో స్నా నంబాచరించి రామలింగస్వామి కభిషేకంబు గావించితిరేని మాతులవ ధజనిత పాపంబు దూరంబులగు మీ మనో వాంఛితంబు లన్నియు సిద్ధిం చునని జెప్పిన శ్రీకృష్ణభగవంతుం డచ్చటకరిగి సంకల్ప విధానంబుగా ధ నుష్కోటిలో స్నానంబుగావించి రామనాథేశ్వరున కభిషేకంబుజేసి మా తులవధజనిత దురితంబులో దూరంబయ్యె మునులారా ధనుష్కోటి తీర్థ మాహాత్మ్యం బితి గొప్పదిగావున నక్కడ స్నానంబు జేసిసాధ్యామృ త తీర్థంబునకు బోవలయును.



—※సాధ్యామృత తీర్థమాహాత్మ్యము.※—

అదిమహోత్తమంబగు తీర్థంబుపూర్వకాలంబున పూర్వోప్రరూరవులకు శాపమోక్షంబిచ్చిన తీర్థం బాతీర్థంబులో మనుష్యులస్థులు నెన్ని సంవత్సరంబు లుండునో నన్ని సంవత్సరంబు లాతడు స్వర్గలోకంబులో క్రీడించగలడు. పూర్వకాలంబున ప్రజా రక్షణ శీలుండు ధర్మాత్ముండు మహాపరాక్రమ శీలుండగు పురూరవుండు మిత్రావరుణ శాపంబున భాగ్యంబగు స్వర్గంబు విడిచి యూర్వశి భూమిపై చరించు చుండీ యొక యరణ్యంబులో కోకిల మధుర స్వరంబుగా వీణా వాద్యంబు చేయుచుండెను.

పురూరవుండశ్వారూఢుండయి సపరిలుతసైన్యంబుతో వన విహారంబుసేయుచు నాధ్వనువిని తత్సమీపంబునకుబోయి పలుకరించి నాకు భార్యవు గావలయునని గోరిన రాజోత్తమా నేనొక సమయంబుగోరుద నేను పుత్రసమానంబుగా నీయురణ ద్వయంబును బెంచుచున్న దానవీటికి భయంబు జెందకుండ రక్షింపవలయు. మఱియు వీవు మైథునకాలంబున దప్పవినస్త్రీంచినె నాకంటికి కనపడగూడదు నీ యుచ్ఛిష్టంబునా కొసగ గూడదు. ఈ ప్రతిజ్ఞలు మూడును పాలించితివేని నీకు భార్యనై యభిమతంబులు దీర్తునని నతండియ్యకొని యూర్వశ్యను తనయిం

టకి దోడ్కొనివచ్చి సరస్వతీతీరంబున చైత్రరథాది యుద్యాన వనంబుల యథేష్టసుఖంబు లనుభవింపుచుండెను.

అంత నరువదివేలవత్సరములు గడిచె నిన్ని దినములూర్వశి రాక పోవుటకేమి హేతువనిదేవేంద్రుడడిగి విశ్వావసుండనుగంధర్వునితో దాని వెదకిదోడ్కొనిరమ్మని జెప్పిన నతడు వెదకి యున్నస్థలంబుగనుగొనియీ రాజుకు దీనికి సాంగత్య మెడబాపకున్న రాదని యొకనాటి రాత్రి జీమూతబంధురమయి వర్షప్రదమైయున్న సమయమునదాని పెంపుడుగొర్రియ లబట్టి గొనిపోవుటకై యుద్యోగించిన నాగొర్రియలరువ నూర్వసిమేల్కనిస్వతల్పగతుడగు రాజుతో కఠినమగు మాటలాడిన యతడుద్ధృతుడై నీరాత్రి-చీకటిలో దిగంబరుడనై పోయిన గానుపించదని తొందరజెంది కృపాణపాణియైపరుగెత్తి యాగంధర్వుల బాఁదోలి మందిరంబునకు వచ్చుచున్న మెరుపుగీతితో యారాజు దిగంబరుండై కనపడిన తత్క్షణంబున నూర్వశియంతర్హితయై తన నివాసంబునకరిగె.

రాజుగొర్రియలవిడిపించుచు సంతోషించుచువచ్చి వెదకిన నూర్వసితల్పంబుపై లేదనిచింతనొందుచు గొర్రియలజూడ బోయినవవియు గానరావయ్యె నంతట నాచక్రవర్తి విలపించుచు కఠపవనంబులలో బయలుదేరి కురుక్షేత్రంబునకుపోయి యచ్చటకమల సంకీర్ణంబగు నొక తటాకసమీపంబున నల్గురుప్సరులతో విహరింపుచున్న నూర్వశింగాంచి విలపించిన నోచక్రవర్తి నీవేల వెసరించెదవు నేనుగర్భవతినై యున్నదాననొక సంవత్సరంబుదాటిచ్చటికి విచ్చేయుము యొకరాత్రి నీమనోరథంబు దీర్చెదనని పలికిన నాతడొకయేడు దాటించి మరలబోయిన రాజుం గాంచి యో నృపాలా నన్ను గోరెద వేని యీ గంధర్వులం బ్రార్థింపుమనెను.

ఆగంధర్వులం జూచి యో దేవతలారా నేనీ యూర్వశిం బాసి యుండజాలా నాకుదయచేయవలయుననియడిగిన నూర్వశి నీకు దొరకదీ యగ్నిస్థాలిని యొసంగెదము. దీనినిగ్రహింపు మవ్వల నూర్వసిదొరకగల

దనియగ్నిస్థాలినిచ్చిన రాజు దీనవదనుండై మూషుని పోలికదీని నేనేమి సేయుదునని యాస్థాలి నరణ్యమధ్యంబున దిగవిడిచి స్వపురంబునకు బోయి యర్ధరాత్రివేళనే మూర్ఖుండనై యగ్నిస్థాలీవదలి వచ్చితినని తత్క్షణంబ చ్చటికిపోయి యగ్నిస్థాలిం గానక శమీగర్భంబగు యశ్వత్థంబునుం గాంచి దాని నగ్నిస్థానంబుగా నెంచి దీసి పట్టణంబునకుం గొనిపోయి నిరణిగావించి మథించి యుత్పన్నాగ్నిచే యజ్ఞంబు లాచరించి యూర్వశిని బొందగల నని శమీగర్భయశ్వత్థంబుదెచ్చి యరణిగావించి యగ్నిని మథించి వేద చోదితంబులగు యజ్ఞంబులు గావించి గంధర్వ లోకంబుజేరి యూర్వశీస హితుండై యనేకసౌఖ్యంబు లనుభవించుచుండె.

అంతనొకనాడు దేవేంద్రుని సభామంటపంబున రంభాద్యప్సరస్సంఘంబులతో నాడుచున్నట్టి యూర్వశియు నాట్యంబు జూపుచు గర్వించి పురూరవుం జూచిన యత్తఱి విలాసంబుగా గ్రిగంట దాని జూచె నా యిద్దరి యభిప్రాయంబులు గనుగొని నాట్యాచార్యుండగు తుంబురుండు కోపించి దేవసభలో మీరు వ్యతిక్రమంబు గావించితిరి గాన మీకిద్దఱికి వియోగంబుగా గలదని శాపం బొసంగె.

అంతట రాజేంద్రుండు విరహాక్రాంతుండై పురుహూతుని శరణం బువేడిన నింద్రుండు కరుణించి విచారించి నృపాలా నీకొక యుపాయం బుజెప్పెద గంధమాదనంబను యోగిబృందసేవ్యంబగు భుక్తిముక్తి ప్రదంబగు సకలపాపవినాశనంబగు సర్వాభీష్టప్రదంబగు సాధ్యామృతంబను తీర్థంబు గలదచ్చటికి నీవేగి స్నానంబు జేసితేని నీశాపవిమోచనంబగు స్వర్గలోకనివాసంబునుం గలిగిన మత్సన్నిధానంబులో సభామంటపప్రదేశంబున విహరించి గలవని జెప్పిన ప్రీతమానసుండై భూవల్లభుండు తత్క్షణంబున నాగంధమాదనంబునకుబోయి సాధ్యామృతతీర్థంబులో సుస్నాంతుండై శాపవిముక్తుండయ్యె గాన నా తీర్థంబులో స్నానంబుగావించి స్వర్గతీర్థంబునకు బోవలయు.



—※సర్వతీర్థ మాహాత్మ్యము.※—

ఈతీర్థంబునందు స్నానంబు జేసినవారికి సకలతీర్థావగాహన ఫలంబులు నుగాయత్రీపురశ్చరణ చేసిన ఫలంబునుచతుర్వేదపారాయణ ఫలంబు నుహరిహరపూజలొనర్చిన ఫలంబు నేకాదశీ ప్రభృతివ్రత నియమోపవాసంబులనె ఫలంబులు సమకూరునో సర్వతీర్థస్నానంబున నాతఫలంబు సిద్ధించుననిన సూతా దానికి సర్వతీర్థంబని పేరు యేవిధంబున వచ్చెనని యడిగిన మునీంద్రులారా పూర్వకాలంబున సుచరితుండను మునీంద్రుండొడ్భృగువంశ సంభవుండు యమనియమోపేతుండై దక్షిణసముద్రతీరంబున గంధమాదనపర్వతంబుమీద దేవదేవుడగు శంకరునుద్దేశించితపంబుగావించుచుత్రికాల స్నానంబొనరింపుచు నతిశుష్కఫలంబూజించుచుజలాహారుండయి వాయుభక్షణుండయి శీతోష్ణసుఖదుఃఖంబుల కోర్చి భస్మత్రిపుండ్రాంకితఫాల తల్పుండయి జాబాలోపనిషత్ప్రకారంబున రుద్రాక్షమాలికా ధారణంబు సేయుచు తపంబు గావింపుచుండె.

అంత మహేశ్వరుండు కరుణాయత్తచిత్తుండై భూతసంఘసేవితుడై జటామండల సుందరుండై భస్మభాసురశరీరుడై వామార్ధజాని కోటిసూర్యప్రభా విజిత మహాతేజోవిరాజమానుడై శేష వాసుకి ప్రభృతిమహానాగభూషణాలంకారుడై వృషభవాహనుడై యామునీంద్రునెదుటనిలిచి యామునికి తాపసింబు లొసగినబ్రాహ్మణుండు మహానందపానిరావార హూర్న్నతమగ్నుండై లేచి బగు సదాశివుని రూపంబుకన్నులనిండగాంచి స్తుతించెను.

ఓ మహాదేవా నీవు బ్రహ్మాది సురసేవ్యుండవు త్రిపురనాశకుండవు యమనాశనకారివి కామారివి సంసారక్లేశముక్తుండవు భూతపాలకుండవు పురుషుండవవ్యయుండవు త్రిలోచనుండవు భక్తరక్షణదక్షుండవు వ్యోమకేశుండవు కారుణ్యవిగ్రహుండవు నీలకంఠుండవు మహావీరుండవు పరమానంద విగ్రహుండవు గంగాధరుండవు శర్వుండవు కైలాసనాథుండవు నిన్ను గొనియాడ నాతరంబె నన్నుం గాచి కృపాదృష్టి రక్షింపుమని యనేక విధంబుల బొగడిన నీలకంఠుండు ప్రీతుండై ప్రత్యక్షమయ్యెను.

ఓమునీంద్రా నీతపంబునకు మెచ్చి నీయభీష్టంబు నిచ్చుటకు వచ్చితి నీవేమి వరంబుఁ గోరెదవని యడిగిన నో మహేశా పార్వతీప్రాణనాయకుండవు సర్వతీర్థంబులలో స్నానంబు సేయు కోరిక గలిగియు బోవ శక్తి జాలక నీపాదంబులు సేవించితి నాకోర్కె దీర్పవేయని బ్రాహ్మణుండు విలపించిన నో భూసురా వేరెవరికు వరప్రదాతనగుచున్న సేవించిన వారికి కొదవ లుండవు నీమనోభీష్ట ప్రకారంబు నీవు నిర్మించిన యీతీర్థంబులో సర్వతీర్థంబులు సన్నిధించునట్లు వరంబిచ్చితిమి నీకు దేహాంతంబున ముక్తిలేదనియను గ్రహించెను.

ఆమహాదేవుని ప్రసాదంబున గంగా గోదావరీ గోమతీ యమునా కృష్ణా కావేర్యాదిపుణ్యనదీసంఘంబులు తీర్థంబులో మిశ్రమంబులై విశ్రమించుటచే నానదీసర్వతీర్థంబని దానికి త్రైలోక్య విశ్రుతనామంబు గలిగె. మరియు హాయనంబు యమాయానుండై దీనియందు స్నానంబగుటచే దీనికి మానస తీర్థంబనియును నామంబు గలిగెను ప్రకాశించు సిద్ధపథంబు నం బోసరించి ముక్తుండవగుదువు.


మాయమగ్రహంబున నీతీర్థంబులో స్నానము చేసినవారలెంతయు జ్ఞానులయిన మూర్ఖులయిన పాతకులయిన నెవ్వరైనను నిత్యంబగు నిర్వాణ పదంబునొందుదురు సంసారసాగర తారణ కారణంబగు నని యీసతిచ్చి పరమేశ్వరుండుత్తరక్షణంబున నందె నాచరితుండు పరమేశ్వరుని యాజ్ఞాప్రకారంబు తీర్థస్నానంబు గావించి పరాభిముక్తుండయి తరుణుండును సుందర



స్వరూపుండయ్యె మహాదేవుని చిత్రప్రకారం బాతీర్థంబులో బహుకాలం బునివాసంబుజేసి యాతీర్థ ప్రభావంబున కాలాంతరంబున నీశ్వరసాయుజ్యంబుఁబొందెఁగాన మునీంద్రులారా యవశ్యంబు నత్తీర్థంబులో స్నానంబు గావించి బ్రహ్మ హత్యాది పాపనాశన కరంబగు ధనుష్కోటికి పోవలయును.

—*ధనుష్కోటితీర్థ మాహాత్మ్యము.*—

ఆది మహాపాపనాశతీర్థంబు నాతీర్థనామస్మరణ మాత్రంబున పాపంబులు బాయు నందులో స్నానంబుజేయువారి కెంత పుణ్యంబుగలదో భగవంతునకే తెలుసు తదవగాహనంబు నేయువారలు, తామిస్రమాంబును,



—*నరకంబుల పేరు.*—

నంధతామిస్రంబును రౌరవంబును మహారౌరవంబును కుంభీపాకంబును కాలసూత్రంబును అసిపత్రంబును. క్రిమిభక్షణంబును, అంధకూపంబును నరంకశంబును, శాల్మలియు లాలాభక్షణంబును, ప్రాణ్మిబాలంబును,తూర

కమద్ధిపానంబును, పూయాసృగ్భోజనంబును, రక్షోగణాశనంబును దావశూకాశనంబును, తిరోధానాభిధంబును మాచీముఖంబును, విషాగ్నిపీడనంబును తప్తాగారకంబును, ప్రతప్తసికతా పానంబును, తప్తాయపిండభక్షణంబును, తప్తాయః పురుషాలింగనంబును- తప్తాయ స్త్రీనిషేషణంబును, ప్రతప్తయ్యా రోహణంబును, క్రకచ భేదనంబును నరకంబులం బడుదురు.

యష్టావింశతి సంఖ్యాకంబులగు నరకంబులబాధలు ధనుష్కోటిలో స్నానంబు జేయని వార లనుభవించగలరని సూతుండు జెప్పిన సూతా

—*ఏపాపము చేసినవారే నరకంబులో బడుదురో దానివివరణా.*—

ఈనరకంబులు విస్తారంబుగా జెప్పితివేపాపంబు జేసినవారలే నరకంబులో సీడలబడుదురు. దానిమర్మంబులు జెప్పుమనిన.

మునులారా అగమ్యాగమనంబు జేసినవాడు పురుషుండయిన స్త్రీయైన తప్తాయః పిండాలింగనంబున బాధనొంది సూచీముఖ నరకంబులో ద్రోయబడును.

—*సర్వజంతువధంబొవర్చినవాడు శాల్మలినరకంబులోపడును.*—

మఱియు నెవ్వండైన వృషలీసంగమం బొనర్చి దురాచారుండైన వాని పూయవిష్టమూత్ర రక్తశ్లేష్మ పిత్తాదిపూరితంబగు భీభత్స నరకంబున ద్రోయంబడు.

మునీంద్రులారా తనయజమానిని జంపి యతని ధనాదులు హరించినవాడు స్వామిద్రోహియంధతామిస్రంబులో బడియుండును.

భూతద్రోహంబు జేసి తనకుటుంబరక్షణ చేయువాడు సర్వసంకులంబగు నరకంబులో ద్రోయబడును.

పశుపక్షిమృగాదుల నేదర పోషణార్థంబుకై జంపినవాడు క్రవ్యాదపీడిత స్థల స్తంభకుంభీపాక నరకంబుల ద్రోయంబడును.

వేదమార్గం బుల్లంఘించి కుమార్గ ప్రవర్తకుం డైనవాడు ఘోరంబగు నసిపత్రవన నరకంబుల ద్రోయంబడు.

యే నృపాలుండైన నధర్మంబున శిక్ష నొనర్చునేని ప్రసూకరముఖనరకంబున బాధనొందును.

దైవాధీన ప్రాణుల హింసించిన పాపాత్ముం డంధకూప నరకంబులో బడును.

పంక్తిభేదం బొనరించి స్వాదుపదార్థంబు లనుభవించినవాడును పంచయజ్ఞంబు లొనరించనివాడును క్రిమిభోజనుండై క్రిమిభక్షితుండై క్రిమిరూపుండై క్రిమిసంకులంబగు నరకంబులో ద్రోయబడును.

మరియు నెవ్వ మనుజుండయినను దుష్టుండై వృషలీసంగం బొనర్చి త్యక్తలజ్జుండును శౌచాద్యాచార రహితుండై పశుప్రాయుండై ప్రవర్తిలు నతండు పూయవిష్ఠమూత్రాసృక్శ్లేష్మపిత్తాది పూరితంబగు అతిభీభత్స నరకంబున ద్రోయంబడు నతండయిన ధనుష్కోటియం దవగాహనం బొనర్చెనేని యీనరక బాధల బొందడు మరియును నెన్ని నరకంబులు గలవా నరకంబుల సేతుస్నానం బొనర్చిన నరుండు నరకములయందు పడడు మరియును ధనుష్కోటి స్నానం బొనర్చిన మనుజుండు అశ్వమేధఫలంబు నొందు మరియు ధనుష్కోటి స్నాన ప్రభావంబున ఆత్మవిద్యయు చతుర్విధ భక్తియు గలుగు బుద్ధి పాపరహితంబుగా నేరదు. దుఃఖంబు గలుగదు మని ప్రకాశించు మరియు తులాపురుష గో సహస్రదానంబుల నరుండే ఫలంబు నొందునో నది ధనుష్కోటిస్నానంబున నొందును మరియు నాతీర్థస్నానంబువలన బ్రహ్మహత్య సురాపానయుతంబును గురుదారగమనాయుతంబును స్తేయాయుతంబును తత్సంసర్గకోటులు తత్సమాన దోషపుంజంబులు సకలంబును నాశనంబు నొందు యీవిషయంబునకై సంశయంబువలను జిహ్వాగ్రంబున తప్పంబగు పరిశోధించి జెప్పంజాలదుయెవ్వండయిన నీవాదంబ బద్ధవాదంబని వక్కాణించునతండు సర్వకర్మబహిష్కృతుండగు శంకరుండని చెప్పంబడు లోకంబున సర్వపాతక నాశంబు

ను అద్వైతజ్ఞాన ప్రదంబును భుక్తిముక్తిదంబునుయిష్టకామప్రదంబును అజ్ఞాన నాశనంబగు ధనుష్కోటిగల్గియుండ మనుజాధముండా తీర్థంబు మాని యితరంబుల సేవించుటయే మూర్ఖత్వంబు మఱియు నా తీర్థప్రభావంబే వచింపజాలనందుస్నానంబొనర్చిన వారలకు నరక భయంబులేదు. యెవ్వరైనను ధనుష్కోటియందు స్నానంబొనర్చి యనుస్మరించినస్తుతించిన స్పృశించిన నమస్కరించిన వారలు మరల జన్మంబునొందరు మాతృస్తన్యపానంబొనర్పరనిన విని శౌనకాది మునీంద్రు లిట్లనిరి.

మునీంద్రులారా పాపంబులగణ్యంబులు నరకంబుల సంఖ్యాతంబులు వెయ్యిసంవత్సరంబులు జెప్పిన దరిగవు. ముఖ్యంబగుమాటతిచెప్పెద నెన్నిపాపంబులు జేసిన నరుండైనను ధనుష్కోటిలో స్నానంబుజేసినేనియు బ్రహ్మహత్యా గురు దారాగమన సురాపాన స్వర్ణస్తేయాది మహాపాతకంబులైనను నిముషంబులో నాశనంబగును.

ఈవిషయంబై తప్పనంశు జిహ్వాగ్రంబుపై నుంచుకొని ప్రమాణపూర్వకంబుగా జెప్పగలను యే నరాధముండు ధనుష్కోటి స్నానంబు మాని సంచరించునో వానిమూర్ఖంబునకు దరిలేదని జెప్పినసూతా యా తీర్థంబునకు ధనుష్కోటినామంబెట్లుగి సంభవించెనని యడిగెను.

ఓమునులారా శ్రీరామచంద్రుండు రావణాసురునివధించి విభీషణునకు పట్టాభిషేకంబుజేసి యందరితో సేతువుమీద పాదగమంబునవచ్చుచున్న సమయంబులో విభీషణుండు మ్రొక్కి రాఘవా యీ సేతువు నిలిచియుండెనేని శత్రువు లెవరైననీమార్గంబున సులభంబుగా రాకడకు సాధ్యంబు దీని కేమి యుపాయంబని ప్రార్థించిన సర్వజ్ఞుండగు రామభద్రుండు దయావంతుండయి విభీషణా దీని కుపాయంబు కల్పింతు మని తన ధనుష్కోటచే సేతువు ఛేదించిన నది ధనుష్కోటి యని లోకప్రసిద్ధ గాంచి యుత్తమతీర్థంబయ్యె నర్మదాతీరంబున తపంబున గంగాతీరంబున మరణంబున కురుక్షేత్రంబున దానంబున బ్రహ్మహత్యాది పాపనాశ బు

లగు నిక్కడ దర్శనమాత్రంబున నన్నియుగలుగు ధనుష్కోటికి సమతీర్థంబు భూలోకములోలేదు.

తదుక్తం స్కాందే। శ్లో॥ రామనాథధనుష్కోటౌ మాఘమాసే నమస్తుయః। స్నాత్వారతేశినరాత్రౌచ నిరాహారో జితేంద్రియఇతి॥

తథాచ॥ యస్స్నానపయోధనుష్కోట నర్థోదయ మహోదయే తస్యవశ్యాస్త్రయోదేవాః బ్రహ్మవిష్ణు మహేశ్వరాః॥

చంద్రసూర్యోపరాగేషు ధనుష్కోట్యవగాహనం। బ్రహ్మహత్యా
దిపాపానాం ప్రాయశ్చిత్తమితీరితం।

అతస్సర్వ ప్రయత్నేన సంస్నాతవ్యా మునీశ్వరాః। ధనుష్కోటి మహాపుణ్యాం భుక్తిముక్తిఫలప్రద॥

తత్రగత్వా పితృభ్యశ్చ కరుధ్యం పిండదాపనం। ఆకల్పమపి తృప్తి స్స్యాద్యత్ర పిండప్రదాపనాత్॥

ద్రోణాచార్య సుతశ్చోర మశ్వత్థామా మునీశ్వరాః సుప్తమారణదోషేణ ఘోరేణ ముముక్షే నాదితి॥

వింటిరా మునీంద్రులారా మహాపాతకనాశకంబును భుక్తిముక్తిప్రదంబగునని చెప్పిన సూతా యశ్వత్థామకు దోషంబెట్లు సంభవించె పరిహారంబెట్లయ్యె మాకువినుపుంపుమనిన మునులారా కురుపాండవయుద్ధంబు సాంతంబైన వెనక దుర్యోధనుని సైన్యంబులో కృపాశ్వత్థామకృతవర్మలు ముగ్గురు శేషించి వారు తొలిగి దుర్యోధనుండు తొలిగి యొక హ్రదంబులో జలస్తంభనచే కానరాక మునిగియుండగా పాండవులు కృష్ణమూర్తియు వెదుకుచుబోయి భీముని వంటశాలలోకి మత్స్యంబులు దెచ్చె బెస్తవాళ్ళచే నాతనిమర్మంబుగని యచ్చటికి పోయి యనేకంబులగుమాటలువినిపించిన రోషంబున వచ్చి భీమునితో గదాయుద్ధంబుజేసె.

అప్పుడు తొడలు విరిగిపడిన తదనంతరంబున శ్రీకృష్ణమూర్తి యాలోచనప్రకారంబు దుర్యోధనుని శిబిరంబునకు భాండాగార రక్షణార్థంబు ధర్మరాజాదులరిగి రంపుమీద కృతవర్మ కృపాచార్యాశ్వత్థామలు

సూర్యాస్తమయంబైన వెనక వెదకుచు దుర్యోధనుని గాంచి పరస్పరం దుఃఖంబు నొందిన మీదట దుర్యోధను నిచ్చాప్రకారంబున నశ్వత్థామ రాత్రమా నేనుప్రతిజ్ఞ సేయుదు నపాండవంబు గావింతునని ప్రమాణంబు జేసి ముగ్గురు బయిలుదేరి ధర్మరాజు శిబిరమార్గంబు బట్టి చీకటిలో నొక విశాలంబగు న్యగ్రోధవృక్షంబు క్రింద విశ్రమించిరి.

కృతవర్మకృపాచార్యులలసి నిద్రజెంది రశ్వత్థామ కార్యాలోచనచే మనస్వాస్థ్యంబు జాలక చింతించుచుండె నంత యర్ధరాత్రి నొక యులూకంబు వచ్చి వటవృక్షంబుపై విశ్రమించు చున్న కాకులం జీకాకుపరచి భీకరారావంబుతో కాకి మూకల బోకార్చిన కాకులశిరంబులు పాదంబులు ఖండంబులై పడుటజూచి యిదియొక మంచి యుపాయంబే కదా నిదురబోయెడి దృష్టద్యుమ్నాదుల సులభంబుగా ఘాతంబు బొందింతునని సంతసించి లేచి వారినిద్దరిని లేపి శిబిరంబుల సమీపంబునకు బోయిరి.

అంత కృపకృతవర్మల శిబిరద్వారంబున నుంచి యశ్వత్థామ చీకటి లోలోపలికి బోయి దృష్టద్యుమ్నుని రొమ్ముమీద గూర్చుండి పిడికిటిపాటుతో నతని కంఠంబు గోసి తండ్రిపగ దీర్చి తమపరి శిఖండిని యుధామన్యు యుత్తమోజుల నైదుగురు పాండవులు మొదలగు హతశేషంబులయిన మూడు కోట్లమందిని గుర్రంబు లేనుగులతో నిశ్శేషంబుగా నేలగలిపె నంతట సన్నన భీమాదులు రాగలరని శంకించి కృతవర్మకృపాచార్యులొక మొగంబై పోయిరి యశ్వత్థామ నర్మదాతీరంబున ఋషిగ్రామంబులకుం బోయెను.

అచ్చట మహాత్ములగు బ్రాహ్మణోత్తములశ్వత్థామముఖంబు జూచి సుప్తబాలవృద్ధుల బలవన్మరణంబు గావించిన దోషయుక్తునిగా నెరింగి రేవాతీర బ్రాహ్మణులనేక వేలమంది యొక బ్రాహ్మణాధమా నిదురించు చున్న శిశువృద్ధాదుల వధించిన పాపివి నీముఖంబు జూడరాదు నిన్ను వలుకరించరాదు. నీతో ముచ్చటించిన వానికి పాపంబు లంటు గావున మా గ్రామంబులో నీవుండ కూడదు పొమ్మని బ్రాహ్మణోత్తములు నిషేధించి యశ్వత్థామను వెడలనడచిరి.

అట్లు మునీద్రులచే నిందితుండై చింతించుచు నిందుకు ప్రాయశ్చిత్తంబుగోరి వేదవ్యాసుని యాశ్రమంబుజేర నరిగి నమస్కారంబుజేసిన నో బ్రాహ్మణాధమా నీవు గోపయుక్తుండవుగాన సంభాషించ నర్హుండవుగాదు పోవలయునని నిరాకరించిన దుఃఖించి మహాత్మా నీనిష్కృతి నీవే వివరింపకున్న నాకు దిక్కెవ్వరని సలపించిన వేదవ్యాసమున యాచించి యీపాపంబునకు శృతిస్మృతులవలన పరిహారంబు గానరాదు గానియొక్కయుపాయంబు జెప్పెద వినుము.

దక్షిణ సముద్రతీరంబులో రామ సేతువులో ధనుష్కోటియను తీర్థంబు గలదందులో మాసమాత్రంబు శాస్త్రవిధిగా స్నానంబాచరించి పంచాక్షరీ జపంబు జేసితివేని పరిశుద్ధుండవగుదువు పొమ్మని జెప్పిన.

తదుక్తం స్కాందే। శ్లో॥ దక్షిణాంబు నిధౌపుణ్యే రామసేతౌవిముక్తిదే। ధనుష్కోటి రితిఖ్యాతం తీర్థమస్తి మహత్తరం

అస్తిపుణ్యతమం ప్రోక్తం మహాపాతకనాశనం। స్వర్గమోక్ష ప్రదం నృణాం బ్రహ్మహత్యాదిశోధకం॥

సర్వమంగళమాంగల్యం సర్వాభీష్టఫలప్రదం। పవిత్రాణాం పవిత్రం చతీర్థానాంచ మహోత్తమం॥


దుస్స్వప్న నాశనం పుంసాం సర్వక్లేశ నాశనం। అకాలమృత్యుశమనం పుణ్యం విజయకారణం॥

దారిద్ర్యనాశనం పుంసాం మహాయుర్వర్ధనముత్తమం। చిత్తశుద్ధిప్రశమన శాంతిదాంత్యాదికారణం॥

తత్రగత్వా ధనుష్కోటౌ రామసేతౌవిముక్తిదే। స్నానం కురుష్వ ద్రోణత్వం మాసమాత్రం నిరంతరం॥

జపపంచాక్షరం మంత్రం మహాపాతకనాశనం। సుత్తమారణాదోషాత్త్వం సద్యఃపూతో భవిష్యతీతి॥

ఇవ్విధంబున బాదరాయణుం డుపదేశించిన యశ్వత్థామ మన్యాసోక్త ప్రకారంబున నియమ పూర్వకంబుగా జరగించిన పరమేశ్వరుండు ప్రత్యక్షంబాయెను.



యశ్వత్థామ పాపవిముక్తుండై తపోవనంబుగిరి నేగెను సేంద్రులారా ధనుష్కోటిప్రభావం బగణ్యంబు సుమీ. మరియు నొక్క యితిహాసంబు జెప్పెద వినుండు. పూర్వకాలంబున చంద్రవంశ వర్ధనుండగు నందుండను మహారాజు సత్యవ్రతుండు దయాశీలుండు దాతయై ప్రజాపాలనంబు గావించి తన పుత్రుండగు ధర్మగుప్తునికి పట్టాభిషేకంబు జేసి జితేంద్రియుండయి నిరాహారుండయి వనంబులో తపంబు గావించుచుండె.

అంత ధర్మగుప్తుండు బుద్ధిమంతుడయి సకల సుగుణ సమృద్ధి బ్రాహ్మణ భక్తుండయి దానశీలుండయి ప్రజల బాలింపుచు నొకనాడు మృగయా వినోదంబున నరణ్యంబులు సంచరించుచు సూర్యాస్తమయంబైనసంధ్యావందనం బొనర్చి క్రూరమృగభయంబున నొకవృక్షంబుపై నెక్కి గూర్చుండె. నొకసింహముచే తరుమబడి యొక భల్లూకం బావృక్షారోహణంబు జేసె. నది జూచి రాజు భీతుండయిన నావృక్షంబున రాజ వెరవకుము నీకపకారం బొనర్ప సింహకబుచే బాధనొంది వచ్చితి నీవు సుఖంబుగా యుండుమని కొంత సేపటికి రాజా బాలుండవు నిద్రా పరితుండవైతివి నాతొడలపై పరుండుము నీసంరక్షణంబు గావించెదనని నమ్మించిన రాజు నిద్రించెను.

ఆ వెనుక సింహంబు ఓ భల్లూకమా నేనాకలితో శ్రమనొంది యున్నదాన నీరాజు మనల చంపగల యుద్దేశంబుచే వేటసర్గంబువగా వచ్చియున్నాడు గావున నతనిని క్రిందికి ద్రోసితివేని నాయాకలి సడలి నే

బోదు నీవు నీ నివాసమునకు బోవచ్చు ననుచు జెప్పిన మోమ్ము నగేంద్రా యీ బాలుండగు రాజు నమ్మి శయనించెను. మిత్రద్రోహులు జాల నేరాపము లైన నిష్కృతులు గలవుగాని విశ్వాసఘాతక పాపమునకు ప్రాయశ్చిత్తము లేదు. నన్ను నిర్బంధించవద్దని జెప్పె నంత కొంతసేపటికి రాజు మేల్కాంచెనపిదప భల్లూకంబు రాజును నమ్మి నిద్దుర బోయె నా సమయంబున సింహంబు రాజా యిది క్రూరమృగంబు నా భయమునకు వెంబడిన్యంబు జాగింపదాని నీ వొక్కరుండవైన భక్షించిన నిలచునా.

కావున భల్లూకమును క్రిందికి ద్రోయుము దాని భక్షించి నేనో యున్నా పై నీవు సుఖముగా [illegible] బోవచ్చు ననిన రాజకుమారుండును సంతోషించి యిది మంచి యుపాయంబని తలంచి వాని భల్లూకము క్రిందికి ద్రోసెను [illegible] మహాపాతకము [illegible] రాజు [illegible] చి రాజువిం [illegible] విశ్వాసఘాతకులకు ద్రోహము చేసిన పాపము [illegible] సుమీ వినుము.

శ్లో॥ విశ్వాసఘాతకస్యోక్తే మహాకష్టాధనం [illegible] । సహాముత్ర ప్రమహాపాపం నశ్యేన్న [illegible] ॥

బ్రహ్మహత్యాది పాపానాం కస్య [illegible] నిష్కృతిర్భవేత్ । విశ్వాసఘాతినాంపాపం ననశ్యేత్ కల్పకోటిభిరపి ॥

ఇవ్విధంబున శాస్త్రంబులగలవుగాన మిత్రద్రోహి [illegible] భూమిలో సంచరింపుమని శాపమిచ్చి సింహము [illegible] యమ్మహానగేంద్రా నన్నమ్మినరము [illegible] పోషింపవలసె యీ [illegible] వి [illegible] వానేను [illegible] కాష్ఠము [illegible] నామంబుగలవాడనైన [illegible] నీచే [illegible] చేసింహంబు [illegible] భ్రమించుచు [illegible] ధనము [illegible] భార్యలాగూడి [illegible] గల్పించి గౌతమ మహాముని యొకానొకసమయంబున సింహంబు గమ్మని [illegible] పించిన [illegible] వనించిన [illegible] విముక్తి [illegible] గంధర్వరూపంబునొంది గౌతముండు ధ్యానకాష్ఠుని [illegible] ముఖుండవ

గుమసని చెప్పిన మాటసత్యంబాయనిన సంతోషించి విమానారూఢుం డయి వినోదంబున కుబేరుని జేరంబోయె.

ఆ భిక్షుకముచు సాపంబు నొంది యనా రూపంబు దాల్చెనం తట రాజపుత్రుండు మన్మత్తుండై పిచ్చివాని రీతి లోకములో దిరుగుచుండి దైవానుగ్రహంబున తనతండ్రియగువాడుమని యాశ్రమంబు జేరియున్నస్తుని రీతిసాచరించు వాడు నతని తనకుమారునిగా నెరిగి యడిగిన వృత్తాంతం బంతయు జెప్పినవిని చింతించి జైమిని మహామునికడకు దోడ్కొనిపోయి పాదములపై వ్రాలి కథయంతయు జెప్పిన న్యాయన శాస్త్రుని శాపముద్రిప్ప శక్యంబు గాదుగాని దక్షిణ సముద్రములో రామసేతువునందు ధనుష్కోటి లో స్నానము చేయించిన పవిత్రుండగునది మహాపుణ్యతీర్థమని చెప్పిన నామునీంద్రునకు నమస్కారంబు గావించి నందు నాక్షణంబున పుత్ర సహితుండై ధనుష్కోటికేగి పుత్రసహితుండై యుస్నానంబు జేసినపుడును మన్మాదంబు మాని బుద్ధిమంతుడయ్యె.

అంతట నంచునను తపోవనంబున కరిగె ధర్మగుప్తుండనేకదానం బులు ధనుష్కోటిలో గావించి రామనాథస్వామి దర్శనంబుజేసి సంతుష్టచి త్తుండయి నిజనగరంబునకు బోయి రాజ్యంబు నేలుచుండె వింటిరా మునులా రా ధనుష్కోటి మహిమ మరియొక్కటి వినిపించెద పూర్వకాలంబున రాఘవుండను బ్రాహ్మణోత్తముండజ్ఞానంబున పితృహత్య గావించి ధనుష్కో టిలో స్నానమాత్రంబున నాపాప నివృత్తిబొందెను. మరియొక వింతయి తిహాసంబు జెప్పెద సృగాలవానరసంవాదంబై నిలిన శ్మశానభూమిలో ని ద్దుగూడి వారిరువురు నక్కతో యుష్ణ్మహానవానరంబులో ప్రాంతిగంధాతి కుత్సితంబులగు సెనవమాంసంబులను భక్షించుచున నీ కష్టంబు లనుభవించుచు మెలంగకరెను.

పూర్వకాలంబున దేవశర్మయను బ్రాహ్మణపుత్రుండు వేదవే దాంగపారంగతుండై యుండియు నొకబ్రాహ్మణుని కడపద్వయ ధాన్యం బిచ్చెదనని వాగ్దత్తంబుజేసి యవ్వల పోప్రటచేతనక్కరైప్పుట్టి నీచంబనుభ

వించుచుంటి నో వారణాసీపురవాసులారా పూర్వకాలంబున వేదనాథుండను బ్రాహ్మణు నకు పుత్రుండనై బ్రాహ్మణాగ్రహారంబులో జొరబడి ద్రవ్యంబు హరించి నీచపా పంబున విప్ర వాసకుండ నైతిని.

ఏ పాపంబునకైన నిష్కృతి గలదుగాని బ్రాహ్మణ ద్రవ్యంబు హరించి చిరవాసక ప్రాయశ్చిత్తంబు లేదని సకలంబు సెప్పుచున్న సముదాయంబులై వారు గ్రామంబున కేగి బ్రాహ్మణ ధనంబు శివనామ వారాణసీ ... ధు ర్వపుండను బ్రాహ్మణు డపహరించి ... దేశాంతరము జనియె ... బడి యాతని దేహ ప్రాయశ్చిత్తంబు చెప్పుము ... చిన వాని పుత్రుండు చింతించి దేవ నిష్కృతి లేదుగాని పూర్వకాలంబున సుమతి యను నొక బ్రాహ్మణుడు ... కు బుద్ధియును ... బ్రాహ్మణ ద్రవ్యాపహారంబు ... రామసేతువునకు బోయి యందు స్నానం బొనరించి పాపంబులు నివృత్తి నొందె ... ధనుష్కోటి యందు స్నానంబు గావించిన నిచ జన్మ పాపంబు లగును. సుగతి నొందుననుచు జెప్పెను.

వారాణసీ పురంబున ... మొదలగు విషయం బులు ... బ్రాహ్మ ణుండు ... గాని బ్రాహ్మణుండు ... క్షేత్రాగ్రహారంబు ధనుష్కోటిలో స్నానంబు ... మహాపాతకవిశ దంబగానిరూపించుము ... సురాపానము స్తేయము బ్రహ్మ గురుతల్పగమనము హాపును తత్సంయోగి తత్పంచమః అనివారి సాంగత్యంబును జేసినవారు నా పాపాత్ములు ...

ఇట్టి పాపాత్ములతో నొక దినంబు సాంగత్యంబు గావించిన బ్రాహ్మణ్యంబులో చతుర్థాంశంబు నశించును.

రెండవ దినంబు గావించిన బ్రాహ్మణ్యంబులో భాగ త్రయంబు నశించును.

విపచతుష్టయుండైన పిమ్మట బ్రాహ్మణ్యాచారహీనుండగుచు నాబుగలసి శయనాశన భోజన మజ్జనాదులగలసెనేని తత్తుల్య పాతకుండయి దేహంబు లేదు.

కావున నాదురాచారుండు బ్రహ్మణ్యహీనుండగుచు బాహుళ్యంబువలన భేతాళగ్రస్తుండయిన తనశరీరం బెరుగక నున్మత్తుండయి యనేక దేశంబులుసంచరించుచు నైవానుగ్రహంబున ధనుష్కోటి తీర్థంబులో మునిగినంతమాత్రంబునను పూర్వస్మృతివచ్చి నేనుగంగాతీర వాసుండని యీజలతీర్థంబెందు కీతటపూరంబు వచ్చితినంచుఁ జింతింపుచుండె.

అంత నాసమీపంబున దత్తాత్రేయుండనుమహాయోగిం జూచి పాదాభివందనంబుచేసి యోమహాత్మా నాపేరు దురాచారుండు గంగాతీరవాసుండు నేనిచ్చటికెందుకువచ్చితినో తెలియదు మీరు సర్వజ్ఞులుగాన నాకు వివేకం బేర్పరుప వలయునని విలపించి నాదయామనుండు ముహూర్తమాత్రంబు చింతించి ఓయీ నీవు మహాపాతకుల సాంగత్యదోషంబున బ్రాహ్మణ్యహీనుండవై తినని భేతాళుండు న్నావహించెను మరియు ధనుష్కోటి తీర్థజలంబులునీపై బడుటచే పూర్వజ్ఞానంబుగలిగె పావపంజరవిముక్తుండవైతివి మహాపాపాత్ముల సాంగత్యదోషంబుహరించెనిన్ను పీడించిన భేతాళుండు పూర్వకాలంబున బ్రాహ్మణుండు బాద్రపద కృష్ణపక్షంబులో మహాలయంబు బొనరింపని పాపంబుచేతను భేతాళత్వంబు నొందెను ధనుష్కోటి దర్శనమాత్రంబున భేతాళ రూపంబువదలి విష్ణులోకప్రాప్తుండయ్యె.

—*మహాలయపక్ష శ్రాద్ధ ప్రకరణము.*—

లోకంబులోపలంబున బాద్రపదమాసంబులో మహాలయశ్రాద్ధం బొనరించనివారు దురాచారులు భేతాళదేహంబునొందుచు కతలమకురు సందేహంబు లేదు మహాలయ పక్షంబులో వేద వేదాంగపారగుండు శ్రోత్రియుండగు బ్రాహ్మణుని కొక్కనికైన నిద్దఱకైన ముగురకునల్గురకైన శ్రాద్ధవిధిపూర్వకముగా భోజనంబుబెట్టవలయు బాద్రపదబహుళవాశ్యమీ

ప్రవృద్ధిసూర్యుండు వృశ్చికరాశిలో ప్రవేశించువఱకు నాదినంబులు పితృపక్షంబుగా గణనసేయంబులని యెఱుంగవలయును.

భాద్రపదబహుళపాడ్యమీదినంబున శ్రాద్ధంబుజేసినవారలకు వీతిహోత్రుం డిష్టయుక్తార్థ్యంబు లొసంగు దేవతలుదశసహస్రవర్షంబులు తృప్తి బొందుదురు. మహాలయ శ్రాద్ధంబు చేయనివానికి గృహక్షేత్రారామాదులగ్ని హోత్రుండు దహించుం.

ద్వితీయాదినంబున మహాలయంబు సేసినవానికి పార్వతీనాథుండు సంతసించి సకలంబుస్వర్గంబులొసగి కైలాసవాసంబు నిచ్చును చేయనివాని పితరులు కాలసూత్రమహానరకంబున బడుదురు వానికిబ్రహ్మాదేశం బడుగును.

తృతీయాదినంబున గావించినవానికి కుబేరుండు సంతోషించి మహాభాగ్యంబిచ్చును బ్రహ్మ విష్ణు మహేశ్వరులువాని వెంట నుండుదురు పితరులు ముప్పదివేల కల్పంబులు తృప్తిబొందుదురు చెయ్యనివానికి దారిద్ర్యంబు సంభవించును.

చతుర్థదినంబున జేసినవానికి గణపతిప్రీతుండై విఘ్నంబులెల్ల దూరంబు సేయు పితృతృప్తి గలుగు. చేయనివానికి సకలకార్యంబులును విఘ్నంబులగును.

పంచమీశ్రాద్ధంబున లక్ష్మీదేవి ప్రీతిచే సకల భాగ్యంబులిచ్చి నాచంద్రతారకంబుగా కీర్తిగల్గును. గావించనివానియింట లక్ష్మి పార్వతులుండబోరు.

షష్ఠితిథియందు శ్రాద్ధంబు సేసిన షణ్ముఖుండు ప్రీతుండగును. పుత్రపౌత్రాభివృద్ధిగలుగు చేయనివానికి జ్వాలా నరకంబుదొరకును.

సప్తమీదినంబున శ్రాద్ధంబు జేసినను సూర్యుండు ప్రీతుండయి హిరణ్యాదులొసంగు చేయనివానికి క్షయరోగాది పీడగలుగును.

అష్టమీదినంబున మహాలయంబుచేసిన వానికి మహాదేవుని దయచే కైవల్యంబు కరస్థంబై యుండును. పదికోటికల్పంబులు పితృగణంబులు తృప్తులగుదురు. చేయనివానికి సకల భయంబులు సంభవించును.

నవమీదినంబున మహాలయంబుజేసిన మహిషాసురమర్దిని యగుదేవి ప్రసాదంబున దేహారోగ్యాదిభోగంబులనొందుచు సాయుజ్యంబుదొరకును. చేయనివానికి భూతప్రేతపిశాచబాధలు దగులును.

దశమీదినంబున మహాలయంబుజేసిన షోడశకళాపరిపూర్ణుండగు చంద్రుండు మహదైశ్వర్యంబులిచ్చు ధనధాన్యంబు లిచ్చు. జేయనివానికి కృషి భగ్నంబగు.

ఏకాదశినదినంబున మహాలయంబు చేసినవానికి మహాకాలరుద్రుండు ప్రీతుండయి సర్వదోష వినాశంబుజేయును. చేయనివానికి బ్రహ్మహత్యాదోషంబులు సంఘటించు శత్రుబాధ గలుగును.

ద్వాదశీ దినంబున మహాలయంబు చేసినవానికి వామనాఖ్యుండగు చతుర్భుజుండు ప్రీతుండై యుండు చతుర్దశ భువనంబులు సంతసించు శ్రీదేవి భూదేవులు సకలేప్సితంబు లొసంగుదురు. విష్ణుగదయగు కౌమోదకియు శస్త్రాస్త్రంబులు మాన్పును చక్రంబు విఘ్నచ్ఛేదనంబు సేయును. శంఖంబు క్షుధాది బాధలుమాన్పును చేయనివాడు మానవులచే బాధనొంది ... సంకటంబులొందును.

త్రయోదశీ దినంబున జేసినవానికి మన్మథుండు సంతోషించి ప్రసన్నంబైన వనితాభోగంబులు గలుగు, చేయనివాడు నపుంసకుండగు.

చతుర్దశియందు మహాలయంబు గావించిన సదాశివానుగ్రహపాత్రుండై యభీష్టంబుల బొందును. చేయనివాడు మహాపాపాత్ములతో తుల్యుండగును.

అమావాస్యయందు మహాలయంబు చేసినవానికి పితృగణంబులమృతపానంబుగా తృప్తినొందుదురు. బ్రహ్మలోకనివాసు లగుదురు

సంపత వృద్ధిగలుగును యునారావమాపతులిద్దరు సకలైశ్వర్యంబు లిత్తురు బ్రహ్మహత్యాదిపాపంబులు నాశనంబగును దేహాంతంబున బ్రహ్మ లోకానుసంధానంబు చే సాయుజ్య ప్రాప్తుండగును చేయనివాని పితరులు పుణ్యలోకంబుల నుండినను పతితులగుదురు సుగాతి నాశనంబగు.

ఓమునులారా భాద్రపదమాసంబు వచ్చిన పితృగణంబులు మా నామగోత్రంబులుచ్చరించి మాపుత్రులు బ్రాహ్మణుల కన్నంబు బెట్టుదురు. మాకు తృప్తిగల్గునని నృత్యంబు సేయుచుందురు భాద్రపద కృష్ణపక్ష ప్రతిపత్తు మొదలుకొని మహాలయంబున శ్రాద్ధంబు సేయుచు బ్రాహ్మణుల కభ్యాగతంబుగా వించి భక్ష్యభోజ్యాది సమృద్ధిగా భోజనంబు బెట్టినవారి పితృదేవత లంతకల్పాంతంబు సుధాపానసమంబుగాదృప్తి బొందుదురు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు తృప్తిబొందుదురు బహుభాషనంబు లేల భాద్రపద బహుళపక్షంబున మహాలయ శ్రాద్ధంబు గావించిన త్రిలోకంబులు తృప్తిబొందును పుత్రహీనులైనవారి వారి భార్యలు జేయవలను. జేయనిచో కులనాశనంబు వచ్చును అవశ్యంబు మహాలయంబు సేయవలెను.

దరిద్రుండయి ద్రవ్యంబు లేకపోయిన బ్రాహ్మణుల రాజుల వైశ్యుల భిక్షంబడిగి జేయనగును భిక్షంబును దొరకకున్న నరణ్యంబులోనికి బోయి పితృదేవతలారా దారిద్ర్యండను భిక్షంబెట్టిన దొరకదాయనని రోదనంబు సేయుచు తనహస్తంబుల నుదుటంబుపై కొట్టుకొనుచు మహాధ్వనితో నేడ్చినవాని పితరు లప్పుడు తృప్తి బొందుదురు.

గావున పితరులు శ్రాద్ధకాలంబున తమ గృహంబు నాశ్రయించి యుందరు. (సుతులు జేనివారికి గతులు లేవనినట్లు) సుతులు శ్రాద్ధకాలంబుల పితరుల తృప్తి బొందించక పోయిన వారు శాపమిచ్చి గృహంబు వెడల వారివారి నివాసంబులకు పోదురు. కాబట్టి పితరుల శ్రాద్ధకాలంబుల తృప్తులం జేయుట సుతులకు కర్తవ్యంబు.

మహాలయంబు జేసెనేనియు సకలతీర్థఫలంబును సకలయజ్ఞఫలంబును తులాపురుషాది దానఫలంబును చాంద్రాయణాది వ్రతఫలంబును చతుర్వేద పారాయణ ఫలంబును గాయత్ర్యాది మహామంత్ర జపఫలంబును సకలేతిహాస పురాణపారాయణఫలంబును బ్రహ్మవిష్ణు మహేశ్వర లోక ప్రాప్తి కారణ ఫలంబును సకలేప్సిత ప్రదంబును మహాఫల దాయంబగును.

వినుండు మునులారా పూర్వకాలంబున యయాతి దుష్యంత భరత నల హరిశ్చంద్ర కార్తవీర్యార్జున దశరథాంబరీష శ్రీరామ ధర్మరాజాదులు మహాలయంబులు గావించి వారివారి శత్రుబాధల నష్టంబులబాసి పుత్రసంపత్తిగాంచి రాజ్యస్థాపితులై కీర్తిమంతులై భోగభాగ్యంబులనుభవించి స్వర్గాది పుణ్యలోకంబుల నివాసంబులు జేసి మఱియును వసిష్ఠాత్రి భృగు గౌతమాంగీరస దుర్వాస కాశ్యప భరద్వాజ విశ్వామిత్రాగస్త్యపరాశరమృకండు ప్రభృతిమహామునులందరు మహాలయశ్రాద్ధంబు లొనరించియణిమాద్యష్టైశ్వర్య సిద్ధులంబొంది జీవన్ముక్తులై విలసిల్లిరి

కావున నైశ్వర్యంబు గోరినవారలు మహాలయశ్రాద్ధంబుగావించుట యవశ్యకరణీయంబు నట్లుగావింపనివారలు భయంకరరూపంబులొందుదురు ఓ దురాచారా పూర్వజన్మంబున నీవు మహాలయశ్రాద్ధంబొనర్పని కారణంబున భేతాళగ్రస్తుండవైతివి దైవయోగమున ధనుష్కోటి తీర్థంబులు సేవింపబడుటచే నింతజ్ఞానంబుగలిగె.

తదుక్తంచస్కాందే॥ శ్లో॥ విప్రనిందాకృతాం నౄణాం ప్రాయశ్చిత్తమితీరితం। శూద్రాన్నవిరతానాంచ శ్రుతినిందారతాత్మనాం ॥

కన్యావిక్రయిణాంవిప్రాః క్రయవిక్రయిణాంతథా। వేదవిక్రయిణాందేవవిక్రయైనిరతాత్మనాం.

విశ్వాసఘాతుకానాంచ కృతఘ్నానాంనృణామపి। భ్రాతృభార్యారతానాంచ ధరవిక్రయిణాంతథా।

తీర్థవిక్రియినాంపుంసాం ప్రాయశ్చిత్తంనవిద్యతే। తేషాంపాపా వినశ్యంతి ధనుష్కోటినిమజ్జనాత్॥

మాతృద్రోహాపితృద్రోహాయతిద్రోహరతాత్మనాం।గురునిందాపకానాంచ శివనిందాపరాత్మనాం॥

సత్కథాదూషకానాంచప్రాయశ్చిత్తంనవిద్యతే। తేషాంచాత్రధనుష్కోటౌ స్నానాచ్ఛుద్ధిర్భవిష్యతి।

ఏవంచ॥కథితంవిప్రాః ధనుష్కోటిస్తువైభవం। యస్స్నాత్వాసర్వపాపేభ్యో ముచ్యతేమానవోభువీతి॥

వింటిరా మునులార ధనుష్కోటిమాహాత్మ్యంబు స్కాంద పురాణంబులో జెప్పిన విస్తారగ్రంథంబంతయు వివరించిన బహుదినంబులుగానలెను మీరు సకల తీర్థయాత్రా సంగ్రహంబు వినగోరిన వారుగావున గ్రంథబాహుళ్యంబగు సంక్షేపరూపంబుగా స్థాలీపులాన్యాయంబుగా దాని మాహాత్మ్యబంతయు గ్రహించవలెను.

—క్షీరకుండమాహాత్మ్యము.—

మహనీయగుణాఢ్యులగు శౌనకాదిమునీంద్రులను సకలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండగు సూతుండిట్లనియె. ఓ మునీంద్రులారా రామసేతువునగల తీర్థంబులలో ముఖ్యంబు వెలయు చతుస్సుందలగు రువదినాలుగు తీర్థంబుల గొంతగురుంగించితిని. ఇక మీకు నేమిని యికను తెరవ రెరుగింపుడనిన శౌనకాదులిట్లనిరి. ఒహోసూతా పవిత్ర తీర్థస మీపంబుననుండు క్షీరకుండతీర్థంబున కానామధేయంబెట్లుగల్గె. దివ్యవైభవంబెలాగు సవిస్తరంబుగా నెరుగింపు మని వేడినసూతుం డిట్లనియె. ఓమునీంద్రులారా దేవీపురపశ్చిమంబైన ఫుల్లగ్రామంబున నొకపవిత్రదేశంబుగల యచటనుండి శ్రీరామచంద్రుండు లవణసముద్రంబులో సేతుబంధనప్రారంభముగావించె తత్తీరంబున దర్భశయనమొనర్చిన ధ్యానంబులొనర్చినవహాత్రంబున సకలపాపక్షయకరంబగు క్షీరకుండంబుగలదు దానిప్రభా

వం బెరిగించెద పూర్వకాలంబున వేదోక్తాచారసంపన్నుండగు ముద్గలుండను మునీంద్రుండు దక్షిణసాగరప్రాంతస్థిత ఫుల్లగ్రామసమీపంబున నారాయణ ప్రీతికరంబగు యజ్ఞంబు గావించుచుండ.

శ్రీమన్నారాయణుండు పీతాంబరధరుండై శంఖచక్ర కౌస్తుభాది భూషణ భూషితుండై శ్రీదేవి భూదేవీసహితుండై ముద్గలునకు ప్రత్యక్షంబైన సాష్టాంగుండై యిట్లని స్తుతించెను.



లక్ష్మీవిరాజితోరస్కుండవును కాలమేఘసమప్రభుండవును పీతాంబరవిరాజితుండవును కౌస్తుభాలంకృతకంఠుండవును శంఖచక్రగదాపద్మ విరాజిత చతుర్భుజుండవును వినతానందనోపరిగతుండవు పుండరీకాక్షుం గాంచి భక్తిపరవశుండై పులకాంకిత విగ్రహుండగుచు ఓ నారాయణా నీవు సకల జగన్నిర్మాతవు తత్పాలకుండవు తత్సంహర్తవు మత్స్యకూర్మ వివిధావతారుండవు వరాహనారసింహ వామనజామదగ్న్య రాఘవబలభద్రకల్క్యాదినానారూపధారివి విజ్ఞానస్వరూపుండవు నిన్ను నేనెట్లు స్తుతియింతు నాదరంబో నిర్లజ్జుండ కృతఘ్నుండ క్రూరుండ పిశునుండ డాంభికుండ నేనట్టి పరద్రవ్య పరక్షేత్రలోలుడను నన్నుం గరుణాదృష్టి నవలోకించి రక్షింపుమని వేడిన.

ముద్గలః। ప్రథమం జగత్సృష్టిః। పాలకాయతతః పరం। సంహర్త్రీ చ తతః పశ్చాత్ నమో నారాయణాయతే॥

నమోంతత్వ స్వరూపాయ కరుణాయిచిదాత్మనే । నమోవరాహ వపుషేనమః పంచాస్యరూపిణే।

వాసుదేవాయనమస్తుభ్యంజమదగ్నిసుతాయతే । రాఘవాయనమస్తుభ్యం బలభద్రాయతేనమః॥

కృష్ణాయకలయేతుభ్యంనమో విజ్ఞానరూపిణే । రక్షమాంకరుణాసింధో నారాయణజగత్పతే।

నిర్లజ్జంకృపణంక్రూరం పిశునండాంబికం కృశం । పరదారపరద్రవ్యపరక్షేత్రైకలోలుపం। అసూయావిష్టహృదయంమాంగతంకృపయాహరే॥

శ్రీవిష్ణుండు ముద్గలస్తోత్రంబునకు సంతుష్టుండై వరంబు వేడుమనిన నారాయణా మీదర్శనంబుకంటె వేఱొక్కవరం బేమియున్నదైనను నాకు సాయంప్రాతఃకాలములయందు యోగాభ్యాసంబు చేయునిచ్ఛ గలిగిన దానివిష్ణువు విప్రు ననుగ్రహించి ... [illegible] ... దామని కామధేనువును రప్పించి శిరంబుతో సంఘమును యాజ్ఞ యిచ్చిన తత్ప్రకారంబున జరించి. దానిచేసర్గదానకర్మంబు నామంబు చ్చట స్నానంబు జేసినవారికి మహాఫలంబు మఱియు గాయత్రీ సావిత్రీ తీర్థంబులు మహాపాతకంబులు వారి ... [illegible] ... బవశ్యకర్తవ్యంబు

ఓ మునీంద్రా నీయజ్ఞంబున పరిత్యక్తరూపంబున హవిర్భోజనంబు గావింప నేతెంచితినని ముద్గలుండు సంతోషంబునొంది యిట్లనియె. ఓరమానాయకా నేధన్యుండనైతి నత్పత్నియు సుతులును కృతార్థులైరి నాజన్మంబును తపంబును వంశమంబును భాగ్యంబు నొందెయోగాదృలుమనంబున నిరంతరంబును దలంచుచుండునిపుసాక్షాత్కారంబు నొందితివి మదీయక్రతుకాలంబు సఫలంబయ్యెననుచు ఆవాహనాసనాది షోడశోపచారంబులం బూజించిన హరియుం బ్రీతుండయి హవిస్సునుభుజించి తృప్తిం బొందె నంత నగ్నియు సకలామర సంఘంబులు చరాచరా

త్మకంబులగు జకంబులన్నియు తృప్తిబొందె నాసమయంబున లక్ష్మీకాంతుండు ముద్గలుం గాంచి ప్రీతుండయి వరంబు వేడుమనిన నత్తం డిట్లనియె.

ఓ రమానాయకా నీవు నిత్యతృప్తుండవై భుజించుటవలనం గృతార్థుండనైతి నింకవరంబొండెద్ది గలదయినను నీయందు నిశ్చలంబును నిష్కపటంబగు భక్తిం బ్రసాదింపుము మరియును బ్రతిదినంబును బ్రాతస్సాయంకాలంబుల పయోహోమంబు గావించుట శ్రుతిచోదితంబు గాన నేతత్ప్రీతింగోరి సురభీక్షీరంబున నిత్యంబు హోమంబు గావింపగోరెద నేనిగ్రనుండ నాకెప్పుడు సురభిక్షీరంబు గల్గునట్లు ప్రసాదింపుమని వేడిన నారాయణుండు అమృతాశనుండగు విశ్వకర్మను రావించి స్ఫటికశిలా భేదంబుల నొకసరోవరంబు నిర్మింపుమని యాజ్ఞాపింప నత్తం డొనర్ప సురభి రావించి యత్తండు మద్భక్తుండు మత్ప్రీతిం గోరి నిరంతరంబు పయోహోమంబొనర్పం గోరుండని నీవీసరోవరంబును సాయం ప్రాతః కాలంబుల నరుదెంచి పయఃపూరంబు ప్రసాదింపు మిత్తండు దానం హోమంబుగావించుచుండుననిన సురభియు నంగీకరించె మాధవుండు ముద్గలుం గాంచి యిట్లనియె.


ఓ తపోధనా నీవీసరోవర తీర్థంబగు సురభీక్షీరంబుచే నిత్యంబును సాయంప్రాతఃకాలంబుల మత్ప్రీతింగోరి హోమంబుగావింపుమదిగాన నేసంతుష్టినొందెద నితీర్థంబు క్షీరకుండంబని లోకంబున ఖ్యాతిబొందు నిత్యోదయంబున స్నానంబుగావించిన వారలు పంచమహాపాతకంబులవలన నుపపాతకంబులవలనను బాసి పరిశుద్ధులగుదురు. నీవును దేహాంతంబున ముక్తి బంధుండవయి నన్నుం బొందెద వనియానతిచ్చి తిరోహితుండయ్యె. పిదప నా మునీంద్రుండును నారాయణుని గూర్చి ప్రీతుండై యనేకశతసంవత్సరంబులు సురభిక్షీరంబున హోమంబు గావించుచు దేహాంతంబున శ్రీవిష్ణుసాయుజ్యంబునొందె ఓ మునీంద్రులారా క్షీరకుండతీర్థంబున కానామంబుగల్గిన తెరంగెరుంగించితి పూర్వ కాలంబున కాశ్యపునిభార్యయగు కద్రువు కపటంబుజేసి సపత్నియగు వినతం బరాజితం గావించి దోషంబునొంది పిమ్మట భర్తృవాక్య చోదితయై యాతీ


ర్థంబున స్నానంబొనర్చి పరిశుద్ధురాలయ్యె నెవ్వరైనను పరిశుద్ధమానసు లగుచు నందు స్నానంబుజేయుదురో వారలకు వేదశాస్త్రంబులు యోగ జపతపోనియమంబులు తీర్థంబులు పేపణంబులేల నా తీర్థబిందు సంయుక్తంబగు గాలిసోకినను బ్రహ్మలోక ప్రాప్తింబొందుదురు. మరియు నా తీర్థోత్తమంబున స్నానంబు చేసినవారలు సూర్యాగ్ని సమానతేజులై వెలయుదురు యెన్నఁడును వైతరిణ్యాది నరకంబులం బొందరు యేసరుండైన కామధేనుసమంబగు నా తీర్థంబు గల్గియుండియు నితర తీర్థంబుల సేవింపఁబోవుట గోక్షీరంబు సిద్ధంబైయుండ యర్కక్షీరంబు గోరుటకు సమానంబగు సేతుహాస్నానంబుగావించినచొచెద వినుండా తీర్థంబునందు స్నానంబుగావించిన వారల కలభ్యం బేమియు లేదు. ముక్తియుం గరస్థంబైయుండు సత్యంబు సత్యంబు సత్యంబు యెనరూఢైనని యథార్థ్యంబు పఠించు వినువతంను క్షీరకుండ తీర్థస్నానఫలంబుఁబొందు నిశ్చయంబు.

మరియు ఋణవిమోచనతీర్థంబుగలదు దానిలో స్నానంబు జేసి దేవర్షి పితృతర్పణంబులు జేసినవారికి ఋణత్రయవిమోచనం బగును. తదుపరి జపతీర్థంబున స్నానంబు చేయవలెను తదుపరి ఫలతీర్థంబున నవగాహనంబు మహాపుణ్యంబు తదుపరి సుగ్రీవ తీర్థంబును నీలతీర్థంబును, గవాక్ష తీర్థంబును, గజ, గవయ, శరభ, కుముద, సార, పనసాది వానర కల్పితంబులగు తీర్థంబు లనేకంబులు గల విభీషణ తీర్థంబు మహాపాతకనాశనకరంబు మహోన్నతంబు మునీంద్రులారా సకలతీర్థంబుల ప్రభావంబును వినిపించితిని.


—※ కద్రూప శాపవిమోచనము. ※—

మహనీయ గుణగరిష్ఠులగు శౌనకాదిమునీంద్రులు సకలపురాణార్థవిశారదుం డగు సూతునకిట్లనిరి. ఓ పౌరాణికోత్తమా! కద్రూ వినత లేవరితనూజలు కద్రూవేల ఛలంబునసపత్నింబరిభవించెపిమ్మట క్షీరకుండ తీర్థంబున స్నానంబుచేసి యెట్లు ఆదోషంబువలన విముక్తయయ్యె. నా









పౌరంగంతయు సవిస్తరంబుగా నెఱింగింపు మనిన సూతుం డిట్లనియె. ఓమునీంద్రులారా పూర్వంబున ప్రజాపతి పుత్రికలగు కద్రూవినతలు కశ్యపుం బరిణయంబై తత్ప్రసాదంబు నొంది యుండి రందు కద్రువ శేషవాసుక్యాద్యనేక పన్నగంబులం బడసె వినత అరుణ గరుడులను పుత్రుల నిర్వురం గాంచె యిట్లుండ కద్రువ యొకసమయంబున నంతికంబున సంచరించుచు నుచ్చైశ్శ్రవంబుం గాంచి కపటంబు జేయం దలంచి వినత బిలిచి ఓ వినతా యీయశ్వంబు నీలవాలంబై ప్రకాశించెను జూడుమాయనిన నాఁడది ఒక

ద్రూ ఈయశ్వరాజంబు శ్వేత వాలంబైయుండ నీలవాలంబని యేల వచించెదవనియె నిట్లాయిరువురు వివాదంబుచేసి పరాజయంబు నొందిన వారలు దాసీభావంబు నొందునట్లు ప్రమాణంబుగావించిరంత కద్రువ నిజ తనూజులగు సర్పరాజంబులకడకుఁబోయి ఓపుత్రులారానే దాసింగాక నుండునట్లు శ్వేతంబగు నుచ్చైశ్శ్రవు వాలంబు నీలంబుగా జేయుండని వాలలంగీకరింపకయుండ కద్రువ రోష మూర్ఛితయై జనమేజయుండు సేయు సర్పయాగంబున నాశనంబు నొందుండని పుత్రులకు శాపంబొసంగ వారలలో కర్కోటకుండనువాడు దీనుండై జననిపాదంబులపయిం బడి యోతల్లీ నేనుచ్చైశ్శ్రవావాలంబు నీలంబుగా చేసెద భీతిబొందకుమని యాకుణంబున్వర్ణంబుచే నుచ్చైశ్శ్రవు వాలం బంజన క్రమంబుగా చేసెనంత కద్రూవినతలు యుగాంత కాలంబున యోగనిద్రా విరాజితుండగు ఆదినారాయణుని శయనంబను శశాంకశంఖ మా క్య ముక్తారావణ కారణంబగు సముద్రాంతంబున నుండు నుచ్చైశ్శ్రవంబుచేరి రంత వినత కృష్ణవాలంబగు దేవరాజ వాహనంబుఁగాంచి మనంబునఁ గద్రువకు దాసియయియుండ తాగ్గ్యండంబు వెడలి గిరిమాత్రశరీరుండై హుతాశనుం బోలె దేజరిల్లు గాలిన దేహ మాహాత్మ్యంబున కిచ్చెరువందెసి దేవతలనేక విధముల బొగడి. భువనత్రయంబును భీతిబొందె నంత నచింత మారు బృష్ఠంబు నెక్కించుకొని మాతృసమీపంబు జేరిన కద్రువు వినతం గాంచి ఓచేటికా నేనాలయంబునకుం బోవ గోరెదనిపుడు నన్ను వహింపుము నీపుత్రుండు గరుడుండు మాపుత్రులవహించునని యాజ్ఞాపింప వినతగరుడుంగాంచి యోనందనా నీవీసర్పంబులమోయుమనిన నత్తండు జనని వాక్యంబుల నంగీకరించి యా సర్పముల వహించె [illegible] ము కద్రువను వహించె నంత తాక్ష్యుండు సహస్రాంశురథసన్ని [illegible] వేగంబునం బోయిన చండకరుని రశ్మిమండలంబుల వేడిమి [illegible] నురగంబులు నుర్వింగూలిన కద్రువ సహస్రాక్షు ననేకవిధంబు [illegible] తత్ప్రసాదా

[illegible]

పాదిత జలాసారంబుల వ్రతులకెల్ల శాంతిగావించె నంత సర్పసంబులు గరుడుండుగాంచి యిటులనిరి.

ఓరీ చేటిపుత్రా ద్వీపాంతరముల జూడ మాకభిప్రాయము గలదు గానమమ్మునవహించి యచటికిం బొమ్మనిన నాతండట్లుగావించి యొకసమయంబున వినతం గాంచి యిట్లనియె. ఓజననీ నే యురగంబుల మోయుటకును వినీకద్రువను మోయుటకును గారణంబేమి మరియు నన్నీయురగంబులేల చేటీపుత్రాండాయని వచించెద రిదియంతయు నాకుం బెరుగింపుమనిన వినత యిట్లనియె. ఓతనయా నేపూర్వంబున నూరయగు భగనిచే లఘమునపరాజితనై దాసినైతి తత్కారణమున నేను చేటీపుత్రుండని పిలువంబడుచునియురగముల మోపెదవు నేని కద్రువను మోయుచున్నదాన నేనేమిసేయుదనని ఖిన్నయై యెరుంగించిన తార్క్ష్యుండీదాస్యబేలాగునం బాయు నిందుకు జేయందగిన కార్యంబెద్ది యనిన వినత నీవిప్పుడ సర్పముల కడకుంబోయి యీదాస్య విమోచనంబున కుపాయం బడుగుమనిన నతండాక్షణంబు సర్పములకడకుంబోయి ఓ యహీంద్రులారా మీకేదిష్టమైనం గోరినదితెచ్చియిచ్చెదమాకీ దాస్యవిమోచనము నగావింపుండనిన పన్నగము లమృతంబుగోరిన నాతండట్లు దెచ్చియిచ్చెదనని వచించి జననీసమీపమునకుంబోయి యాతెరంగంతయు నెరుంగించి యమృతాపహరణమునకుంబోయెద నాకిలి పుడమెడు భక్ష్యంబొసంగుమనిన వినత యోపుత్రికా సముద్రమధ్యముననుండు దుశ్చరితులగు శబరులం భుజింపుము వారలయందొక విప్రుండు శబరీసంగకౌతుకియైయుండునతండగ్నియుం బోలె బ్రహ్మతేజంబున కంఠంబు దహించు వాని నెరింగి పరిత్యజిం[illegible] శిక్షింపంబంతయు మరుదాదిదేవతలు రక్షింతురు గాకయని య[illegible]యంపిన గరుడుండాక్షణంబ శబరాలయమున కుంబోయి న[illegible]క్షింపుచుండ నొక బ్రాహ్మణుడు గిరిఘనం బ్రవేశించు విహంగ[illegible]మున వివృతంబగు గరుడుని కంఠబిలంబున బ్రవేశించు శబరులలోనుండి కంఠంబు దహింప వయినచేతయుం దెరింగి ఓ

య్యె నంత నాఖండలుండే తెంచి యాగరుడుని వక్షంబుపై కులిశంబు వైచిన నతం డానవ్వుచు పాకశాసనుం గాంచి యిట్లనియె యోపురుహూతా త్వత్కులిశ పాతంబువలన నాకువేదన గలుగదు మీయుప నొక పర్ణం బొసంగెద దాననిది సఫలోద్యోగంబగునని యొకపర్ణం బొసంగ సకలసుర మునిసంఘంబు లాతపర్ణంబును స్థిరత్వంబునకు మెచ్చి సుపర్ణుండనిపాగ డిరంత గరుడుండింద్రునితో మఱలనిట్లనియె. యోపురందరా దేవదాన రాత్మకంబులగు సకలలోకంబుల వహింపంజాలను భవాదృశ సహస్రం బులైనను నాదుయుద్ధంబున లక్ష్యంబుగాప నేమిసేయనోపుదుననిన సు రనాయకుం డాతనిసామర్థ్యంబున కాశ్చర్యంబునొంది శాంతంబుగానతని తోనిట్లనియె.

ఓఖగేంద్రుఁడా ఆజన్మాంతమమృతుండవగు నీకమృతంబేల నీవనొయ్య లకిచ్చిన వారలు జరామరణవర్జితులై మాకంటె నధికులై మమ్ముఁ బాధిం తురగాన మరల నాకిమ్మన నతండింద్రుంగాంచి యోసురనాయకా నేయ మృతంబుగొనిపోయి నాగులకిచ్చి నామాతృదాస్యంబు బాపెద పిమ్మట వారలుపయోగింపకమున్న నీ వాయమృతంబు గొనుమనుచు దేవేంద్రునకు ప్రీతుండై వరంబువేడుమనిన సుపర్ణుండు కపటంబుచే నుజనని దాసిగాఁజేసి నయురగంబులెల్ల నాశనంబగునట్లు గావింపుమని వేఁడనింద్రుండా వరంబొ సంగె నంత గరుడుం డమృతంబుగొని యురగుల కడకుఁ జని యోపన్న గంబులారా యమృతంబు దెచ్చి కలశంబులపై నుంచితి మీరలింకను జ్జనంబుగావించి పానంబొనర్పుండు మత్తల్లి నీదాస్యంబు పాసెననిన సర్పరా జంబులంగీకరించె నింద్రుండంతరి యమృతంబుగొని దివంబునకుఁబోయె ధాస్థానమునందుంచె నాసమయమున భుజగంబు లమృతంబుగానక దానియుఁ చినదర్భలనాకుటవలన జిహ్వాగ్రంబుల కుశాగ్రఖండితంబులై ద్విదిధముల య్యె. నాటంగోలె నాగములెల్ల ద్విజిహ్వలనబరగె నమృతస్పర్శంజేసి దర్భలు ప విత్రంబులయ్యె నివ్విధమున గరుడుండు జననిదాస్యముమాపి కపటమున జననిదాసింజేసుకొనిన కద్రువుంగాంచి కోపమునభర్తృవచనచర్యకరుగా

కయుండుమని శాపంబొసంగియథేచ్ఛంబోయెనంత కద్రూవినతలు భర్తృ సమీపమునకుబోవ నామునిపుంగవుండు కద్రువుంగాంచి కోపసంరక్తలో చనుండై లోదురాత్మికా వినతంగపటమునం బరాజితంజేసితివిగాన మత్ప రిచర్యకుందగవు యేమనుజుండైనను యేయంగనయైనను పరులంగపటము గావించిజయమునొందుదురో వారలుమహాపాదకులనం బడుదురుతత్పా భాషణముగావించిన నరుండు బ్రహ్మహత్యా సురాపాన స్వర్ణస్తేయాది దోషములంబొందు పిమ్మట నరకమునంబడుదురు. మరియును ఛలజేతృ పంక్తి భుజించువాడతి దారుణ నరకమునొందు మరియు నతని దర్శనము గావించినవారెందు పాపశాంత్యైతి సూర్యునైన జలమునైన పావకునైన నవి లోకింపవలయు నచట నతండు వసించునచట నివాసముగావించినవార లెల్లనరకప్రాప్తులగుదురుగాన మత్సమీపననుండకుమని కద్రువనుదిక్కా రముజేసి స్వచ్ఛశీలయగు వినతం బరిగ్రహించె నిర్లుకశ్యప మహామునీం ద్రుచే నిరసింపంబడి యతని పాదపతితయై విలపింపుచున్నను నతండంగీ కరింపకపోయిన వినతయిట్లనియె. హోమునీంద్రా మద్భగిం దయాళుండ వై రక్షింపు మజ్ఞానమున పాపముగావించె క్షమింపుము లోకమున భవా దృశులగు సాధులెల్ల దయాళువులై యుందురుగదా యనివేడిన వినతం గాంచి కశ్యపుం డిట్లనియె.

ఓ వినతా యీపాపమునకు శాంతియొనర్చినంగాని యీదురాచా రంబైకొన నే ముమ్మారు వచించె నిశ్చయంబనిన వినతయిట్లనియె. హోమునీంద్రా యీపాపమునకు నిష్కృతి గావించి దుష్పరిచర్యాహమెట్ల గునది వచింపవెయనివేడిన నతండు కొంతదడవు చింతించి యిట్లనియె. దక్షిణసముద్రతీరమునవిముక్తిదంబగు పుల్లగ్రామమున పాపవినాశంబగు క్షీరసరంబున నొకతీర్థముగలదు కద్రువచటికింబోయి స్నానంబొనర్చిన మాత్రమున దోషవిముక్తియగు నట్లుగావింపక ప్రాయశ్చిత్తాయుతము లొనర్చిన నీదోషము నశింపదని కశ్యపుండు వచించిన కద్రువపుత్రసహా యసహితయై కతిపయదినములక్షీరసరంబునకుంబోయి విజితేంద్రియయుప్రియ

తయున్నై సంకల్పపూర్వకముగా స్నానంబొనర్చి తిథిత్రయంబుపవాసముం
డిచతుర్దివసమున ఆదరపూర్వకముగ స్నానముజేయుచుండ అశరీరవాణియి
ట్లనియె. ఓవనితా ఈతీర్థమున స్నానముజేయుటంజేసి గరుడోక్త శాపము
నశించె భర్తృశుశ్రూషణమునకపూర్ణురాలవైతివి ఫల జేతృదోషము న
శించె నింక భర్తృసమీపమునకుంబొమ్మనియంతనిన్నుంబరిగ్రహించునని వ
చించిన కద్రూపుత్రియాయశరీరవాణికి వందనముగావించి యాతీర్థమునకు ప్రద
క్షిణముజేసి పుత్రిసహితయై భర్తృసమీపమునకుంబోయె నంతనాము
నీంద్రుండు క్షీరసరోవరముల స్నానముగావించినూతపాపయగు కద్రువం
గాంచి ఆత్మశుశ్రూషణమున కంగీకరించెను. ఓమునీంద్రులారా కద్రూ
శాపవిమోక్షణంబగు వృత్తాంతెరుంగించితి యెవ్వండయిన క్షీరసరోవరము
న స్నానంబొనర్చిన ముక్తింబొందుమరియును యేమనుజుండయిన యీ
యధ్యాయముభక్తియుక్తుండై పఠించు వినునతండు క్షీరకుండ స్నానఫ
లమును అశ్వమేధాధియజ్ఞఫలమును గంగాది సర్వతీర్థఫలమునుం బొం
దు నిశ్చయంబని సౌనకాది మునీంద్రులకు సూతుండెరుంగించెను.



—* కపితీర్థ మహాత్మ్యము. *—

(రంభా శాపవిమోచనము.)

మహనీయ గుణగరిష్ఠులగు శౌనకాది మునీంద్రులకు సకలపురాణాభిజ్ఞుండగు సూతుండిట్లనియె ఓ మునీంద్రులారా పూర్వంబున రావణాదులగు రాక్షసులు మరణంబునొందిన పిమ్మట వానరులెందరు గంధమాదనంబున కరుదెంచి సర్వలోకోపకారార్థంబై యొక తీర్థంబు నిర్మించి యాతీర్థంబున స్నానంబుగావించిన మహాపుణ్యవిధూతపాపులయి నరక దారిద్ర్యంబు నొందక ముక్తిగాంచి మఱియు ఆతీర్థంబునే సేవ్యంబైన నిరంతరంబు స్మరించుచుండు నతండీప్సిత పరంపరలనొంది పిమ్మట పరమపదంబు నొందు నీతీర్థంబునకు సదృశంబులేక యుండునని వరంబులొసంగి రామచంద్రుకడకుంజని నమస్కార పూర్వకంబుగా ఓ రఘునాయకా యాతీర్థంబునకు ఉత్తమంబగు వరంబొసంగివే యని వేడిన రామచంద్రుండు ప్రీతుండయి యాకపితీర్థంబున స్నానంబొనర్చినవారలు గంగాది సర్వతీర్థస్నానఫలంబును అగ్నిష్టోమాదియజ్ఞ ఫలంబునుగాయత్ర్యాది మహామంత్ర జప ఫలంబును బొందుదురని వరంబొసంగె. నంత శశిశేఖరుండును సంవయు సహస్రాక్షుండును యముండును వరుణుండును ఆదిత్యులును మరియునుంగల నిలింపులును అత్రియు భృగుకుత్సుండును గౌతముండును పరాశరుండును కణ్వుండును అగస్త్యుండును వసిష్ఠుండును విశ్వామిత్రుండును నారదుండును మొదలగు మహర్షులెందరు యా రామదత్త వరంబగు తీర్థంబనేక విధంబులం గొనియాడ యందు స్నానమొనర్చి యాతీర్థంబు కపీంద్రులచే నిర్మితంబగుటం జేసి కపితీర్థంబను ఖ్యాతింబొందునని వచించిరి గాన నది సకల తీర్థోత్తమంబయి వెలయుచుండు నాకపితీర్థంబున ముక్తింగోరువారందరు స్నానమొనర్పవలయు. పూర్వంబున రంభ కౌశికి శాపంబున శైలరూపము నొంది యాతీర్థమున స్నానమొనర్చి మరల నిజరూపంబునొందె ననిన శౌనకాది ఋషులిటనిరి.

ఓపౌరాణికోత్తమా విశ్వామిత్రుం డేల రంభను శైలయగునట్లు శాపమొసఁగె. పిమ్మట శిలాస్వరూపయగు యాసురాంగన యెట్లా తీర్థంబునకుఁబోయి స్నానమొనర్చి విడివడెను ఆపెయు సవిస్తరంబుగ నెఱింగింపు మని వేఁడిన సూతుం డిట్లనియె. పూర్వంబునకు కుశాన్వయంబున విశ్వామిత్రుండను భూపలలాముం డుదయించి యొకానొక సమయంబున సేనాపరివృతుండయి సకల దేశంబుల సంచరించుచు వసిష్ఠాశ్రమంబునకుఁబోవ నామహాత్ముండు కామధేనుప్రభావంబున నతని కాతిథ్యం బొసంగిన తృప్తుఁడయి కామధేను ప్రభావం బెఱింగి దానిం దనకిమ్మని వేఁడిన వసిష్ఠుం డంగీకరింపకపోయె నంత కౌశికుండు బలాత్కారంబున కామధేనువు గ్రహింపంబోయి తద్విసృష్టులగు మేచ్ఛాదులచే పరాజయంబు నొంది మహాదేవు నారాధించి తత్ప్రసాదంబున సకల దివ్యాస్త్రంబులం బడసి మరల వసిష్ఠాశ్రమ సమీపంబునకుఁబోయి బ్రహ్మాస్త్రాదిదివ్యాస్త్రంబుల నెల్ల బ్రయోగింప నామునిసింహుండు బ్రహ్మదండంబుచే నన్నియు వారించిన విశ్వామిత్రుండు పరాజితుండగుచు బ్రాహ్మణ్యంబునకై తపమొనర్పఁ గోరి పూర్వదక్షిణ పశ్చిమ దిక్కులయందు ఘోరంబగు తపమొనర్చి యచ్చట విఘ్నంబు నొంది యుత్తరాశంబునకుం జని హిమవత్తటంబున పాపవినాశినియగు కౌశికీ నదీతీరంబున జితేంద్రియుండును నిరాహారుండును జితశ్వాసుండును జితక్రోధుండును గ్రీష్మంబున పంచాగ్నిమధ్యస్థుండును వర్షాకాలంబుల నాకాశగుండును శిశిరంబుల జలమధ్యస్థుండునునై యత్యుగ్రంబగు తపంబు దివ్యవర్ష సహస్రంబులు గావింపుచుండ యింద్రాదు లగు నిర్జరులు భీతిగలిగి రంభం గాంచి యిట్లనిరి. ఓ కామినీమణీ హిమవచ్ఛైలంబున కౌశికీ నదీతీరంబునం దుగ్రతప మొనర్చు విశ్వామిత్రు కడకుం జని తత్తపంబునకు విఘ్న మొనర్పు మనిన నా సురలం గాంచి యో త్రిదశ పుంగవులారా విశ్వామిత్ర మహామునీంద్రుండతి క్రూరుండు నన్నుం గాంచి శాప మొసంగుఁగాన నే భయంబు నొందెద మీరలు దయాపరులయి నన్నిక్కార్యంబున నియోగింపక రక్షింపుఁడనిన జంభారి యిట్లనియె. ఓపసితా

బీతినొందకుము నీవతిసుందర రూపంబు నొంది యామునీంద్రు మోహిం
పంజేయుము నేనును నీవెంట నరుదెంచెద ఈమన్మథుండును కోకిలాలాప
మధురుండగు వసంతుండును నరుదెంతురనిన రంభయు విశ్వామిత్రాశ్ర
మంబునకుపోయి మనోహర విచేష్టితంబులుగావింప మదనుండును మనం
బున నానందంబు గావించె నంత మునిపుంగవుండా రంభాంగాంచి సంశ
యంబు నొంది శతక్రతుకృతంబు విఘ్నంబుగా నెంగి క్రోధ సంరక్త
లోచనుండై యిట్లనియె.



ఓరంభా నీవతిదారుణంబగు శిలారూపంబునొంది వర్షశతాయుతం
బులుండుము పిమ్మటనొక బ్రాహ్మణునిచే రక్షింపబడి స్వరూపంబునొంది
తవనిశాపంబొనంగె నాతుణంబనదియు శిలారూపంబునొందిబహుకాలంబు
విశ్వామిత్రాశ్రమసమీపంబుననుండె నంతన మునీంద్రుండును మహోత్త
రంబగు తపంబుగావించి వసిష్ఠవాక్యంబున రాజిస్యదుర్లభంబగు బ్రాహ్మ
ణ్యంబుజెందె నాయాశ్రమంబున సగస్త్యశిష్యుండగు శ్వేతుండనుముని
ద్రుండు చిరకాలము మోక్షముగోరి తపంబుగావించుచుండ నంగారక
య్యను నొక రక్కసి మేఘస్వన మహాస్వనయగుచు మూత్రరక్త పురీషా
దుల వర్షించుచు మఱియుననేకవిధంబుల నామునీంద్రునిబాధింపనతండు
క్రుద్ధుడయి కౌశికసుత కోపమొందిన శిలంగొని వాయవ్యాస్త్రసంయో
గ్యంబు గావించి యారక్కసిపైవైవ నదియు నానిశాచరిననుగమించె.
నానిశాచరియు భీతింబొంది దక్షిణసముద్రతీరంబుననుండు కపితీర్థంబున

మునింగిన నాశిలయు అనుద్రుతమై యచటికిం బోయి యా రాక్షసశరీరంబునం బడియె. నంతరంభయు కపితీర్థమజ్జన ప్రభావంబున శిలారూపంబు విడిచి నిజరూపంబు నొందినసుమధారావర్షితయు దివ్యవిమానారూఢయు దివ్యాంబర విరాజితయు హారకేయూరకటకవరాభరణ భూషితయు ఊర్వశ్యాది సఖీపరివృతయునగు రంభయాకపితీర్థ మహాత్మ్యంబనేకవిధంబులం బొగడి శశిభూషణుండగు కామునాకు సేవించియమరావతికిం బోయెనా రాక్షసియుపూర్వంబున ఘృతాచియను వేశ్యాత్మంబవియుంచు కుంభజన్మశాపంబున రాక్షసీరూపంబుఁ జెందియుండియు ఘృతాచీతీర్థంబున స్నానం బొనర్చి యుకత్వంబున నిజరూపంబునొందె. ఏమునిన్వ్యలారా యువిశేషంబున ఘృతాచి రంభలిరువురు అగస్త్యునివశిష్ఠుని శ్వేతముని ప్రసాదంబున రాక్షసి శిలారూపంబులు విడిచి కపితీర్థ ప్రభావంబున నిజరూపంబులు నొందిరి గాన జనులందు సకలప్రయత్నంబులన ను స్నానంబొనరింపవలయునని శౌనకాది మునీంద్రులకు సూతుండు సెప్పెను.






మరియు గాయత్రీ సావిత్రీ తీర్థంబులు మహోత్తమంబులు వాటిలో నవగాహనం బవశ్యకరణీయంబు.

మరియు ఋణవిమోచనతీర్థంబుగలదు. దానిలో స్నానంబుజేసి దేవర్షి పితృతర్పణాబులు జేసినవారికి ఋణత్రయ విమోచనంబగును.

తరువాత దేవతీర్థంబున స్నానంబు జేయవలెను. తరువాత నలతీర్థంబున నవగాహనంబు మహాపుణ్యంబు.

“తరువాత సుగ్రీవ, తీర్థంబును, నీల, తీర్థంబును, గవాక్ష, తీర్థంబును, గజ, తీర్థంబును, గవయ, తీర్థంబును, శరభ, తీర్థంబును, కుముద, తీర్థంబును, నాల, తీర్థంబును.”



పనసాది నారద కల్పితంబులగు తీర్థంబు లనేకంబులు గలవు.





శ్రీరామలింగ స్వామి సేవాకైంకర్యముల వలన వచ్చే ఫలముల వివరణ.

మరియు రామలింగప్రభావంబు మాహాత్మ్యంబు జెప్పెద సావధానచిత్తులై వినుండు దర్శనమాత్రంబున సకల పాపంబులు నశించును శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠింపబడిన రామలింగంబును నేమనుజుండైన దర్శించెనేని వానికి పునర్జన్మంబు లేదు ముక్తుండగును. మునీంద్రులారా రామలింగ మాహాత్మ్యంబు నెవ్వరు వర్ణింపగలరు నాకు తోచినంత వివరించెద.

తదుక్తం స్కాందే। శ్లో॥ రామప్రతిష్ఠితం లింగం యః పశ్యతి పరస్యకృతః । సనరోముక్తిమాప్నోతి శివసాయుజ్యమాప్నుయాత్ ॥

సచ్చిదానందమద్వైతం సాంబమూర్తిం త్రయీమయం । రామేశ్వరాఖ్యం యల్లింగం రామచంద్రేణ పూజితం ॥

తస్యస్మరణమాత్రేణ యమపీడా న నో భవేత్ । రామలింగేశ్వరం లింగం యే చ పశ్యంతి సత్తమాః ।

కిం దానైః కిం వ్రతైస్తేషాం కిం తపస్యాభిః కిమధ్వరైః । రామేశ్వర మహాలింగం మానవస్నైహ దర్శనాం । శ్రోతవ్యం కీర్తితవ్యంచ స్మర్తవ్యం ముముక్షుభిః । ఇతి ॥ వింటిరా మునీంద్రులారా,

ఏమనుజుండైన ధనుష్కోటి తీర్థస్నానంబును రామనాథదర్శనంబును గల్గు నతనికి గంగాస్నానంబువలన కార్యంబు లేదు యేమానవుండైన ఘటికాద్వయకాలంబు రామనాథునిం బూజించు నతండిరువదియొక్క కులంబుల నుద్ధరించి శివలోకమునందు నివసించును నెవ్వండైన యే దినంబున రామనాథుని దర్శించిన నతం డిహంబున భాగ్యవంతుండై యుండి యంతమున రుద్రత్వంబునొందు రామనాథమహాలింగ సేవవలన గలుగుఫలం బితర ధర్మంబుల నెన్నడైననుగలుగదు. ఎవ్వడైన జీవితకాలమధ్యంబున నొకానొకప్పుడైన రామనాథదర్శనము సేయడో యతండు పితృబీజసంభవుండుగాడు శంకరుం

డవి చెప్పంబడు యేమనుజుండైన రామనాథాలయంబు గౌరవులచే నొనర్చు నతండు త్రికోటి కులవాసంయుతుండై స్వర్గ సుఖంబులబొందు, యెవ్వండైన యష్టకంబులచేగావించు కుంకుమ నుతంబునొందు, శిలామయాహ ములనొనర్చు నతండు బ్రహ్మలోకంబునొందు, యెవ్వండైన స్ఫటికాది శిలాభేదంబులం గావించునతండు విమానవాసంబునొంది శివలోక సుఖంబులం బొందు. యేమనుజుండైన తామ్రమయంబు నొనర్చు నాతండు శివధ్యానస్థితుండై శివనామస్మరణంబు నొందు, యేమనుజుండు రజతంబుల నొనర్చు నతండు శివసాన్నిధ్యంబునొంది మహాదేవప్రసాదంబు నిరంతరంబు మోదించుచుండు, యెవ్వండైన భక్తియుతుండై స్వర్ణంబుచే నొనర్చు నతండు శివసాయుజ్యరూపంబగు ముక్తిబొందు, లోకంబున హేమంబున నాశివాలయంబు నొనర్చిన ధనాఢ్యుండును, మృత్స్నమయాంబులనాలయంబు గావించిన దరిద్రుండును పీదియు సమానఫలంబు నొందుదురు.

యెవ్వండైన రామనాథాభిషేకసమయంబున రుద్రాధ్యాయంబును చమకంబును పురుషసూక్తంబును త్రిసువర్ణంబును పఠించియు పావమానాదికంబును జపించునతండు నరకంబునొందడు. యేనరుండయిన పంచగవ్యంబుల రామనాథమహాలింగ స్నానంబుగావించు నతని పాతకంబులు కల్పజన్మార్జితపాపంబులం దొలంగును. మధుస్నానంబు చేయించిన మనుజుండు పాపరాశింబాసి బ్రహ్మలోకంబునొందు. ఘృతస్నానంబుగావించిన మనుజుం డఖిల జన్మకృతపాప సమూహంబులంబాయు. క్షీరస్నానంబుగావించిన మర్త్యుండేకవింశతికులోద్ధారకుండై శివలోకంబునొందు. దధిస్నానంబు చేయించిన నరుం డఖిలపాపవినిర్ముక్తుండయి విష్ణులోకంబునందు తిలతైలాభ్యంగనంబొనర్చి మానవుండు కుబేర గృహంబు నవసించు. ఇక్షురసంబుల స్నానంబు చేయించిన మనుజుండు చంద్రలోకంబునందు. లికుచామ్రరసాసారంబున మజ్జనంబుచేయించిన నరుండు పితృలోకంబునందు నారికేళంబుల స్నానంబుగావించిన మానవుండు బ్రా

హత్యాహత్యాది మహాపాతకంబుల నాశనంబుచేయు. మరియు రామనాథా
భిషేకార్థంబై మృద్ఘటంబు జేయుచుండానంగునతండు చిరాయుష్మైసక
లసమృద్ధులంబొందు. తామ్రకుంభంబొసంగిన మనుజుండు దేవేంద్ర
త్వంబు నొందు. రౌప్యకుంభ ప్రదానంబుగావించిన జనుండు పరమేష్ఠి
లోకంబునందు. హేమకుంభదానంబుచేసిననరుం డీశ్వర లోకమునందు
రత్నకుంభదానంబుగావించిన మానవుండు శివసాయుజ్యం బందు. ఏమ
నుజుండైన గోదానంబుగావించునతం డశ్వమేధఫలంబునొంది దేహాంతం
బున ఈశ్వర లోకంబున కరిగి శివరూపధారియై వెలయు మహాక్షేత్రంబ
గు రామేశ్వరంబున రామనాథసన్నిధియందు వసించునతండు ముక్తిం
బొందు జనంబుల కాయుష్యప్రదాతంగ నరుగు. లోకంబున రామనాథ
మహాలింగంబు పూజించి నుతించి విన్న స్మరించిన వారలకు దుర్లభం
బెద్దియులేదు. రామనాథ సేవాకాంక్షాప్రచురుండు మనుజుండగాంచిన సకల
పాపములు భస్మంబగును. రామనాథు వీక్షించువారికి వేదములు శాస్త్ర
ములు తీర్థయాత్రలేల ఎక్కడం డయిన చందన కుంకుమ, కోష్ఠ, కస్తూరి
గుగ్గుల, సరళాదుల నొసంగు నతండు ధనాఢ్యుండగు ముక్తాభరణ వ
స్త్రాదుల నొసగువాడు శ్రేష్ఠుండును కార్యంబు నొందును యెవ్వరయినను
మాహాత్మ్యంబులగు గంగాతోయంబున రామనాథ మహాలింగాభిషేకం
బు జేయునతం డీశ్వరునకుం బ్రియుండగుననుటకు సందియంబులేదు. ఏవ
ర్త్యతంబు మనుజులకు టరామకరంబుగలుగు సంరాక సకలలోకవంద్యుం
నుతపూజ్యుండును స్తుత్యుండును గురాముండగు ప్రజాపతులయు, సకల
పురాణంబుల శాస్త్రముల రామనాథుని మాహాత్మ్యము బహుధర్మంబులచే గా
సభక్తియుక్తులై మహా కారుణింపు రామనాథేశ్వరు భజించి వారలు
భూలోకంబున పుత్రదారయుతులయిన బహుభోగంబులంబొంది దేహాంత
బున శాశ్వతంబగు ముక్తినొందుదురు. ఓ మునీంద్రులారా రామనా
థప్రభావం బెఱింగించితిరి. ఇక నేపుణ్యకథవినగోరెదరో వచింపుడన
శౌనకాదులుబసూతా

—*శ్రీరామలింగస్వామి ప్రతిష్ఠాకథను మునులడుగుట.*—

శ్రీరామలింగప్రతిష్ఠా శ్రీరామచంద్రుం డెవ్విధంబునజేసె దాంకథ సవిస్తారంబుగా వినుపింపుమని యడిగిన సూతుండు ప్రీతుండయి ముని వ్రాతంబుతో నిట్లనియె.

ఓమునీంద్రులారా శ్రీరామచంద్రుండు సుగ్రీవాది వానరసైన్యం బుతో సముద్రంబుదాటి సువేలాద్రిపై విడిదిజేసియున్నయడ రావణా సురుండు సౌధంబుపై కెక్కి సైన్యంబుల జూచుచుండ సుగ్రీవుండు సహింపకజాలక వాయువేగంబుతోపోయి రావణాసురుని కిరీటంబులు దన్నిన నవి సభాంతంబులయ్యె నతండు గృహంబులోనికిపోయి రాక్షస సైన్యంబులంబంపిన పోరు ఘోరంబయ్యె నతికాయ మహాకాయ ధూ మ్రాక్ష తామ్రాక్ష నరాంతక దేవాంతక ప్రభృతి మూలబలంబులు మడసినపిమ్మట శ్రీరామభద్రుండు రావణ కుంభకర్ణుల వధించినబ్రాహ్మ్మ స్త్రపాతితుండగు దశగ్రీవుంగాంచి విద్యాధరాది సకలదేవ సంఘంబులు మునీంద్రులు బహు సంతోషించి రాఘవేంద్రుని స్తుతియించి రింద్రాదు లుపుష్పవర్షంబు గురిపించిరి.

అంత శ్రీరామచంద్రుండు విభీషణునకు పట్టాభిషేకంబుజేసి సీతా సౌమిత్రీసమేతుండయి కపి సైన్యంబులతోడరాగ గంధమాదన పర్వతం బునకు వచ్చిన నగస్త్యాది మునీంద్రులు సంతోషించి వినతించిరి.

ఓరఘునాయకా నీవు లోకానుగ్రహకారివి రావణవధంబుగావింప భూతలంబునం జనించినవాడవు తాటకదేహసంహారివి గాధిజా ధ్వర రక్షకుండవు మారీచ సుబాహుప్రాణహారివి అహల్యా ముక్తసంధాయివి పాదపంకజ రేణుండవు హరకోదండ భంజనుండవు మైథిలీ పాణిగ్రహణో త్సవశాలివి రేణుకాపుత్ర బరాజయకారివి పితృవచనంబుసత్యంబుగావింప నై దేహి లక్ష్మణసహితుండవై యరణ్యంబున కరుదెంచితివి భరతునకు పాదుకాయుగళంబొసంగి శరభంగ మహామునీంద్రునకు కైవల్యంబొసం

గితివి విరాధ ప్రాణనాశనంబు గావించితివి గృధ్ర[illegible] సఖుండ వైతివి మాయామృగ మారీచగర్వంబు వారించితివి కబంధు[illegible] మార్చితివి శబరీ పూజనంబంగీకరించితివి సుగ్రీవ సఖ్యంబుగావించి వార్ధిబ కేత తిలయంబ కనిచితివి మహాగంభీరంబగు సముద్రంబున సేతుబంధంబుగావించి రావణాది సకలరాక్షస పుంజంబుల వధించి లోకత్రయంబుం గాంచితివి. మఱియును సంసారాంబుధిని సంతారపోతంబు పాదాంబుజద్వయుండవు భక్తార్తిసంహారివి సచ్చిదానందరూపుండవు సర్వలోకసృష్టిస్థిత్యంత హేతుభూతుండవు కరుణామూర్తివి సభక్తపరిపాలనదీక్షితుండవు మమ్ముఁగావుమని పలువిధంబులం బ్రార్థించి యన్స్యాను లూరకయుండిరి.

ఓ తపోధనులారా నే సర్వభూతసంఘములచే పిత్రుకోటులకు సేవచేయుండను దృష్టిగోచరంబగు జంతువుమోక్షభాజనంబగు అట్లయినను శాంతులు నిరహంకారులు యదృచ్ఛాలాభసంతుష్టులును సర్వభూత దయాళులును ఊర్ధ్వరేతులగు మునీంద్రులకు నిరంతరంబు నమస్కరింపుచుండగాను బ్రాహ్మణ్యదేవుండనైన నిమ్మొక్క కార్యంబు వేడెద రావణవధంబునం గలిగిన పాతకంబునకుం బ్రాయశ్చిత్తం బెఱిఁగింపుఁడనిన మునీంద్రులిట్లనిరి. ఓ జగన్నాథా వోసౌమ్య్రతా మహాపుణ్యంబును విముక్తిదంబగు నీగంధమాదనపర్వతంబున లోకోపకారార్థంబు శివలింగప్రతిష్ఠ గావింపుము దానివలన రావణవధ దోషంబు నశించు లింగస్థాపన పుణ్యంబువచింప చతుర్ముఖుండయిన సమర్థుండుగాడు యీగంధమాదనంబున నీచే స్థాపితంబగు శివలింగదర్శనంబున జనంబులకు కాశీలింగావలోకన ఫలంబుకన్న కోటిగుణిత ఫలంబుగల్గు నిందుకు సందియంబు లేదు మఱియు నా లింగంబు భవన్నామంబుచే రామలింగంబని ఖ్యాతిం బొంది కాష్ఠపుంజంబులదహనుండుం బోలె సకలపాపంబుల నాశనంబు చేయుచుండుఁగాన ఓకరుణాకరా విగ్రహలింగస్థాపనంబున కాలస్యంబు సేయకుమని మునీంద్రులుపలికిన రామచంద్రుండు దివ్యముహూర్తంబగు పుణ్యకాలంబు నిశ్చయించి మహాబలుండగు హనుమంతుంగాంచి యిట్లనియె.

ఓ హనుమంతా నీవతిత్వరితగమనంబున కైలాసంబునకేగి యొక దివ్యలింగంబును దెమ్మని శ్రీరాముండానతిచ్చిన తక్షణంబున మహావాయువేగంబున నెగసి కైలాసంబునకరిగి తపోనిష్ఠం జేయ పార్వతీసహితుండై శివుండు ప్రత్యక్షంబై లింగంబొసంగిన మారుతి యేతెంచు చుండె.

అగస్త్యాది మునీంద్రులు యాజ్ఞీకంబు జేయించ జానకీ కృతంబయిన లింగంబును, శ్రీరామ చంద్రుండు జానకీ సహితుండయి సంకల్పంబుచేసి జ్యేష్ఠశుద్ధ దశమీ బుధవారంబున హస్తానక్షత్ర సంయుక్త గరజీకరణవ్యతీపాత యోగపంచాంగ శుద్ధిజూచి కన్యారాశియందు చంద్రుండును వృషభరాశియందు సూర్యుండును విలసిల్ల మహాపుణ్యస్థలంబగు గంధమాదనపర్వతంబుమీద నైదేహీకృతసికతామయ లింగంబును బ్రహ్మహత్యాది నివారణార్థంబు ప్రతిష్ఠించె.

తదుక్తం స్కాందపురాణే॥ శ్లో॥ రామరామమహాబాహో కాలో హ్యత్యేతి సాంప్రతం। జానక్యాయత్కృతం లింగం సైకతం లీలయా విభో॥

తల్లింగం స్థాపయస్వాద్య మహాలింగమనుత్తమం। శ్రుత్వైవ తద్వచనం రామో జానక్యా సహితస్త్వరం॥

మునిభిస్సహితః ప్రీత్యా శతకౌతుకమంగళం। జ్యేష్ఠమాసే సితే పక్షే దశమ్యాం బుధహస్తయోః॥

గరజీవవ్యతీపాతే కన్యాచంద్రే వృషే రవౌ। దశయోగే మహాపుణ్యే గంధమాదనపర్వతే॥

సేతునాధమహాదేవం లింగరూపధరం హరం। ఈశానం కృత్తివసనం గంగాచంద్రకళాధరం॥

రామోపి స్థాపయామాస శివలింగమనుత్తమం। లింగస్థం పూజయామాస రాఘవస్సాంబమీశ్వరం॥

లింగస్థస్సమహాదేవః పార్వత్యా మహేశ్వరః। ప్రత్యక్షమేవభగవాన్ దత్తవానర్వము త్తమమితి॥

వింటిరా మునీంద్రులారా యీవిధంబున రామచంద్రుని ప్రతిష్ఠించిన సైకతలింగంబును నేమానవుండు దర్శించినను కథవినినను రామనాథసేవాఫలంబును ముక్తి వల్లభంబును లభించును.

ఓ మునీంద్రులారా ఇవ్విధంబున శ్రీ రాఘవుండు సైకతలింగంబును స్థాపించి పూజించుచుండగా హనుమంతుండు లింగ ద్వయంబును దెచ్చి శ్రీరామునకు సమర్పించి వందనం బాచరించి సీతా దేవిచేనిర్మింపబడిన సైకతలింగమును శ్రీరాములు పూజించుటచూచి క్రోధావేశంబుతో నత్యంత క్రోధాక్రాంతుండై దుఃఖలోచనుండై దీనరక్షకుండగుశ్రీ రామ చంద్రులతో నిట్లనియె.

ఓ దేవా నేను రానుండ లోకంబున క్లేశంబునకై జనించితినే క్రూరకర్ములగు నక్తంచరానీకంబులచే ననేకవిధంబుల ఖిన్నుండనైతి నాపంటిపుత్రికనే వనితయుంగాంచకయుండిన మేలు నేభవసాగర నిమగ్నుండనై భవదీయ సేవచేతను యుద్ధంబు చేసిను బహుప్రకారంబుల ఖిన్నుండనైయనంత దుఃఖంబు నొందితి సుగ్రీవుండుపారావారంబై విభీషనుండురాజ్యహారంబై నిన్న సేవించిరినేనికేవలమకంబుగ నిన్ను నే సించుచున్న వాడ యనేకవాసరానీకంబులో నన్ను కైలాసంబునకుంబోయి లింగంబుదెమ్మని యాజ్ఞాపించితివి నేను త్వరితంబుగ కైలాసంబుజేరి పినాకిందాగడితత్ప్రసాదప్రాప్తంబగులింగంబుగొని యరుదెంచితి నీవిప్పుడుసైకతలింగస్థాపనంబుజేసి దేవమునిప్రభృతులంగూడి పూజించెదవు నేకైలాసంబున నుంచివెచ్చినలింగంబు వ్యర్థంబయ్యె నేమంద బాగ్యుండభూ బారంబునకై జన్మించితి ఈ దుఃఖంబు సహింపజాల నేనేమి నేయుదు నీచే నవమానితుడనైతి శరీరంబు విసర్జించెదనని యనేకవిధంబుల వచించి క్రోధ శోకాకులుండై నమస్కరించిన రఘునాథుండు నవ్వుచు సర్వదేవ మునీంద్రులు చూచుచుండ నాతనినాశ్వాసింపుచు నిట్లనియె.

ఓ ఆంజనేయా నీయొక్కశక్తి నాకుదెలుసును జాతుండును జాయమానుండును మృత్యువాతకంబడకపోరు సమస్తజీవములు దాను జేసినకర్మములచే నిరయంబై నరకంబు నొందుదురు. నిరంజనుండును నిరామయుండునైన పరమాత్మ నెరుంగుము.

ఓ ఆంజనేయా నేను సర్వంబు నెరుంగుదు జాతుండును జాయమానుండును మృతింబొందుదురు. సర్వజంతువులు స్వకర్మంబుల మృతిం బొంది నరకంబు నొందుదురు. పరమాత్ముండు నిర్గుణుండై ప్రకాశించు గాన నీతత్వంబెరింగి శోకింపకుము లింగత్రయ నిర్ముక్తంబును నిరంజనంబును నిరాశ్రయంబును నిర్వికారంబునగు పరమాత్మ నెరుంగుము తత్వజ్ఞాన బాధకంబగు శోకంబునొందకుము యెల్లప్పుడు జ్ఞానంబునొంది యుండుము సంతతంబును స్వయంప్రకాశంబగు పరమాత్మంభావింపుము తత్వజ్ఞానవిరోధకంబగు దేహాదులయందు మమత యుంచకుము నిరంతరంబు ధర్మంబుభజింపుము. పరిశీహింస గావింపకుము సజ్జనులసేవింపుము ఇంద్రియంబుల నిగ్రహింపుము. ఇతరదోషంబులెంచకుము. వసిష్ఠాదులంబూజింపుము అశుభంబుమాని సత్యంబ నిరంతరంబు పలుకుము ప్రత్యగ్బ్రహ్మైక్యతాజ్ఞానంబు లేకపోవుటవలన వస్తుజాలంబులయందు మోహంబు గల్గెను శోభనాశోభనంబుల భ్రాంతి యదార్థంబుగ గల్పింపంబడుపదార్థంబులందెల్ల మోహాతిశయంబున శోధనంబు లధ్యాస్తంబు లగు భ్రాంతచిత్తులగువారలకు రాగంబుజనించు దేవతిర్యఙ్మనుష్యాదులలో రాగద్వేషాదులంగూడు మానవులు ధర్మాధర్మసంగతులై నిర్ణయంబు నొందుదురు అతిశోభనంబులగు చందనాగరుకర్పూరాదులే శరీర స్పర్శమున మలినంబునొందు నాశరీరంబెట్లు సుఖకరంబగు మరియు భక్ష్యభోజ్యాదిపదార్థములే శరీరసంగమువలన శిష్టంబగు నా శరీరంబెట్లు సుఖకరంబగు మరియు సుగంధియు శీతలంబగు తోయంబే యంగ స్పర్శంబున మూత్రంబగు నాగాత్రంబెట్లు సుఖకరంబగు.


ఓ యాంజనేయా నే బంపాసరోవరంబున జానకీ నన్వేషార్థంబు సంచరించుచుండ నీవరుదెంచి సుగ్రీవసఖ్యంబొనరించి బహుయోజనవిస్తారంబుగల నుదధియు నాయాసంబున తరించి సీతం జూచి నా యానవాలం దిచ్చి లంకగాల్చి మఱియు ననేక యద్భుత కార్యంబులాదం జేసి జానకీ యంగుళ్యాంబు దెచ్చి నాకిచ్చి నాదుఃఖంబు దీర్చిన ఆపద్బాంధవుండవు.

హో వాయునందనా వరమార్థం బెఱిగించెద వినుము. సంసార గర్తంబున కించిత్సౌఖ్యం బయినను లేదు. మానవుం డజ్ఞానంబుజేసి జన్మంబుఁబొంది పిమ్మట వార్ధక్యంబును మరణంబునుం బొంది మరలం బుట్టుచుండు నజ్ఞాననివృత్తిగల్గనేని సుఖంబుగల్గు నది జ్ఞానంబువలనం గలుగుగాని కర్మాదులవలనం గలుగనేరదు. వేదవాక్యంబగు జ్ఞానంబె పరబ్రహ్మంబని యెఱుంగుము అజ్ఞానంబు నిరస్తంబగునంతకుం గలుగును గాని యితరుఁకుం గలుగదు. ఆచార్యప్రసాదంబున యాజ్ఞానంబుగలుగు నే మనుజునకయి నను మనంబున కామాదులు వర్తింపకుండు నతండు ముక్తుండగు నెవ్వండయిన జ్ఞాననిష్ఠుండయియుండు నతండు పరబ్రహ్మంబునొందు లోకంబున మేలుకొన్నవానిని నిద్రించువానిని భుజించువానిని చరించువానిని కృతాంతుండు క్రమంబుగా సంహరింపుచుండు సర్వంబును క్షయంబులగు పుష్పితంబులగు నవి మ్లానత్వంబునొందు సంయోగంబులు వియోగంబు నొందు జీవితంబు నిధనంబునొందు లోకంబున పక్వఫలంబునకు పతనంబుకంటె భయంబెట్లు లేదయ్యెనట్ల సకల జనంబులకు మరణంబుకంటె మరియొక భయంబుగలుగదు మఱియును దృఢస్తంభంబగు గృహంబెట్లు కొంతకాలంబునకు జీర్ణంబయి నశించునట్లు మానవులు జరామృత్యువశంగతులయి నాశనంబు నొందుదురు లోకంబున మానవుండు కదా రాత్రిగమనంబున నాయుర్వ్యయంబగుచుండు నాత్మంగూర్చి శోకింపక యితరులపై శోకింపనేల లోకంబున మనుజుం డెచటనున్నను యెక్కడికి బోయినను మృత్యు వనుసరించి వధించు శరీరంబు వయఃప్రాప్తంబగు గూడ శిరోరుహంబులు శ్వేతంబులగు జరయు శ్వాసకాదులు నాక్రమించు అన్న

మంబున కాష్ఠద్వయంబు సంయోగంబునొంది కొంత కాలంబునకు పిమ్మట వియోగంబునొందు కరణి నీవ మార్గంబునందు మనుజుండు సంచరించుటనుం గలసి కొంతదవ్వరిగి పిమ్మట యథేచ్ఛజనువిధంబున భార్యా పుత్రక్షేత్ర ధనాదికంబులు సంయోగ వియోగంబులం బొందుచుండు నది స్థిరంబుగా దండుకు చింతింపందగదు మనుజుండు జన్మించిన మృత్యువు జనించి కాలంబెరింగి వధించు నందు కేమియుం బ్రతీకారంబు లేదు.

గావున నాంజనేయా నీవు బుద్ధిమంతుండవు నీకు తెలియని యర్థంబులు లేవుగాని వత్సా మత్సమాంబున నీవు సహించి కుత్సితంబులగు భీభత్సకార్యంబులు సేయకు మతిమత్త్వంబులగు కృత్యంబులు మృత్యుంజయునిపై జెల్లునా నివర్తించుముగాని ప్రవర్తించవుగావున దుష్కృత్యంబులు మాను మందకుమ శంకలేక లోకశంకరు శంకరుకృకుంకించిన కింకరుల కే వంక దగులులునిగాని శంకాంక శేఖరుండు కలంకడని శ్రీరామచంద్రుండుపదేశించిన నేదదీరిలేచి నమస్కారంబులు సేయుచు స్తుతియించెను.

హా శ్రీరామచంద్రా! ఆశ్రితపారిజాతుండవు, నీతాపమనోహరుండవు, దీనజనావనుండవు, వైకుంఠనాథుండవు అఘవినాశుండవు సురవినుతుండవు, సర్వగీర్వాణ వంద్యుండవు నగు నీకు మ్రొక్కెదనని యనేక విధంబుల సీతారాముల స్తుతించిన ప్రసన్నులై సకలమునీంద్రులు వినుచుండ శ్రీరామభద్రుండు వానరశ్రేష్ఠా ద్యేవాది దేవుండును దివ్య ప్రభావుండును, సదాశివుండగు సాంబమూర్తికి యపరాధంబు సేయుటచేసి మహానికరంబయ్యెనింతటినుంచి నీవెప్పుడు శివద్రోహంబు సేయకుము శివద్రోహికి నేక భవంబులు దురితంబులు భరితంబులయి నిరతంబు శాసించు వేధించుభిదించు క్రోధించు సాధించు విరోధించు నెలోర్థించునని బోధించిన నాంజనేయుండంజలి బద్ధుండయి యుండిన వత్సా నద్యదొకటి పారలిన



—* హనుమత్కుండప్రభావము. *—

(హనుమల్లింగ ప్రతిష్ఠాదిమాహాత్మ్యము.)

గు-టహనుమత్కుండంబని త్రిలోకవిశ్రుతంబౌ నీకుండంబున స్నానంబు లుజేసినవారికి పంచమహాపాతకంబులయిన భగ్నంబులగును, నీప్రకారమిం చుటచే గంగాధరుని జటాజూట వినిర్గత గంగాజలంబులు నీ కుండంబునం డెగావున గంగాయమునా కావేరీ గోదావరీ గోమతి మొదలగు నదుల కంటె పవిత్రాతిశయంబై పుణ్యలోకంబు లొసంగును నీ హనుమత్కుండస న్నిధిని సవిధానంబుగా శ్రాద్ధంబొనరించి తిలతర్పణంబు జేసినవారి పిత రులు తృప్తులయి పుణ్యలోకంబులు జేరగలరు దురాచారుం డెవ్వడేని జేయడేని వాని జన్మంబు వ్యర్థమ్మంబగును జీవన్మృతి భంగి నిహలోక పరలోకంబుల హీనుండగును ప్రకటంబిదియని సత్యంబులయి యని చెప్పి నీవు దెచ్చిన లింగంబు ప్రతిష్టింపుమని జెప్పిన రామలింగేశ్వర స్వామి కుత్తర ప్రదేశంబున హనుమల్లింగంబు ప్రతిష్టితం బయ్యె. నిప్పటికి రామ లింగస్వామికి నూరక సేవాల నైవేద్యంబులు ప్రవర్తియాంబు నడచుచుంబివచ్చుచు న్నదని జెప్పిన శౌనకాది మహర్షులు మహాశ్చర్యంబునొంది సంతోషించి సూతా యీకథ బహువిచిత్రంబు బహుపవిత్రంబు పాపనాశకాల విచిత్రం బీకథ యేపురాణంబులో వినంబడినదె నని యడిగిన సూతుండు మునీం ద్రులారా వ్యాసప్రోక్తంబయిన స్కాందపురాణంబులో కథ యిదియనిన వించి లోకద్రోహియగు రావణాసురుని జంపుటచే బ్రహ్మహత్యాసం భవించినదని చెప్పితి విది యాశ్చర్యంబు బ్రాహ్మణుని వధించిన బ్రహ్మ హత్యసంభవించుగాని రాక్షసుని జంపిన బ్రాహ్మణహత్యకేమి కారణంబ

—*రావణాసురుని జన్మప్రశంసా బ్రాహ్మణ్యప్రాప్తి హేతువు.*—

నియడిగిన మునులారా రావణుండు బ్రాహ్మణుండు చతుర్ముఖ బ్రహ్మ కులగస్త్యుండు కుమారుండు దలిసికి విశ్రవసుండు తనయుండు. మహాతపో నిష్ఠాగరిష్ఠుండై తపంబు సేయుచు నిల బిలాసంయోగంబున కుబేరుండను

మహోత్పనాఖ్యం డగు పుత్రులింబడసిన నది జూచి సుమాలి యను రాక్షసుండు తత్సమీపంబున తపంబు సేయుచు కుబేరశద్రుశుండగు గాహిత్రునిం బడయగోరి విచారించి తనపుత్రియగు కైకేసినిబిలిచియిట్లనియె.

ఓ తనయా నీవు విశ్రవసుం బ్రేమించి పుత్రుం బడయుము. వాడు మహాబలాఢ్యుడవునని నాయె నట్లు విస్రవసుంజేరి నమస్కరింపనా తపస్వి యాయమవృత్తాంతమెల్ల దెలుసుకొని ఓసాధ్వీనీ కోరికసిద్ధించునుగాని సాయాహ్నంబున సమాగమం బగుటవలన నీకుద్భవించుపుత్రులుక్రూరులు కుచ్చితులుగానుందురన, నావనిత భయాక్రాంతురాలయి గడగడవడకుచుండ నాతపోధన్యుడు దయాళుండయి నీకుమూడవకుమారుండు యోగ్యుడు విష్ణుభక్తుండుగా జననంబయి నీ వంశమును పావనముజేయు. మరియు జననకాలంబున నారావం బొనర్చుటవలన రావణాసురుడనియతనికి పేరులోకవిశ్రుతంబయ్యె తదనంతరంబునమహాదంష్ట్రుండును మహాకాయుండును లోకభయంకరుండును దురాచారుండునుదుర్మార్గులుండు నగుకుంభకర్ణుడు నంభవించెతదుపరిశూర్పణఖ ముద్భవించెను. నాపై వేదశాస్త్రమార్గ ప్రవర్తకుండును ధర్మశీలుండును బుద్ధిమంతుం డగు విభీషనుండు బుట్టె గావున రావణాసురుండు బ్రహ్మ బీజోత్పన్నుండగుటచే బ్రహ్మహత్యసిద్ధించె. మునీంద్రులారా శ్రీరామభద్రుండుశివలింగప్రతిష్ఠాపనంబు జేసుటచే బ్రహ్మహత్యా విమోచ నియమ తీర్థంబును కల్పితంబయ్యె. ఆతీర్థంబులో నవగాహనంబు జేసినవారికి మహాపాపంబులు భస్మంబులగునని చెప్పిన శౌనకాది మహామును లత్యాశ్చర్యానందభరితులయి సూతు ననేక విధంబుల గొనియాడిరి.

శ్రీరామచంద్రులు బ్రహ్మహత్యా విమోచనతీర్థకుండ భైరవ ప్రతిష్ఠాములు జరిగించిన మాహాత్మ్యము.

ఆవలికథ యానతీయవెయని మును లడుగ పౌరాణిక శ్రేష్ఠుండిట్లనియె. ఓమునులారా మీదజెప్పిన స్థలంబున నొక బిలముండగని దానపై శ్రీరామచంద్రుండు మంటపంబుగట్టించి క్షేత్రసంరక్షణార్థంబై

భైరవప్రతిష్ఠగావించె నాబిలమందే బ్రహ్మహత్య మగ్నంబయియున్నది మరియు రామనాథ మహాలింగంబునకు దక్షిణంబుగా శివార్ధ శరీరిణియగు పార్వతియు పార్శ్వంబుల సూర్య చంద్రులును పురోభాగంబుననందికేశ్వరుండును యున్న వారు రామేశ్వరలింగంబునకు పూర్వభాగంబుమొదలుకొని యష్టదిగ్భాగంబుల నింద్రాది దిక్పాలకు లెనమండ్రు గురును కాపున్న వారు మరియు విఘ్నేశ్వర షడానన వీరభద్రాదు లచ్చటచ్చట నివశించి రామనాథక్షేత్ర రక్షణజేయుచున్న వారు మునీంద్రులారా శ్రీరామచంద్రుండు రామలింగప్రతిష్ఠజేసి పూజార్థంబయి బ్రాహ్మణుల నిలిపి వారికి యనేక భూషణాంబరాదు లొసంగి యనేకంబులగు నగ్రహారంబులిచ్చినిలిపె మరియు శ్రీరామలింగమహావిభవం బొక్కటి విన్నవించెద సావధాన చిత్తులయి వినుండు పూర్వకాలంబునశంకర నామధేయుండగు పాండ్యదేశాధిపుండు వేటమార్గంబున ననేక సైన్యంబుతో వేటకాండ్ర వెంబడించుకొని మహాఘోరంబగు విపినంబులో ననేక క్రూరమృగంబుల సంహరింపుచు భక్ష్యార్హంబులగు వరహాశరభ సారంగాది మృగంబుల హింసింపుచు చలరేగి వేటలాడుచు నతని సమానంబగు నొక శరంబు వ్యాఘ్రింబుపైవైచిన నది దప్పించుకొనిపోయె నాబాణంబు నొక్కముని దంపతులకుదగిలి యా వృద్ధులిద్దరు మృతిజెంది రంతట దారి పుత్రుండు మహాక్రోశంబున దుఃఖింపుచుండ నచ్చటి ఋషి గణంబులు నోదార్చి నొక్క మహాకలకలంబగు ధ్వనివెడలిన రాజువిని విషణ్ణుండయి నచ్చటికేగిజూచిన వృద్ధ బ్రాహ్మణ మిథునంబు మరణంబు నొంది పడియున్న చింతాక్రాంతుండయి నేనింత పాపాత్ముండ జీవించిన ఫలంబేమి యీ రీశరంబేల నగ్నిహోత్రంబులో బడవైచి భస్మంబుగాపింతునని యుద్యుక్తుండయిలేచి యాహవ్యవాహ బ్రాహ్మహత్యానివృత్తికొరకీ దేహంబు నీలోవైచి భస్మంబుగాజేతు బ్రాహ్మణదంపతులమరణంబువలనబ్రహ్మహత్యయు స్త్రీహత్యయు రెండుసంఘటించె. వోమునీంద్రులారావినుండు నవద్వారంబులుగలిగి చర్మమాంసాస్థి మేదోమజ్జాది దుర్మలిన సిక్తంబై

బుద్బుదాకారంబై కామక్రోధలోభమదమాత్సర్య మోహాదియుక్తంబయి పరద్రవ్యపరదారాసక్తంబయిన యీదేహంబు కాల్పుటే మేలని నిశ్చయించితినని విసిపించి విలపించి మాంత్రులపుత్రుల బిలిపించి రప్పించి రాజ్యభార్యం బప్పగించి కాష్ఠంబులు దెప్పించి యగ్నిజ్వాలగావింపుడని యారాజు యాజ్ఞాపించిన మాంత్రులు రోధదనంబు జేయుచు నగ్నిప్రజ్వలనంబుగావించిన రాజు స్నానాదిక్రియలు నిర్వర్తించి పరిశుద్ధుండయి మునీంద్రులకు నమస్కారంబులు గావించి మహాదేవుని మనస్సులో ధారణావశంబున నిల్పి యగ్నిహోత్రంబులో జొర నిశ్చయించు సమయంబున నాకాశంబున లోకవిదితంబుగా నొక ధ్వని వినపించెను.

ఓరాజా అనలంబున దేహంబు వృద్ధిబొందుచునే యుందువుగాన నిన్నిమిత్తమరణంబు నీకేల ప్రత్యహంబును సేతు స్నానంబు సేయుచు శ్రీరామలింగస్వామిని దధిక్షీర మధుఘృతంబుల నభిషేకంబుల సేయుచు గంధపుష్పాక్షతంబుల భక్తిపూర్వకంబుగా నర్చింపుమను సంపన్నంబులగు నన్నంబును భక్ష్యభోజ్యాది పదార్థంబులు నివేదించుచుండిన పాపంబు భస్మంబగు నిన్నిమిత్తంబుగా నగ్నిలోబడిన దేహంబే భస్మంబౌనుగాని పాపంబులు సంచితంబులయి వదలకనే యుండునని యశరీరవాణి వినబడిన మునీంద్రు లాశ్చర్యంబునొందె.

శ్లో॥ గచ్ఛశీఘ్రం మహారాజరామసేతుం విముక్తిదం। రామనాథస్య మాహాత్మ్యమజ్ఞాత్వా స్మాధీరిరిలిమితి ॥

ఇవ్విధంబున బ్రాహ్మణోత్తము లుపదేశించిన రాజేంద్రు డనుజ్ఞగొని గంధమాదనంబునకుబోయి యాకాశవాణి వినిపించిన ప్రకారంబు సేతుస్నానంబును రామలింగార్చనంబును యథాశాస్త్రంబుగా జరిగించిన సంవత్సరాంతంబున రామనాథస్వామి కటాక్షించి ప్రత్యక్షంబయిన నా రాజు బహువిధంబుల స్తోత్రంబులుకేయ నారంభించె.

ఓ రామనాథా, ఓ ఉమానాయకా, నన్నుంగావుము కృపానుండవై బ్రహ్మహత్యనివారింపుము. స్త్రీహత్యావిమోచనము జేయుము ఓ

త్రిపురనాశకా నీవుమహాదేవుడవు, కాలకూటవిషాశివి దయాసింధుడవే స్త్రీహత్యం బాపుము వో విరూపాక్షా నన్నుం గృపా దృష్టిం నవలోకించి మదియ్యంబులగు పాపంబులనాశనంబుజేయుము. ఓ కామాంతకా ఓరాఘవేశ్వరా త్వత్కటాక్ష వీక్షణంబున నన్నుం బరిశుద్ధు గాజేయుము. నుమార్కండేయభయత్రాణా, వో మృత్యుంజయా, ఓ యవ్యయా, నన్నునిష్పాపుంజేయుము. ఓశంకరా నన్ను వేదోక్తాచార యోగ్యుంగాజేయుము. ఓదేవా నీవుసూర్యుదయంబులహరించితివి రామపూజ్యుండవు, దేవదేవుండవు అనంత సచ్చిదానంద స్వరూపుండవు, వృషభ ధ్వజుండవు, రామనాధుండవు నీకనేకవందనంబులు గావించెద మదియ్య పాతకంబుల హరించి నన్నుం గావవేయని స్తుతించు నా భూపాలుని ముఖంబునుండి యుతిభయంకర రూపంబును, రక్తశిరోరుహాయు, నీలవస్త్ర ధారియు గ్రూరయబ్రహ్మహత్య వెడలినంగాంచి.

పరమశివుండు పార్థివా నీ బ్రహ్మ హత్యలు రెండును విడిపడె నుగదా జడవకు సుడిసడీననిశరీరంబుబడలిక దీరుననీ దేనంబు కరి నీరాజ్యంబు పాలించుమని యనుగ్రహించిన భక్తవత్సలా నిపాదంబులపై భక్తి వదలకుండ నీస్తోత్రంబు విన్న జదివినవారి కిహపర సౌఖ్యంబులు గృపసేయుమని గోరిన ననుగ్రహించి యంతర్ధానంబు నొందె మునీంద్రులారా యివ్విధంబున స్కాందపురాణంబులో జరిగిన వృత్తాంతంబుమీకు పవిత్యార్థంబు స్వల్పాత్స్వల్ప తరంబుగా సూచించితి ఈ విధంబున పాండ్యేశుండు పవిత్రుండయి రామనాదస్వామిచే నాజ్ఞ గొని స్వసైన్యంబుతో పట్టణంబు ప్రవేశించి యధాసుఖంబుగా రాజ్యపరిపాలనరబు గావించెనని జెప్పినవని మునీంద్రులు మహానందభరితులై సుహాశ్చర్యంబునొంది సూతా లాజుచే మృతినొందిన బ్రాహ్మణమిథునంబు కేమిగతి యయ్యెనని యడిగిన మునులారా మృతిబొందిన తల్లి దండ్రుల జూచి వారికుమారుండు మహారోదనంబుసేయనచ్చటి మానులెల్ల చి రాజహాకృత ద్రోహంబునకు చింతించు నతనిని నోదార్చి యోకుమారా వీరికి

దుర్మరణంబు సిద్ధించిన దిందుకు నీవు గాంచినవిధి యోగంబు కేవలు నైవ కృత్యంబులకు మనుష్యులే మిన్నమ్మగలరు జెలాని స్వరూపాంద్రనంబని శాస్త్రంబెరుంగవారయని బహుప్రకారంబుల నోదార్చి యాతని తెలివింపఁబ్రిల కగ్నిసంస్కారంబు నిర్వర్తించి యుద్ధసాగయనంబుచే మునులయాజ్ఞాక్రమంబున హాలాస్య నగరంబు బయలుదేరరామేశ్వరంజెరి సేతువులోనసిస్థాపనంబు గావించి సపిండీకరణాది పరలోకక్రియలు గావించినారాత్రి స్వప్నంబున నతని తల్లిదండ్రులు విమానారూఢులయి శంఖచక్ర గదాదిధారులయి వైకుంఠగిరంబుకు బోయి పుట్టుకస్తులకు ప్రత్యక్షంబయిన సంతోషించి కైలాసగిరంబుకు జేరె న్నరాత్తంబంతయు బ్రాహ్మణునకు వినిపించిన సంతోషించె సుసింద్రులారా రామనాథ మాహాత్మ్యంబు సవిస్తారంబు జెప్పె నాద్యంత్యంబుగానిని సూచుసువినిపించిన సంతోషించి సూయరామలింగప్రతిష్ఠ జేసిన తరువాతంబున జరిగినవృత్తాంతంబు వినిపింపుమని యడిగిన మునీంద్రులారా స్వామిని ప్రతిష్ఠించి శ్రీరామచంద్రుండు సౌమిత్రియు జానకియు సుగ్రీవాదు మొదలగు సమస్త సైన్యంబులు స్తోత్రంబులు జేసిరి సక్రమంబుగా వినవలయును.

శ్రీ రామ లింగ స్వామిని,

శ్రీ రామ చంద్రుండు, దేవఋషి, మునులు, వానరులు, మొదలగు సమస్తమయినవారలు స్తోత్రంబులు జేసిన శ్లోకంబులు.

శ్రీరామచంద్రః॥ శ్లో॥ నమోవిరాహాత్మ సేతుభ్యాంమహిమాయాయశూలినే। స్వపదాంబుజభక్తార్తి హారిణేసర్వహారిణే॥ నమోదేవాధి దేవాయ రామనాథాయసాక్షిణే। నమోవేదాంత వేద్యాయయోగినాం తత్వదాయినే॥ సచ్చిదానందపూర్ణాయావిశ్వనాథాయ సంభవే। నమోభక్తభయచ్ఛేద హేతుపాతాళశేణవే॥ నమస్తేకిలనాథాయ నమస్సాక్షాత్పరాత్మనే। నమస్తేద్భుతవీర్యాయ మహాపాతకనాశినే॥ కాలకాలాయకా

లాయ కాలతీనాయ తేనమః । నమోవిద్యానిహంత్రే తే నమఃపాపహా రాయచ॥నమస్సంసారతప్తానాం తాపనాశనహేతవు । నమోమద్భ్రహ్మ హత్యాయానాశినేగరళాశినే॥ నమస్తేపార్వతీనాధ కైలాసనిలయావ్యయ। గంగాధరవిరూపాక్ష రక్షమాంసకలాపహ॥ తుభ్యం పినాక హస్తాయన మోమదనహారిణే । భూయోభూయో నమస్తుభ్యం సర్వవస్థాసుసర్వదేతి॥

--*ఇవ్విధంబుని శ్రీరామచంద్రుండు స్తుతించిన వెనుక లక్ష్మణుండు*--

నమస్తేరామనాథాయ త్రిపురఘ్నాయ శంభవే । నమఉగ్రాయ భీమాయమహాదేవాయసాక్షిణె ॥ సర్వజ్ఞాయనరేణ్యాయ వరదాయవరా య తే । శ్రీకంఠాయనమస్తుభ్యం పంచవక్త్రభృతే ॥ నమస్తేస్తుపరా నంత సత్యవిజ్ఞానరూపిణె । నమస్తేరపరోగఘ్నస్థాయయానాంపతయేనమః॥ పతయేతస్కరాణాంతే పశూనాంపతయే నమః । గణానాంపతయేతుభ్యం విశ్వరూపాయసాక్షిణె ॥ యత్రతత్ర పదద్వంద్వేభవతోభక్తిరస్తుమే । అస న్మార్గేగతిర్మాభూద్భవతఃకృపయావిభో : పార్వతీజీవితేశాయగణేశస్కం దసేవినే । నమస్తేసూర్యచంద్రాగ్నిలోచనాయకపర్దినే ॥ నమశ్శివాయ సోమాయ మార్కండేయభవచ్ఛిదే । నమస్సర్వప్రపంచస్య సృష్టిస్థిత్యం తహేతవే ॥ ఇతి ॥

ఇవ్విధంబున లక్ష్మణుండు స్తోత్రంబు జేసిన తదనంతరంబు సీతా దేవియు ॥

శ్లో. పరమకారణశంకరసూర్జటే గిరిసుతాస్తనకుంకుమ శోభితః మమపతౌపరిదేహిమతింప దానవిషమాంతరపూరుషగోచరాం॥ గంగాధ రవిరూపాక్ష నీలలోహితశంకర । రామనాథ నమస్తుభ్యం రక్షమాం కరు ణానిధే॥ నమస్తేదేవదేవేశ నమస్తేకరుణాకర । నమస్తేభవ భీతానాంభవ భీతివిమర్దన॥ నాదత్వదీయచరణాంబుజచింతనేన నిర్ధూయయ భాస్కర సుతా ద్భయమాశుశంభో। నిత్యస్త్వమాసగతవాన్ నమృకండుపుత్రః కింవానప ద్యతితవాశ్రయిణాంపరేశ॥ పరేశపరమానంద శరణాగతపాలక । పాతిస త్యం మమసతా దేహితుభ్యం నమోనమః ॥ దేవదేవజగన్నాథం రామ

నాథకృపానిధే । తత్పదాంభోరుహగతా నిశ్చలాభక్తిరస్తు మే। నమస్సదా నరూపాయ రామనాథాయ శంభవే।

—* ఇవ్విధంబున సీతాదేవి స్తుతించిన వెనుక వానరులు. *—

శ్లో॥ యస్యభాసా జగద్భాతి సుప్తికాశం వినాజగత్ । నభాసతే నమస్తస్మై రామనాథాయ శంభవే ॥

జాంబవాన్॥ సర్వానందో యదానందం కోసచతే పరమార్థతః। రామనాథనమస్తుభ్యం పరమానందరూపిణే॥

నీలః॥ యద్దేశకాలదిగ్భేదైరభిన్నం స్వప్రకాశమయం తస్మై రామేశ్వరాయాస్తు నమోభిన్నస్వరూపిణే॥

నలః॥ బ్రహ్మవిష్ణుమహేశాన నాదవిద్యావిజృంభిత। నమో విద్యావిహీనాయ తస్మైరామేశ్వరాయతే॥

కుముదః॥ యత్స్వరూపపరిజ్ఞానాత్తార్కికాణాం పరమాణవః। కల్పితాః కారణత్వేన తార్కికైః పరమార్థికైః॥ తమహం పరమానందం రామనాథం మహేశ్వరం। ఆత్మరూపతయా నిత్యముపాస్తే సర్వసాక్షిణం॥

గవాక్షః॥ అజ్ఞానపాశబద్ధానాం పశూనాం పాపమోచనం। రామేశ్వరం శివం శాంతిముపైమి శరణం సదా॥

గవయః॥ నమామి జగదాధారం చంద్రచూడముమాపతిం। రామనాథశివం వందే సంసారామయభేషజం॥

శరభః॥ అంతఃకరణరూపాత్మేతి యదజ్ఞానాద్విమోహితైః భజ్యంతే రామనాథం తమాత్మానం ప్రణమామ్యహం॥

గంధమాదనః॥ రామనాథముమానాథం గణనాథం త్రియంబకం। సర్వపాతకసంహర్తుముపాస్తే జగదీశ్వరం॥

సుగ్రీవః॥ సంసారాంభోధిమధ్యేమాం జన్మమృత్యు జరాహదే। పుత్రదారధనక్షేత్ర వీచిమాలాసమాకులే। మత్స్యనృశ్యాండమూడేచ పతితంసప్తసాగరే। క్రోశంతం రక్షమాంనాథ రామనాథనమోస్తుతే॥

విభీషణః॥ సంసారవనమధ్యేమాం విఘ్నంవిజ్ఞహగ్నతః। శోభనాం పదవీంశంభో దేహరామేశ్వరాధునా॥

సర్వేవానరాః॥ వింధ్యావంధ్యేషుసర్వత్ర జనితాయోనిషుప్రభో కుంభీపాకాదినరకే తిత్యాచపునస్తనా। జనిత్వాచపునర్మృత్వా సాకర్మశేషేణకుత్సతి। సంసారే శితాసక్యాం రామనాథదయానిధే। అనాదదానవ ర్మానీనాం క్రోశ పాహిశంకర। సమస్తేస్తునమోనో రామనాథ మహేశ్వరమ్॥

ఇప్పిరంబున నందరుస్తుతించిన తదనంతరంబున బ్రహ్మేంద్రాదిత్యాది దేవతాసమూహంబు॥

బ్రహ్మ॥ నమస్తేలోకనాథాయ రామనాథాయశంభవే॥ ప్రసీద మమసర్వేశ మమావిద్యావినాశయ॥

ఇంద్రః॥ యస్యశక్తిరుమానామ దేవీ జగన్మాతాత్రయీమయి। తమహంశంకరంవందే రామనాథముమాపతిం॥

యమః॥ పుత్రౌగణేశ్వరస్కందౌ వృషో యస్యచ వాహనః। తం నైరామేశ్వరంవందే సర్వజ్ఞానివృత్తయే॥ యస్యపూజాప్రభావేన నామృత్యుర్నిశ్శంకంమజః। మృత్యుంజయముపాస్యేహం రామనాథంసదాశివం॥

కుబేరః॥ అహీంద్ర విలసత్కర్ణ కుండలాభరణాయచ। లక్ష్మీనాయణశరీరాయనమో రామేశ్వరాయనై॥

ఆదిత్యః॥ నమస్తేస్తుమహాదేవ రామనాథత్రియంబక। దక్షాధ్వరవినాశాయనమస్తే పాహిమాంశివ॥

చంద్రః॥ నమస్తేభస్మదిగ్ధాయ శూలినే సర్వశూలినే। రామనాథ దయాంభోధే సర్వపాపహరాయతే॥

అగ్నిః॥ ఇంద్రాద్యఖిలదిక్పాల సంసేవిత పదాంబుజ। రామనాథాయశుద్ధాయ నమోదిగ్వాసనేనవా ॥

వాయుః॥ హరాయనిజరూపాయ వ్యాఘ్రచర్మధరాయచ। రామనాథ నమస్తుభ్యం మమాభీష్టప్రదోభవ ॥

బృహస్పతిః॥ అహంత్వాం సాక్షిణేనిత్యం ప్రత్యగద్వయవస్తునే। రామనాథమమాజ్ఞాన మద్యనాశయతేనమః॥

శుక్రః॥ వంచకానా మలభ్యాయ మహామాత్రార్థరూపిణే। నమోద్వైతవిహీనాయ రామనాథాయశంభవే ॥

అశ్వినౌ॥ ఆత్మరూపతయానిత్యం యోనినాంభాసతేహృది। అనన్యభావవేద్యాయ నమస్తేరాఘవేశ్వర ॥

అగస్త్యః॥ ఆదిదేవమహాదేవ విశ్వేశ్వరశివావ్యయ। రామనాథాంబికానాథ ప్రసీదవృషభధ్వజ॥ అపరాధసహస్రం మేక్షమస్వవిధుశేఖర। మమాహమితి పుత్రాద్యా అహంతాం మమమోచయ ॥

సుతీక్ష్ణః॥ క్షేత్రాణిరత్నాని ధనాని దారాః మిత్రాణి వస్త్రాణిగృహాశ్చపుత్రాః। నైవోపకారాయహరామనాథమహ్యం ప్రయచ్ఛత్వమతోవిరక్తిం ॥

విశ్వామిత్రః॥ శ్రుతాని శాస్త్రాణ్యుపనిష్కృతానిత్రయ్యశ్యథితా విఫలానిమానం।త్వఈశ్వరేచేన్నభవేద్ధిభక్తిశ్రీరామనాథశివదేవశివెలరే

గాలవః॥ దానానియజ్ఞాని రామాస్తపాంసిగంగాదితీర్థేను నిమజ్జనాని। రామేశ్వరత్వాంననమంతియేతువ్యర్థానితేషామితనిశ్చయోత్ర

వశిష్ఠః॥ కృతానిపాపాన్యఖిలానిలోకాస్త్వామేవరామేశ్వర భక్తియుక్తాః॥ రమేశచేత్తానిలయంప్రజే యుర్యదాంధకారోరవితేజసైవ॥

అత్రిః॥ దృష్ట్వాపిరామేశ్వరమేకదాసిస్పృష్ట్వానమస్కృత్యభవాంత

మిాశ। పునర్నగర్భం నసరః పవరామరాత్మకం తస్య యాతే ఘశేస్వరూపం॥

ఆంగీరసః॥ యోరామనాథం యమతోఽధవంతం పిత్ర్యబంధూన్ పుణమప్యస్మరేత । సంతానయేత్తానపి స్వర్గపాపాత్ కిం మస్య భాంతస్య కృతార్థయామ॥

గౌతమః॥ శ్రీరామనాథే స్వర్గమూర్ధ్ని మేరువత్ప్రభూతాం పర మేశతతం । తత్పాదమూలం భజతాం నృణాం యే సీనా ప్రియంత్యంతి హిం తేపి ధన్యాః॥

శతానందనః॥ వెదాంతవిజ్ఞానహాన్యభిజ్ఞే చేయమాత్మీయముముక్షుభిస్తు। శాస్త్రాణి సర్వాణి విహాయ దేవస్య సేవనం యద్రఘునందనస్య॥

భృగుః॥ రామనాథ తవ పాదపంకజద్వంద్వవందనసమాశ్రయః నిర్భయం వ్రజతిసత్ సుఖం స్వయం త్వం స్వయం ప్రభుమతీంద్ర విఘ్నం॥

కుత్సః॥ రామనాథ తవ పాదసేవన సంభోగ మోక్షకపాసనృణాం । కాంవాదినరత్రప్రణానందకః పుమాంస్య భజ నేరసప్రహం ।

కాత్యాయనః॥ రామనాథ తవ పాదసేవినాం శ్రీకి ప్రస్తై రుత్తపో భిర్ధ్వరైః వేదశాస్త్రజపచింతాయాచ కింప్రయోసింధుపయాపాచకేన ఫలం ॥

ఆంగిరాః॥ రామనాథ త్వమాగత్య శీఘ్రమమోఘాం త్రింతి కాంతే భవాన్యా చనాకం మాం ప్రాపయస్వాత్మ పదారవిందం శోకం విమోహం సుఖంచిత్స్వరూపం ॥

గంధర్వాః॥ రామనాథ స్వమానాసి సుజ్ఞాతా ధనసారకే । అపారే మః ఖకల్లోలే నిత్యలోక్యే నాంగతిస్త్వం ॥

కిన్నరాః॥ రామనాథ భవాంస్నేహ వ్యాధినాస్త్ర్యం సహాంకే తాప్త మాతరేణ నాస్మాకం పదవీద్యకోభవేత్ ॥

యక్షాః॥ రామనాథేంద్రియారాతి గ్రాభకోదనసహాస్రదా । తం విజేతుం సహాయస్త్వమస్మాకం భవధూర్జటే ॥

నాగాః॥ అచింత్యమహిమానంత్వాం రామనాథదయాంకథం । స్తోతుమల్పధియశ్శక్తా భవిష్యామోంబికాపతే ॥

కింపురుషాః॥ నానాయోనౌచజననం మరణంచాప్యనేకశః । వినాశాయతితజ్ఞానం రామనాథనమోస్తుతే ॥

విద్యాధరాః॥ అంబికాపతయేతుభ్యం మహాగాయమహాత్మనే । నమోస్తోరామనాథాయ ప్రసీదవృషభధ్వజ ॥

సనకః। రామనాథగిరీశాయ గంగాభృంగార్చితాంఘ్రయే । గంగాధరాయశర్వాయ నమస్తేపాహిసర్వదా ॥

విశ్వేదేవాః॥ జ్ఞప్తిమాత్రైకసిద్ధానాం ముక్తిదాయసుయోగినాం రామనాథాయసాంబాయ నమోస్మాన్ప్రవతుశంకరం॥

మరుతః॥ సకలత్వాయతత్వానాం తత్వభూతాయవస్తుతః। నమస్తై రామనాథాయ స్వస్వభావాయశంభవే॥

సాధ్యాః॥ స్వాతిరిక్తవిహీనాయ జగన్ముక్తిప్రదాయినే రామేశ్వరాయదేవాయ నమోవిద్యావిభేదినే ॥

వానరాః॥ సచ్చిదానందసంపూర్ణం ద్వైతవస్తువివర్జితం బ్రహ్మాత్మానంద్వయం శాంతమాదిమధ్యాంతవర్జితః ॥ అవిక్రియమసంగంచ పరంశుద్ధంసనాతనం । ఆకాశాదిప్రపంచానాం సాక్షిభూతం పరాత్పరం ॥ ప్రమాతృత్రప్రమాణానామపి బోధప్రదాయకం । ఆవిర్భావతిరోధాన సంకోచరహితంసదా॥ నిర్లేపంపరమానందం నిస్తుసకలప్రియం । భూమానంద మహాత్మానం చిద్రూపంభాగవర్జితం ॥ రామనాథవయంసర్వే సర్వపాతకక్షయే । చింతయామస్సదాచిత్తే స్వాత్మానందబుభుత్సవః ॥ రక్షాస్మాన్కరుణాసింధో రామనాథనమోస్తుతే । రామనాథాయరుద్రాయానమస్సంసారహారిణే। బ్రహ్మవిష్ణ్వాదిరూపేణ విభిన్నాయ స్వమాయయా ॥

విభీషణః॥ వరదాయపరేశాయ త్రినేత్రాయ త్రిశూలినే। మోక్షధ్యేయాయసత్యాయ రామనాథాయతేనమః ॥

వ. అనుచు నివ్విధంబున సీతా లక్ష్మణ సహితుండగు శ్రీరామ చంద్రుండును నంగదాది కపులును బ్రహ్మాది దేవతలును బృహస్పతి శుక్రాది మహామునులును స్తుతించిన రామలింగేశ్వరస్వామి సంతోషించి శ్రీరామచంద్రులు మొదలగు నందరి నుద్దేశించి రామనాథేశ్వరుండో శ్రీరామచంద్ర మహాబాహూ యోజానకీరమణప్రియ యోహాలక్ష్మణ యోజానకీ యోసుగ్రీవ యోయంగద యోఆంజనేయా యోవానరులారా యోచతుర్ముఖ యోయింద్ర యోబృహస్పతీ యోశుక్ర యో అగస్త్య యోవిశ్వామిత్ర యోదేవతలారా మునీంద్రులారా ఓహో ప్రజలందరు వినుండి.

ఈ యధ్యాయంబు వ్రాసిన జదివిన వినిన వినిపించిన వారందరికి మాదర్శనంబుజెసి మాసేవలు జెసిన ఫలంబులభించు నొక సత్సరంబు సేతుధనుష్కోటి స్నానంబుజేసిన పుణ్యంబు లభించగలదని రామనాథస్వామి గంభిరంబుగా శ్రీరామబదాదులక కందరికి వినిపించిన నందరుకృతాంజలులయి సంతోషంబున గ్రహించిరి మునీంద్రులారా సేతుమాహాత్మ్యంబును రామలింగస్తోత్రంబును చదివిన విన్నవారలు పునరావృత్తి శాశ్వతబ్రహ్మలోకంబు నొందగలరు సందేహంబులేదు సత్యంబుసత్యంబని వినిపించినసూతా మమ్ముల పునీతులంజెసితివి నిరుణంబు దీర్ఘజాలముకి మాసంతోషంబే నీకు పరమాశీర్వాదంబని పలికి ముందువృత్తాంతంబు వినుపించుమని కోరెన సూతుండిట్లనియె.

❋— సేతుమాదవస్వామి మహాప్రభావ వృత్తాంతము. ❋—

మునీంద్రులారా బహువినోదంబగు చిత్రకథగలదు వినపించెద సావదానచిత్తులయి వినుండుందువలన సంసారతాపంకంబును మనోహ్లాదం

బుగలుగుననిజెప్పిన మహాసంతోషంబుతో మునీంద్రులడిగిన సూతుం డిట్లనియె.

పూర్వంబున పుణ్యనిధీయనునరేంద్రుండు సోమకులంబునజన్మించి హాలాస్త్యేశ్వర భూషితంబగు మధురంబాలింపుచు నొకానొక సమయ్యం బున చతురంగ బలంబు లతః పురజనంబులు తోడరాగ నిజపుత్రు రాజ ధురంధరుంగావించి రామసేతువునకుంబోయి యచట గంధమాదనంబున నివసించి ధనుష్కోటియందును మరియుంగలతీర్థంబులందును నిత్యంబును స్నానము గావింపుచు బహుకాలంబుండి పిమ్మట విష్ణుప్రీతికరంబగు యజ్ఞంబుజేసి తదనంతరంబు బృథస్నానం బొనర్చి సపరివారుండునుభార్యా సమేతుండయి రామనాథుం బూజింపుచుండె నాకాలంబున నిందిరాదేవి విష్ణుదేవునితో వినోద కలహంబు గావించి యొకసమయము జేసి యా పుణ్యనిధి నరేంద్రభక్తి బరీక్షింపంగోరి విష్ణు ప్రేరితయై వైకుంఠంబు నుండి గంధమాదనంబున కేతెంచి యష్టవర్ష కన్యారూపంబు నొంది ధనుష్కోటితీర్థంబున సంచరించుచుండె నా సమయంబున నరేంద్రుండు ధనుష్కోటిస్నానంబు జేయంగోరి సఫలుండయి యరుదెంచి స్నానంబుజేసి తులాపురుషాది దానంబులుగావించి మరలి స్వకీయగృహంబునకుబోవు చుండి అష్టవర్షయు శుచిస్మితయు చారు విలోచనయు బింబోష్టియు తనుమధ్యమయొసగు నొకకన్యకంగాంచి, ఓ బాలకామిని నీవెవరికూతు రవె ఇచ్చటనున్నదాన వెరుగింపుమని యడిగిన నాకన్యయిట్లనియె. ఓ నరేంద్రా నాకుం దల్లిదండ్రులు బాంధవులులేరు. నేనుభర్తృరహితనై యున్నదాన యెవండైన నన్నుం బలాత్కారంబునం గ్రహించునాతని శపించెద వెని నాగృహంబున నిన్ను జనకుంగా దలంచుచు బుత్రికనై

యుండెను. ఆవిన నృపుండు యోగ్యంబని యంగీకరించి నాకొక పుత్రుండు గలఁడుగాని పుత్రికలు లేరు నాకన్యాదానమున్ స్వర్గము బుడకరుదెంచియుం తఃపురంబున నాభార్యకుం బుత్రికనై యుండు నేపుణ్యకుశలియగు నీకిష్టం బగుఁగల నాతనికొసంగెదనని యాకమలలోచనఁ దోడ్కొనిచని స్వగృహాంత బునకుం గొనిపోయి విందాన్యలయును స్వభార్యహస్తంబునం దిడియామె త్ని నీకన్యకను నిరంతరంబును మనకుం బుత్రికయగుభావించి రక్షింపుము ననినదియు నంగీకరించె. ఇట్లాకన్య పుణ్యకథనరేశ్వరుచేఁ బోషింపఁబడు చు సుఖంబుండె. అంత గొంతకాలమునకు జగన్నాథుండగు విష్ణుదేవుండు గరుడారూఢుండై వైకుంఠంబు వెడలి యవనిని వెదకుచు సకలదేశంబుల సంచరించి యెదుంగానక గంధమాదనంబున సేతుసమీపంబున సంచరిం పుచుండె నప్పుడా కన్యకొల్లంబు సఖిసమేతయగుచు యాభవనోద్యానం బున పుష్పంబులు గోయుచుండఁగాంచి విష్ణుదేవుండు ప్రమాదమునుండి గాఁగా జలము స్కంధంబునందుచు దక్షిణకరంబున నగ్రశ్నీ పవిత్రంబును ఛత్రంబును నవ్యంపుము భస్మోద్ధూళిత సర్వాంగుండును త్రిపుండ్రావళిశో భితుండును ధృతరుద్రాక్షమాలికుండును, శివనామ పారాయణుండును స్తో త్రయుండును, నగుచు గంగాస్నానంబుగావించు విప్రవేషంబు ధరించి యచ్చటకుండఁ నాకన్య యావిప్రుఁగాంచి భీతిఁజెంద నంత నావిష్ణుదేవుండు పుష్పంబులు గోయుచున్న నిజవల్లభంగాంచి . సత్వరుండయి కరంబుఁ బట్టి హీడ పై నాకన్యయు సఖీపరివృతయై యాక్రోశింపఁ నాదవంబాలించి తల్లి యగు ధన్యవతియగు తండ్రియగు పుణ్యనిధియును మఱియు పరిజనం బును హృదయంబులు కలంబులను మనొనుచు కోపోద్దీపిత మాన సులై ధన్యవీక్షణంబు సేయక నాబ్రాహ్మణుని బలాత్కారంబునఁ బట్టి నిగళితస్కంధ పాదద్వయుని జేయుచు రాజునాథాలయ మంటపంబులోని

కొనిపోనివచ్చి బద్ధునింజేసి కన్యాగారాంచి గృహంబులోని కరిచి తాను నంతఃపురాబు ప్రవేశించి శయనించి యుండ స్వప్నంబున నారీపుత్రి యెకం చక్రగదాపద్మ వనమాలాధరుండును కౌస్తుభాలంకృతోరస్కుండును పీతాంబరధారియు కాలమేఘచ్ఛాయయు నరుణోపలసంకాశుండును చంద్రు మందస్మితుండును మకరకుండల విరాజితుండును విష్వక్సేనాదిపరి వారసేవితుండును శేషశాయియు నారదాది స్తుతుండును నగు యితండు గా జూచి నిజపుత్రికను ధృతపంకజహస్తయు నీలకుంచితమూర్ధజయు ఘన కుచ స్థలయు సముద్ర తపయోధరయు దిగ్గజాలింగితాంగియు శ్యామవర్ణ పీతాం బరావృతయు స్వర్ణపంకజమాలాలంకృతమూర్ధయు ఆపాదమస్తక విచిత్ర దివ్యాభరణవిరాజితయు హారతారభూషితయునై నాయొద్ద నుండి గాంచి కల్యాణమునకు లేచి కన్యాగృహంబుకేగి తాను స్వప్నంబు గని నవిధంబునను పుత్రిఁగాంచి సూర్యోదయంబున మంటపంబు చే యచట నారాయణుని విప్రులఁగాంచి యారాజనదేవు మహోదయ కర్త విదయ గాంధర్వంబు లుత్సాహగ నాభూసురోత్తముని ముందు గలనిలిచిమం గళాకారంబగు స్తోత్రంబు సేయందొడంగె.

ద్విపద - శ్రీమించురామేశ్వర హృదయనాథా - సార్వభౌమదయానిధి సగుణానందా - సోమార్క కోటిభాసురదివ్యలీలా - శ్రీమానినీమాన చిత్తాబ్జహంసా - నారదాదిమునీంద్రసుగానవినుత - నారాయణానంత నానావిధయుతా - పరదేవులసన్నిధిప్రతిభాసనాదా - పంచాద్రింమల శ్రీ ద్ధవరప్రదా - దూపమందు రూపదేవేశా - అనఘనారకా అభి లాషింరామా - కలుషహరసుభాగ్యదానాదరా - ఆ భీకరశ్రీరామేశ్వర నేత్రమూర్తినాథా ॥

శ్రీ వేదాంత కల్యాణము

తెలుగు (... ప్రదర్శన.)



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA119B142
పుస్తకం పేరు	సేతురామేశ్వర మహాత్మ్యము
తారీఖు	28/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	159
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	121,122
తయారు చేసినది	Apsar
పేజీలు విడదీసినది	Thasin
స్కాన్ చేసినది	Aswini
పరీక్ష చేసినది	PRATHYUSHA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good